

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్
తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 283 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, జనవరి, 17, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## విదేశీ పర్యటనకు సీఎం రేవంత్

**19వ తేదీ వరకు పర్యటన**



**హైదరాబాద్,జనవరి,16,తెలంగాణ పత్రిక:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. ఆరు రోజులపాటు విదేశాల్లోనే ఉండనున్నారు. గురువారం రాత్రిఢిల్లీ నుంచి బయల్దేరనున్న సీఎం రేవంత్ బృందం.. ముందుగా సింగపూర్‌కు చేరుకుంటుంది. మూడు రోజులపాటు అక్కడే ఉండనున్నారు. అనంతరం దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ నెల20 నుంచి 22వ తేదీ వరకు జరుగనున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొంటారు. ఈ పర్యటనలోఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రివెంట ఉంటారు.గురువారం రాత్రి 10 గంటలకు ఢిల్లీ నుంచి బయల్దేరనున్న ముఖ్య మంత్రి ముందుగా సింగపూర్‌కు చేరుకుంటారు. 17,18,19 తేదీల్లో అక్కడ పర్యటిస్తారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతారు. ప్రపంచం లో పేరొందిన సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌టెక్నికల్ ఎడ్యుకేషన్ని సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి ఆయూనివర్సిటీ ఎంచుకున్న కోర్సులు,అనుసరిస్తున్న విధానాలను అధ్యయ నంచేస్తారు.రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ఇండియా స్కిల్ యూ నివర్సిటీకి సహకారం అందించేందుకు సిం గపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకుంటారు.

## తెలంగాణలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం...

- ఢిల్లీ ప్రజలు మాకు అవకాశమివ్వాలి: రేవంత్ రెడ్డి
- రైతులకు రూ.2 లక్షలు ఇచ్చామని, 55 వేల ఉద్యోగాలు కల్పించామన్న సీఎం
- ఢిల్లీలోను అవకాశమిస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని వెల్లడి
- ఢిల్లీలో కాంగ్రెస్ గెలిస్తే సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్న రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ,జనవరి,16 :** తెలంగాణలో తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఢిల్లీ ప్రజలను ఉద్దేశించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీని అమలు చేశామని, 55 వేల ఉద్యోగాలు కల్పించామని, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని వెల్లడించారు. ఢిల్లీలోనూ తమకు అవకాశమిస్తే సంక్షేమ పథకా లు అమలు చేస్తామన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు సంబంధించి పోస్టర్లను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణలో విజయవంతంగా హామీలను అమలు చేస్తున్నా మన్నారు. రైతులకు రుణమాఫీ చేశామన్నారు. నరేంద్రమోదీ, అరవింద్ కేజ్రీవాల్... వీరి పేర్లు మాత్రమే వేర్వేరు అని, కానీ అబద్ధాలు చెప్పడంలో ఇద్దరూ ఒకటే అన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ గెలిస్తే 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని కాంగ్రెస్ హామీలు ఇచ్చింది. అలాగే ఉచిత రేషన్ కిట్లు, నిరుద్యోగ యువతకు ప్రతి నెల రూ.8,500, మహిళలకు ప్రతి నెల రూ.2,500 ఆర్థిక సాయం, రూ.25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా వంటి హామీలు ఇచ్చింది...



## అంతరిక్షంలో ఉపగ్రహాల అనుసంధానం

- ప్రక్రియను విజయవంతంచేసిన ఇస్రో
- ప్రపంచంలో నాల్గవ దేశంగా భారత్ ఖ్యాతి
- అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ



**బెంగళూరు,జనవరి16:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో నూతన ఏడాది ప్రారంభంలోనే మరో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇటీవల నింగిలోకి పంపించిన రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసింది. ఈమేరకు స్పేడెక్స్ డాకింగ్ పక్రియ విజయవం తంగా పూర్తయినట్లు ఇస్రో గురువారం 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. గత డిసెంబ రు 30న తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్‌సెంటర్ షార్‌లో నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్-సీ60 పీఎస్ఎల్‌వీ÷-లో జంట ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపింది. ప్రయోగ వేదిక నుంచి పీఎస్ఎల్‌వీ బయలుదేరిన 15.09 నిమిషాలకు స్పేడెక్స్-1బి, 15.12 నిమిషాలకు స్పేడెక్స్-1ఎ రాకెట్ నుంచి విడిపోయాయి.



## ముగిసిన కేటీఆర్ విచారణ..

**హైదరాబాద్,జనవరి,16,తెలంగాణ పత్రిక:** ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో ఏ1నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ రోజు ఈడీ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. ఉదయం10.30 గంటలకు ఈడీ కార్యాలయంలోకి కేటీఆర్ వెళ్లారు. ఏడు గంటలకు పైగా కేటీఆర్ ను ఈడీ అధికారులు విచారించారు. విచారణ మధ్యలో కేటీఆర్ కు లంచ్ బ్రేక్ ఇచ్చిన ఈడీ అధికారులు... భోజన విరామం అనంతరం కేటీఆర్‌ను మరింత లోతుగా ప్రశ్నించినట్లు సమాచారం. కారు రేసు నిర్వహణలో విదేశీ కంపెనీకి కేబినెట్ అనుమతి కూడా లేకుండానే రూ. 45 కోట్లు బ్రిటన్ పౌండ్ల రూపంలో చెల్లించడంపై కేటీఆర్ ను అధికారులు ప్రశ్నించారు. నగదు బదిలీపై ప్రశ్నల వర్షం కురిపించారు. కార్ రేసు రెండో సీజన్ కు సంబంధించి హెచ్ఎండీఏను ఎందుకు పార్ట్ నర్ గా చేశారని ప్రశ్నించారు. తొలి సీజన్ లో ఉన్న ఏస్ నెక్స్ ఎందుకు తప్పుకుందని అడిగారు.

7 గంటల పాటు ప్రశ్నల వర్షం కురిపించిన ఈడీ
ఈ-కార్ రేసులో ముగిసిన ఈడీ విచారణ
రూ. 45 కోట్లు పౌండ్లుగా మార్చి పంపడంపై ఈడీ ప్రశ్నలు
రెండో సీజన్ లో ఏస్ నెక్స్ట్ తప్పుకోవడంపై కూడా ప్రశ్నల వర్షం

## ఆధ్యాత్మిక శోభతో ప్రయాగ్‌రాజ్

మహాకుంభ మేళాలలో భారీగా తరలివస్తున్న భక్తులు
భక్తులకు ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం ఏర్పాట్లు

**ప్రయాగ్‌రాజ్,జనవరి16:** భారీగా తరలివస్తున్న భక్తులతో త్రివేణి సంగమంలో ఆధ్యాత్మిక శోభ కొనసా గుతోంది. భక్తుల భజనలు, హర్ హర్ మహాదేవ్ నామస్మరణతో ప్ర యాగ్‌రాజ్ మార్మోగుతోంది. మహా కుంభమేళాను ప్రతిష్టాత్మకంగా తీసు కున్న యూపీ ప్రభుత్వం.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ ఏర్పాట్లు చేసింది. ఈ సారి మహా కుంభమేళాకు 40కోట్ల మంది భక్తు లు హాజరవుతారని అంచనా వేస్తోం ది.ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా మూడో రోజుకు చేరుకుంది. ఈ మహాకుంభ మేళాకు తెల్లవారుజా మునుంచే భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్తరప్ర దేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ భక్త జనసం ద్రాన్ని తలపిస్తోంది. మహాకుంభమే ళాకు నాలుగోరోజు కూడా భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. త్రివేణి సంగమంలో భక్తుల పుణ్యస్నానాలు కొనసాగుతున్నాయి.



## బాలీవుడ్‌లో సంచలనం.. సైఫ్ అలీఖాన్‌పై హత్యాయత్నం..!



**ముంబయి,జనవరి,16:** బాలీవుడ్ ఇండస్ట్రీలో మరో సంచలనం చోటుచేసుకుంది. నటుడు సైఫ్ అలీఖాన్‌పై గుర్తు తెలియని దుండగుడు కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు. తెల్లవారుజామున 2.30 సమయంలో ఆయన ఇంట్లోకి చొరబడిన దొంగ సైఫ్‌పై దాడి చేసి అక్కడి నుంచి పరారయ్యాడు. ఈదాడిలో సైఫ్‌కు అలీఖాన్‌కు తీవ్ర గాయాలు కాగా.. గమనించిన కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన చికిత్స నిమిత్తం లీలావతీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో సర్జరీ కొనసాగుతోంది. మొత్తంసైఫ్ అలీఖాన్‌కు మెడ, వెన్నుముకతో పాటు ఆరు చోట్ల కత్తిపోట్లు పడినట్లుగా తెలుస్తోంది. కేసునమోదు చేసు కుని సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తును ప్రారంభించారు. కాగా, బాంద్రా లోని ఫార్చ్యూన్ హైట్స్ 11వ ఫ్లోర్‌లో సైఫ్ అలీఖాన్ ఫ్యామిలీతో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలోనే తెల్లవారుజామున 2.30 సమయంలో ఓ దొంగ ఇంట్లోకి ప్రవేశించగా.. ఇంట్లోని పని మనుషులు మేల్కొని కేకలు పెట్టారు. దీంతో అప్రమత్తమై సైఫ్ దొంగను పట్టుకునేందుకు యత్నించగా.. దుండగుడు ఆయనపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడని ప్రాథమికంగా తెలుస్తోంది.

## ఆరు గ్యారంటీలు ఇచ్చేవరకు ప్రశ్నిస్తాం.. కడుగేస్తాం: పాడి



**హైదరాబాద్,జనవరి,16, తెలంగాణ పత్రిక:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల ను ప్రక్కదారి పట్టించడానికే అరెస్టులని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి అన్నారు. గట్టిగా ఆరు గ్యారంటీలు అడిగుతే తమపై కేసులు పెడుతున్నారు.. కేటీఆర్ ఇచ్చిన పథకాలను అడిగితే తమపై కేసులు పెడుతున్నారని కౌశిక్ రెడ్డి తెలిపారు. ఈ-ఫార్ములా కేసు ఓలొట్టపీసు కేసుఅని ఆరోపించారు.. రేవంత్ రెడ్డితుగ్లక్ పాలన నడుపుతున్నారు.. కేటీఆర్ టెస్లా కంపెనీని హైదరాబాద్ తీసుకురావడానికి ఇన్వెస్ట్ చేయడానికి ఫార్ములా-ఈ తీసుకువచ్చారని అన్నారు. కేటీఆర్ రూ.55 కోట్లు ఆఫిషియల్‌గా పంపామని చెప్పారు.. కరప్షనే లేనప్పుడు కేసు ఎలా పెడతారని ప్రశ్నించారు. ప్రొసీజర్ లాప్స్‌లేదు..ఒకవేళ ప్రొసిజర్ లాప్స్‌ఉంటేచీఫ్ సెక్రటరీ బాధ్యత వహించాలని కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణలోడైవర్షన్ పాలిటిక్స్ నడుస్తుంది..ఆరు గ్యారంటీలు ఇచ్చేవరకు ప్రశ్నిస్తాం.. కడుగేస్తామనిఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు.కేసీఆర్,కేటీఆర్,కవిత,హరీష్ రావులని అరెస్టు చేసి దోచుకోవాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడని దుయ్యబట్టారు.

## నేడు చేవెళ్లలో బీఆర్ఎస్ రైతు దీక్ష

**హైదరాబాద్,జనవరి,16,తెలంగాణ పత్రిక:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మోసానికి వ్యతిరేకంగా, రైతుల పక్షాన రేపు శుక్రవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల కేంద్రంలో ఉదయం 11 గంటలకు బీఆర్ఎస్పార్టీ ఆధ్వర్యంలో రైతు దీక్షకార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా బీఆర్ఎస్ పార్టీ వెల్లడించింది. ఈ రైతు దీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్హాజరవుతుని తెలిపింది.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ హామీలు అమలు చేయకుండా ఎగవేస్తుందని బీఆర్ఎస్ విమర్శించింది. రూ.500బోనస్ నామమాత్రం చేశారని, రైతు భరోసాను రూ.15వేల నుంచి 12వేలకు తగ్గించారని,24గంటల ఉచిత విద్యుత్తు అమలు చేయడం లేదని బీఆర్ఎస్ ఆరోపిం చింది.కాంగ్రెస్ ఎన్నికల హామీల ఉల్లంఘనను నిరసిస్తూ బీఆర్ఎస్ చేపట్టిన రైతు దీక్షలో రైతాంగం పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం ద్వారా ప్రభుత్వానికి తమ నిరసన తెలుపాలని బీఆర్ఎస్ కోరింది. కాగా బీఆర్ఎస్ పార్టీ గత ఏప్రిల్ 6వ తేదీన కూడా మండల, జిల్లా కేంద్రాల్లో రైతు దీక్ష నిర్వహించడం గమనార్హం.

## ఎమ్మెల్యేల అనర్హతపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్..




**హైదరాబాద్,జనవరి,16, తెలంగాణ పత్రిక:** ఎమ్మెల్యేల అనర్హతపై బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ అంశంపై రెండు పిటిషన్లు వేసింది. ఏడుగురు ఎమ్మెల్యేల ఫిరాయింపుపై రిట్ పిటిషన్, ముగ్గురు ఎమ్మెల్యేలపై ఎస్ఎల్పీ పిటిషన్ వేసింది బీఆర్ఎస్. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెం కట్రావ్, కడియం శ్రీహరిపై ఎస్ ఎల్పీ వేయగా.. ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకునేలా స్పీకర్ ను ఆదేశించాలని సుప్రీం కోర్టును కోరింది బీఆర్ఎస్.. ఢిల్లీలోని లీగల్ టీమ్‌తో మాజీ మంత్రి హరీష్ రావు చర్చలు జరిపారు. ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం లో స్పీకర్ జాప్యం చేయడంతో ముందుగా ఆశ్రయించింది బీఆర్ఎస్.. హైకోర్టు నిర్ణయాన్ని స్పీకర్ కే వది లేసింది. దీంతో సుప్రీం కోర్టులోనే తేల్చుకోవాలని బీఆర్ఎస్ భావిస్తోంది. బీఆర్ఎస్ రివర్స్ అటాక్ మొదలుపెట్టింది. కాం గ్రెస్ పార్టీ ఫార్ములా ఈ-కార్ రేసుకు సంబంధించి బీఆర్ఎస్ పార్టీని గందరగోళంలోకి నెట్టింది. ఈ క్రమంలో ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ ను తెర మీదకు తీసుకువచ్చింది. ఈ నేపథ్యంలో నిన్న సాయంత్రం మాజీ మంత్రి హరీష్ రావు ఢిల్లీకి వెళ్లడంతో అనుమానాలు మొదలయ్యాయి.

## మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట జనవరి 16( తెలంగాణ పత్రిక ప్రతినిధి)దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బొమ్మినేని శ్రీనివాస్ రెడ్డి అమ్మ అనారోగ్యంతో మరణించిన బొమ్మినేని కమలమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబీకులను పరామర్శించిన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి . ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గం నాయకులు, దుగ్గొండి మండల కాంగ్రెస్ నాయకులు, నాచినపల్లి గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కీసర మండలంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఈటల రాజేందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 16( తెలంగాణ పత్రిక)మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండలం పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్. ప్రజలకి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుంది. అర్బన్ హెల్త్ సెంటర్, బస్తీ దవాఖానాలు, దయగన్స్టిక్ సెంటర్లు, ఆశా వర్కర్లు నిధులు అందిస్తుంది. రాంపల్లిలో ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు 1.5 కోట్లతో అర్బన్ హెల్త్ సెంటర్ ను ఎంఎల్ఏ మల్లారెడ్డి తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. సంవత్సరం అయినా రాష్ట్ర ప్రభుత్వం పనులు ఎక్కడ వేసినవి అక్కడే ఉన్నాయి. అన్నిటినీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు

## కందికొండ స్వప్న పార్థివ దేహానికి నివాళ్లులు అర్పించిన రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట జనవరి 16( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణానికి చెందిన కందికొండ శ్రీనివాస్ సతీమణి కందికొండ స్వప్న అనారోగ్య కారణంతో మృతి చెందిన విషయం తెలిసి స్వప్న పార్థివ దేహాన్ని సందర్శించి,పూల మాల వేసి, నివాళులు అర్పించి ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. వారి వెంట సన్నిహితులు, నాయకులు, కార్యకర్తలు వెళ్లి నివాళులు అర్పించడం జరిగింది.

## సాగుకు పనికొచ్చే భూములన్నిటికీ రైతు భరోసా:తాసిల్దార్ నరేష్



తెలంగాణ పత్రిక: రేగోడు:సాగుకు పనికొచ్చే భూములన్నిటికీ రైతు భరోసాను ప్రభుత్వం అందిస్తుందని రేగోడు తాసిల్దార్ నరేష్ అన్నారు. గురువారం మండలంలోని ఆర్ ఇటిక్యాల, మర్పల్లి, గజవాడ, పోచారం, వెంకటాపురం గ్రామలలో రెవెన్యూ అధికారులు , వ్యవసాయ అధికారులు రైతు భరోసా ఫీల్డ్ పైన భూములను పరిశీలించడం జరిగిందని తాసిల్దార్ నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నరేష్, ఏవో జావిద్, ఏఈఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల కోసం ఇంటింటి సర్వే నిర్వహించిన ఎంపీడీవో ఉమాదేవి

వెల్దుర్తి మండలం జనవరి16 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం శేరిల్లా గ్రామంలో గురువారం ఎంపీడీవో ఉమాదేవి ఇంటింటి సర్వే నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం క్షేత్రస్థాయిలో క్రాస్ సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు. పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక నిర్వహించేందుకు ఈ సర్వే చేపడుతున్నట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విజ్ఞేశ్వర్, పంచాయతీ ఈవో బలరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా గడువులోగా లబ్ధిదారులు ఎంపిక పూర్తి చేయాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 16: ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా నిర్దేశించిన గడువులోగా లబ్ధిదారులు ఎంపిక పూర్తి చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.గురువారం రోజు బీబీనగర్ మండలంలోని వెరిఫికేషన్ టీంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వే తీరును పర్యవేక్షించి పలు సూచనలు చేశారు.సర్వే ప్రక్రియలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని,ప్రభుత్వ నిబంధన తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు.రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు దారిద్ర రేఖకు దిగువన ఉన్న నిరుపేద లను గుర్తించాలని, భూములు ఆదాయం వంటి వివరాలు తప్పులు లేకుండా ఫారంలో నమోదు చేయాలని ఆదేశించారు.రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద భూభారతి(ధరణి )పోర్టర్ లో నమో దైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని అన్నారు.గ్రామపంచాయతీ మున్సిపాలిటీ రెవెన్యూ రికార్డులో క్రోడీకరించిన వాటితో పాటు గ్రామాల మ్యాప్ లను పరిశీలించాలన్నారు. యోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షణ జరపాలన్నారు.ఈ కార్యక్రమంలో యంపిడి ఓ లు,మండల తహసీల్దార్, మండల ప్రత్యేక అధికారులు, అగ్రికల్చర్ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదలకు అందేలా క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంత రావు





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 16:నాలుగు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేదలకు అందేలా క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.గురువారం ఆత్మకూర్ మండలం లోని రాయిపల్లి,కాప్రాయి పల్లి గ్రామం,మోత్కూర్ మండలం లోని మసిపట్ల గ్రామపంచాయతీ పరిధిలో శివ నగర్ హేమ్లెట్ గ్రామం,గుండాల గ్రామం లో నిర్వహిస్తున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు(రేషన్ కార్డులు),ఇందిరమ్మ ఇళ్లు) సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ హనుమంత రావు సందర్శించి, క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సర్వే తీరుని పరిశీలిస్తూ ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులతో మాట్లడారు,మీకు ఎన్ని ఎకరాల భూమి ఉందని,ఆ భూమి లో వ్యవసాయం చేస్తున్నారా, వ్యవసాయ యోగ్యమైన భూమి వుందా లేక రాళ్ల రప్పలు ఉన్నాయా అని తదితర వివరాలను సేకరించారు.అలాగే ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలకు ప్రజలు దరఖాస్తు చేసుకోగా, ఆ దరఖాస్తులను ప్రభుత్వం తెలిపిన మార్గదర్శకాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే చేసి లబ్ధిదారులను గుర్తిస్తున్నారని పేర్కొన్నారు.మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కాకపోతే విడతల వారీగా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. అర్హులెవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు.అదే విధంగా ఈ సర్వే ప్రక్రియ ఈ నెల 20 కొనసాగుతుందని, కుటుంబాల సమగ్ర వివరాలను తెలుసుకొని,ఆయా పత్రాలను పరిశీలించి,ఫార్మ్ లో నమోదు చేయాలని,ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని,అయోమయానికి గురికాకుండా తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా పారదర్శకంగా.. అత్యంత జాగ్రత్తగా నిర్దేశిత గడువు లోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఆయా మండల తహసీల్దార్ లు ప్రత్యేక అధికారి,ఆయా మండలాల,గ్రామాల ఎంపిడిఓలు,ఎంపీఓలు,ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు,సర్వేయర్ లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయదుర్గా ధార్మిక సేవ పురస్కార గ్రహీతగా భాను ప్రకాష్

కొండపాక, జనవరి 16, (తెలంగాణ పత్రిక):ఆధ్యాత్మిక ధార్మిక సాహిత్య సేవా రంగాలలో విశిష్టమైన సేవలు అందించిన ప్రముఖులకు ప్రతియేటా అందించే విజయదుర్గా ధార్మిక సేవా పురస్కారం 2025 సంవత్సరానికి గాను మెదక్ జిల్లా బూరుగుపల్లి గ్రామానికి చెందిన యువ అవధాని, సాహితీవేత్త, వ్యక్తిత్వ వికాస శిక్షణా నిపుణులు అవుసుల భానుప్రకాష్ కు అందించనున్నట్లు విజయదుర్గా మాత చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు చెప్పెల హరినాథశర్మ తెలిపారు. గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో భాను ప్రకాష్ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 19 వ తేదీన మర్పడగ శ్రీవిజయదుర్గా సమేత సంతాన మల్లికార్జునస్వామి క్షేత్రంలో జరిగే విజయదుర్గా పీఠాధిపతులు వెదురుపాక గాడ్ జన్మదిన వేడుకల సందర్భంగా ఈ పురస్కారం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. వృత్తిరీత్యా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లాల్ గడిమలక్ పేట ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులుగా పనిచేస్తున్న భాను ప్రకాష్ ఇప్పటివరకు 40కి పైగా అష్టావధానాలను ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించారన్నారు. వ్యక్తిత్వ వికాస నిపుణులుగా యువతను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారన్నారు. పద్య, గేయ, వచన కవితా ప్రక్రియలలో 25 కు పైగా వైవిధ్యభరితమైన రచనలు అందించినట్లు వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల్లోని పలు సంస్థలు పురస్కారాలతో భానుప్రకాష్ ను సత్కరించాయని తెలిపారు. సాహిత్య మాధ్యమంగా దేశభక్తి, దైవభక్తిని, సనాతనధర్మం వైభవాన్ని పరివ్యాప్తం చేస్తున్న భానుప్రకాష్ కృషికి గుర్తింపుగా శ్రీ విజయదుర్గా మాత చారిటబుల్ ట్రస్ట్ పక్షాన ఈ పురస్కారాన్ని అందిస్తున్నామని హరినాథశర్మ తెలిపారు.



# మాజీ ఎమ్మెల్యే పెద్ది తెచ్చిన నిధులతోనే నర్సంపేట పట్టణ అభివృద్ధి



### - బిఆర్ఎస్ మాజీ రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి

నర్సంపేట జనవరి 16( తెలంగాణ పత్రిక ప్రతినిధి):నర్సంపేట పట్టణాభివృద్ధికి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధులతోనే నర్సంపేట అభివృద్ధి జరిగిందని సార్వత్రిక ఎన్నికల ముందు టఫ్ అండ్ కో నిధుల నుండి 40 కోట్ల రూపాయలు తీసుకొచ్చారు అట్టి నిధులతో పట్టణంలో నూతన సైడ్ డ్రైనేజీ నిర్మాణం సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు. ఈరోజు బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ అధ్యక్షతన పార్టీ వార్డు అధ్యక్షులు ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నర్సంపేటకు మెడికల్ కళాశాల, జిల్లా ఆస్పత్రి నిర్మాణం చేపట్టి ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేశాడని పాకాలకు రంగయ్య చెరువుకు గోదావరి నీళ్లు తీసుకువచ్చి నర్సంపేట నియోజకవర్గం లో గొలుసుకట్టు చెరువులు ఉగాది రోజు మత్తలు పడుతున్నాయంటే అవి పెద్ది చేసిన కృషి వల్లే సంవత్సరంలో రెండు పంటలు పండుతున్నా యని గుర్తు చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ టఫ్ అండ్ కో నిధులు నుండి అన్ని వార్డులకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని పక్షపాత ధోరణితో వ్యవహరిస్తూ పట్టణంలో కొన్ని వాటిలో మాత్రమే పనులు చేపిస్తున్నారని ఒకటవ వార్డు నుండి తొమ్మిదవ వార్డు కేటాయించిన సుమారు 16 కోట్ల విలువ గల పనులను రద్దుచేసి తన సొంత ఎజెండా వ్యక్తిగత స్వార్థం కోసం అట్టి పనులను డైవర్ట్ చేయడం సరికాదని దీన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు క్లస్టర్ బాధ్యులు బండి రమేష్ , బి ఆర్ ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వెన్నుముద్దుల శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్లు రుద్ర మల్లీశ్వరి ఓం ప్రకాష్ ,నాగిశెట్టి పద్మ ప్రసాద్, ఎండి పాషా రాయిడు కీర్తి దుష్యంత్ రెడ్డి ,గందె పద్మా చంద్రమౌళి దేవుజు తిరుమల సదానందం రామ సాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి ,బాణాల ఇందిర రాంబాబు ,పట్టణ మహిళా అధ్యక్షురాలు వాసం కరుణ, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఇర్ఫాన్, వార్డ్ అధ్యక్షులు బాబు, నాగిరెడ్డి, సాలన్న, దుగ్యాల రాజు దొంగల సురేష్ పెరమండ్ల ప్రభాకర్ రెడ్డి,,ండెబోయిన కోటి, ఆబోతు రాజు యాదవ్ ,నాయిని వేణు ,నరేందర్ రచ్చ రఘు, సాంబయ్య ,రాయరాకుల సారంగం, పెండ్యాల యాదగిరి, పెరమండ్ల రవి, బండి ప్రవీణ్, మేడిద శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కొండాపురం దశరథ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### -మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు



యాచారం జనవరి 16 (తెలంగాణ పత్రిక):–కొండాపురం దశరథ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు అన్నారు.యాచారం మండలం కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కొండాపురం దశరథ గురువారం తెల్లవారుజామున 8.గంటలకు మరణించడం జరిగింది.మరణ వార్త తెలుసుకున్న యాచారం మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

## ఫ్రెండ్స్ ఎలెవన్ క్రికెట్ జట్టు క్రీడాకారులకు టీషర్ట్ పంపిణి



కొడిమ్యాల జనవరి 16. తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ఫ్రెండ్స్ ఎలెవన్ క్రికెట్ జట్టు సభ్యులకు కొడిమ్యాల వాస్తవ్యులు కరీంనగర్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్ రూ.6 వేలు విలువచేసే టీషర్టు అందజేయగా తండ్రి నర్సయ్య చేతుల మీదుగా క్రీడాకారులకు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలపై మక్కువ చూపాలని అన్నారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఎలెవన్ క్రికెట్ జట్టు కెప్టెన్ బల్కం అనిల్ జట్టు క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 16, తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌కు శంషాబాద్ మండల పరిధిలో లోని పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనేగౌని శ్రీకాంత్ గౌడ్ వారి కుటుంబ సభ్యులతో గురువారం రోజు ఉదయంమైలార్‌దేవ్‌పల్లిలోని ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందజేసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ పెద్దగోల్కొండ గ్రామానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు కొరకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కోరారు.ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ స్పందిస్తూ తప్పకుండా గ్రామానికి నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.ప్రత్యేక నిధులు కేటాయిస్తాని హామీ ఇచ్చినందుకు ఆనేగౌనీ శ్రీకాంత్ గౌడ్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్ద గోల్కొండ నాయకులు ఆనేగౌని శ్రీధర్ గౌడ్, డి.బిక్షపతి,శ్రీనివాస్,అరుణ్ గౌడ్,నజీర్ ఖాన్,రాజేందర్,ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## నీలం దుర్గేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన కేసముద్రం బిఆర్ఎస్ నాయకులు..

కేసముద్రం ప్రతినిధి, జనవరి 16( తెలంగాణ పత్రిక)కేసముద్రం మండలం బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ నీలం దుర్గేష్ ముదిరాజ్ పుట్టినరోజు సందర్భంగా జన్మదిన వేడుకలు మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్ ప్రధాన కార్యదర్శి కముటము శ్రీనివాస్, మార్కెట్ మాజీ డైరెక్టర్ హరీష్ నాయక్ , మాజీ ఎంపీటీసీ కొమ్ము రాహుల్ , బిఆర్ఎస్ నాయకులు తారసింగ్, రాము , శ్రీధర్ , వినయ్ రెడ్డి , మరియు తదితరులు ఉన్నారు.



# సంపాదకీయం

## పెట్టుబడిదారీ వ్యవస్థలో వేతన రహిత శ్రమ..!

ఉత్పత్తి, సామాజిక పునరుత్పత్తిలో ఇమిడి ఉండే వేతన, వేతన రహిత శ్రమ పెట్టుబడి సంచయానికి దోహదం చేస్తుంది. సరుకులు, సేవల ఉత్పత్తికి అవసరమైన శ్రామికశక్తి ఒనగూడడానికి సామాజిక పునరుత్పత్తి సంవిధానం తోడ్పాటు ఇస్తుంది. భారీ ఎత్తున జరిగే సరుకుల ఉత్పత్తిని పెట్టుబడిదారీ వ్యవస్థగా నిర్వచిస్తుంటారు. శ్రామికశక్తిని సరుకుగా మార్చడం పెట్టుబడిదారీ వ్యవస్థ లక్షణం. ఈ క్రమంలో సమాజంలోని శ్రామికులు నిస్సహాయంగా తయారయ్యే పరిస్థితులను నిరంతరాయంగా సృష్టిస్తూ ఉంటుంది పెట్టుబడిదారీ వ్యవస్థ. కార్మికులు తమ శ్రమ శక్తిని అమ్ముకున్నందుకు బదులుగా జీతం స్వీకరిస్తారు. కాబట్టి ఇది చెల్లుకు చెల్లు అన్న రీతిలో ఎంత మాత్రం నిర్బంధపూరితం కాని సర్వసా ధారణ అంశంగా పైకి కనబడుతుంది. పెట్టుబడిదారీ వ్యవస్థలో ఉత్పత్తి సాధనాలు ఎవరి ఆధీనంలో ఉంటాయో ఆ యాజమానులకు అదనపు విలువ గడించి పెట్టేలా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తారు. యజమానులు లాభాలు, సంపదా పోగేసుకుంటూ ఉంటే కార్మికులు మాత్రం నానాటికీ పేదరికంలోకి జారిపోతూ ఉంటారు. ఉత్పత్తి సాధనాల మీద కార్మికులను హక్కులు లేకపోవడం దీనికి ప్రధాన కారణం. ఆదిమ పెట్టుబడి సంచయం ద్వారా అంటే నిర్బంధపూరిత విధానాల ద్వారా శ్రామికులను నిస్సహాయంగా మార్చడం అనేది ఇంకో పద్ధతి. ఇందులో ప్రత్యక్ష ఉత్పత్తిదారుడిని బలవంతంగా ఉత్పత్తి సాధనాల నుండి వేరు చేసి, ఈ ఉత్పత్తి సాధనాలను పెట్టుబడిగా మలిచి కార్మికులకు తమ శ్రమశక్తిని అమ్ముకోవడం మినహా మరో గత్యంతరం లేని పరిస్థితి సృష్టిస్తారు. అందుకే పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామికీకరణ ప్రధాన ధోరణిగా కొనసాగుతుంది. అంటే కార్మికులు తమ శ్రమ శక్తిని అమ్ముకుని బదులుగా జీతాలు అందుకుంటారు. పెట్టుబడిదారీ వ్యవస్థ ముదిరాక శ్రామికీరణ మూలంగానే కార్మికులు నిస్సహాయులుగా మారతారని అనుకోనక్కరలేదు. ఎందుకంటే పెట్టుబడి ప్రత్యక్షంగా కార్మికులను పనిలో పెట్టుకోదు. అయితే పెట్టుబడి సంచయం జరిగే క్రమంలో శ్రమశక్తిని కల్పించడానికి కూడా శ్రమ చెయ్యాల్సి ఉంటుంది. ఈ శ్రమ వేతన రహిత శ్రమ కాబట్టి దీనికి పెద్దగా గుర్తింపు ఉండదు. వంట చెయ్యడం, పిల్లలను సాకడం, ఇంట్లో ముసలివాళ్ళకు సేవ చెయ్యడం, కుటుంబంలో సభ్యులందరి మంచి చెడ్డలు చూసుకోవడం ఇవన్నీ ప్రతి ఇంట్లో ఆడవాళ్ళు చేసే పైసా ప్రతిఫలం లేని చాకిరేయే. ఇది ఇంటి పని అని సరిపెడుతున్నారు. కానీ ఇది వేతన రహిత శ్రమ అని వర్ధమాన దేశీల్లోనే కాదు అభివృద్ధి చెందిన దేశాల్లోనూ గుర్తిస్తున్నారు. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. 'కుటుంబ ఆదాయం' అనేది విచ్ఛిన్నం కావడం, సంఘటిత రంగంలో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం, మానవ శ్రమకు బదులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడంతో అటు అభివృద్ధి చెందిన దేశాల్లోనూ, ఇటు వర్ధమాన దేశాల్లోనూ వివిధ తరగతుల్లో వేర్వేరు కారణాల రీత్యా వేతన రహిత శ్రమ పెరుగుతూ వస్తున్నది. పెట్టుబడి సంచయానికి ఉత్పత్తి, వినియోగం ఈ రెండూ కీలక అవసరాలే. పెట్టుబడిదారులు ముడిసరుకులు, యంత్రాలు, కార్మికుల శ్రమను కొనుగోలు చేయడానికి పెట్టుబడి పెడతారు. ఉత్పత్తి అయ్యే క్రమంలో అదనపు విలువ ద్వారా పెట్టుబడిదారులకు లాభాలు ఒనగూరుతాయి. అయితే ఈ లాభం పెట్టుబడిదారుడి సొంతం కావాలంటే ఉత్పత్తి అయిన సరుకు మార్కెట్‌లో అమ్ముడుపోవాలి. ఇది జరగాలంటే వాణిజ్య పెట్టుబడి అంటే వాణిజ్యపు ప్రకటనలు, సరుకులు, అమ్మే వ్యాపారులు అవసరం. ఉత్పత్తి అయిన సరుకులు మార్కెట్‌లో అమ్ముడయ్యేందుకు వీలుగా పెట్టుబడిదారుడు వాణిజ్య అవసరాల కోసం అదనపు విలువలో కొంత భాగాన్ని వదులుకోవాల్సి ఉంటుంది. ఈ మొత్తం ప్రక్రియలో శ్రమశక్తి ఇమిడిపోయింది. పెట్టుబడిదారుడు అదనపు విలువను లాభంగా మార్చుకోవడంలో నష్టాన్ని నివారించుకోవడానికి గాను వేతన శ్రమకు బదులు వేతన రహిత శ్రమను వినియోగించుంటారు. కుటుంబ వేతనం విచ్ఛిన్నం కావడంతో ఒక్క జీతంతో కుటుంబ పోషణ గడిచే పరిస్థితి ఉండదు. పూట గడవడం కోసం ఇంట్లో ఆడవాళ్లు కూడా పని వెతుక్కోవాల్సి వస్తుంది. లేదా ఇంట్లో మగ మనిషి పని కోసం పరాయి ఊళ్లోకి వలస వెళితే, మహిళలు ఇంటిపట్టునే ఉండి కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ వేతనరహిత శ్రమ చేయాల్సి వస్తుంది. పట్టణ ప్రాంతాల్లో కూడా వినియోగక్రమంలో కొనుగోలుదారులు వేతనరహిత శ్రమను అందించడం గణనీయంగా పెరిగింది. తద్వారా పెట్టుబడిదారు వాణిజ్య పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకుంటాడు. బట్టల షాపుల్లో, డిపార్ట్‌మెంట్ స్టోర్లలో ఇతరేతర షోరూముల్లో సేల్స్ సిబ్బందిని గణనీయంగా తగ్గించివేశారు. వెండింగ్ మిషన్లు, టెల్లర్ కౌంటర్లు ఏర్పాటు చేయడం, ఖాతాదారులకు సెల్ఫ్ సర్వీస్ అలవర్చడం ద్వారా రిటైల్ ఖర్చులు తగ్గించుకుంటున్నారు. అంటే వేతన రహిత శ్రమను ప్రజాక్షేత్రంలో కూడా విస్తృతపరిచి అమ్మకాల వ్యయాన్ని తగ్గించుకుంటున్నారు. వాస్తవం ఏమిటంటే వివిధ రూపాల్లో వేతనరహిత శ్రమను పెంపొందిస్తున్నా తద్వారా ప్రత్యక్షంగా లాభాలను ఉత్పత్తి చేయలేరు. వేతన కార్మికుల నుండి ఎంత ఎక్కువగా శ్రమ దోపిడి చేస్తే అంత ఎక్కువ అదనపు విలువను పిండుకుంటుంది పెట్టుబడి. అయితే వివిధ రూపాల్లోని వేతన రహిత శ్రమ%ొ%శ్రమ శక్తిని మరింత చౌకగా మారుస్తుంది. అలాగే పంపిణీ వ్యయాన్ని తగ్గించి మరింత అదనపు విలువ పిండుకోవడానికి వీలవుతుంది. వేతన కార్మికుల సంఖ్యను తగ్గించే, వేతనరహిత శ్రమను అందించే మిషన్లు ప్రవేశపెట్ట డం ద్వారా తగ్గించుకుంటూ పోవడంద్వారా నిరుద్యోగం ప్రబలడానికి, కార్మికుల ఉమ్మడి బేరసారాల శక్తి తగ్గిపోవడానికి దారితీస్తుంది. కాబట్టి వేర్వేరు పరిస్థితులలో వేతనశ్రమ, వేతన రహిత శ్రమ మధ్య ఉన్న చలన సూత్రాలను పెట్టుబడి సంచయ స్వభావం నిర్ణయిస్తుంది. లాభాల హెచ్చింపుకు దోహదం చేస్తుంది. వర్ధమాన దేశాల్లోని స్వయం ఉపాధి కార్మికులు చౌక మార్కెట్లలో అమ్ముడుపోయే సరుకులు, సేవలు ఉత్పత్తి చెయ్యడం ద్వారా శ్రామికశక్తి పునరుత్పాదకతకు అవసరమయ్యే వ్యయాన్ని కట్టడి చేసేందుకు చూస్తారు. అలాగే సంఘటిత రంగంలో కాంట్రాక్టీకరణ ద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవచ్చు. తద్వారా ఉత్పత్తి, సామాజిక పునరుత్పత్తి రంగాల రెండింటికీ వేతనేతర శ్రమ తోడ్పాటు ఇస్తుంది. వేతన శ్రమ, వేతనేతర శ్రమలు ప్రధాన వేతన ఆదాయానికి ఎలా తోడ్పడతాయనేది ఆయా వర్గాల వారీగా, వేర్వేరుగా ఉంటుంది. శ్రామిక కుటుంబాలలో కుటుంబ వేతనం మీద అంటే ఒక వేతనం మీద ఆధారపడి కుటుంబ పోషణ గడిచే పరిస్థితి లేదు. నిజ వేతనాలు స్థంభించిపోవడమో, దిగజారి పోవడం మూలంగానో కుటుంబ పోషణ కోసం మహిళలు కూడా శ్రామిక శక్తిలో భాగస్వామ్యం కావడం నానాటికీ పెరుగుతూ వస్తుంది. ఈ విధంగా కుటుంబంలో ఇద్దరూ పని చేయాల్సి రావడంతో వేతన రహిత శ్రమ అంటే ఇంటి పనులు, బిడ్డల సంరక్షణ వంటి బాధ్యతలు పలుచబడతాయి. ఉన్నత మధ్య తరగతి వర్గాల్లో ఈ పనులు చేసేందుకు పని మనుషులను పెట్టుకుంటారు. అంటే వేతన రహిత శ్రమ స్థానాన్ని వేతన శ్రమ భర్తీ చేస్తుంది.

# మల్లన్నసాగర్ నిర్వాసితులకు ఉపాధిహామి, ఇందిరమ్మ అమృత భరోసా పధకాలను అమలు చేయాలి

- ఆర్డీఓ కార్యాలయం ఎదుట డిబిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా
- నిర్వాసితుల బాధలపై ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమాన్ని ఉదృతం చెస్తాం
- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్-- గజ్వేల్ ఆర్డీవో చంద్రకళకు వినతి పత్రం అందజేత



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 16, (తెలంగాణ పత్రిక): మల్లన్న సాగర్ భూనిర్వాసితులకు, ఉపాధిహామి పథకం పనులు చూపించాలని, ఇందిరమ్మ అమృత భరోసా పధకాన్ని వర్తింప చేయాలని, అర్అండ్ఆర్ ప్యాకేజిని అమలు చేయాలని, అన్ని గ్రామాలకు స్మశాన వాటికలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో గురువారం గజ్వేల్ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం అర్డిఓ చంద్రకళకు వినతిపత్రం అందజేశారు. సమస్యలపై చర్చించి పనికి దరఖాస్తులు ఇచ్చారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ మల్లన్న సాగర్ భూనిర్వాసితులకు భూసేకరణ చట్టం 2013 చట్టం ప్రకారం ఆర్అండ్ఆర్ ప్యాకేజి అందని కుటుంబాలకు అందివ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు 600 మందికి ఆర్అండ్ఆర్ ప్యాకేజీ అమలు చెయలేదన్నారు. దాదాపు 800 మంది ఒంటరి మహిళలకు ఆర్ అండ్ఆర్ ప్యాకేజి అమలు చేయకుండా గత, ప్రస్తుత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. వెయ్యి మంది నిర్వాసితులకు ప్లాట్లను కేటాయుంచలేదని, 400 మందికి ప్లాట్లకు పొజిషన్ చూపించలేదన్నారు. మరో 400 ఎకరాలకు నష్టపరిహారం నేటికి అందించలేదన్నారు. 18 సంవత్సరాలు నిండిన కొంత మంది వయోజనులకు సైతం ఆర్అండ్ఆర్ ప్యాకేజిని అమలుచేయలేదన్నారు. 123 జిఓ ప్రకారం బలవంతంగా భూములు స్వాధీనం చెసుకున్నప్పటికి రైతులకు రుణమాపి అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం స్పందించకుంటె ఉద్యమాన్ని ఉధృతం చెస్తామని హెచ్చరించారు. ఎర్రవల్లి పంచాయతీ కార్య దర్శికి పనికి దరఖాస్తు, ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా అనంతరం నిర్వాసిత కాలనీలోని ఎర్రవల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వామికి డిబిఎఫ్ అధ్వర్యంలో 91 మంది కూలీల సంతకాలతో పనికి దరఖాస్తులు సమర్పించారు. జాబ్ కార్డులు మా వద్ద మా పనులు ఎక్కడ, పనులు కల్పించాలని, ఇందిరమ్మ అమృత భరోసా పధకం కింది నిర్వాసితులకు 12 వేల ఆర్థిక సహాయం అందించాలని, ఆర్అండ్ఆర్ ప్యాకేజి అమలు చేయాలని నినాదాలు చేశారు. గ్రామీణ ఉపాధిహామి పథకం కింద



ఎర్రవల్లి, సింగారం, వేములఘట్, ఏటిగడ్డ కిష్టాపూర్, కిష్టాపూర్ తండా, పల్లె పహడ్, నగరం, నగరం తండా, రాంపూర్, లక్ష్మాపూర్, బాపన్ బంజేరుపల్లి గ్రామాలకు చెందిన భూనిర్వాసితులైన కూలీలకు జాబ్ కార్డులు ఉన్నప్పటికి గత ఐదు సంవత్సరాలుగా పనులు చూపించకపోవడం వలన ఇబ్బంది పడుతున్నారన్నారు. వేరు వేరు మండలాలకు, భవన నిర్మాణ పనులకు గజ్వేల్ అడ్డాకు వెళ్ళి పనులు దొరకక అర్థాకాలితో అలుమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధిహామీ కూలీలకు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాలకు స్మశాన వాటికలు నిర్మించాలని కోరారు. నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే త్వరలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాకు డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు నిర్వాసితులు పాల్గొన్నారు.

## కృత్రిమ అవయవ ఏర్పాటు శిబిరం



ఏటూరునాగారం జనవరి16 తెలంగాణ పత్రిక ప్రతినిధి:ఏదైనా ప్రమాదం లో కానీ ఇతర కారణాల వాళ్ళ కానీ ఒక కాలు కోల్పోయి నడవడానికి ఇబ్బంది పడుతున్న ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంత పేద, గిరిజన, దళిత, బహుజన వ్యక్తులకు ఉచితముగా కృత్రిమ కాలు లేదా కృత్రిమ పాదము అమర్చుటకు ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్ దరఖాస్తులనుఆహ్వాని స్తున్నది. ములుగు జిల్లాకు చెందిన అర్హులైన పేద, బహుజన, దళిత మరియు గిరిజనలు తమ పేరు, ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు ఫోటో, నిలబడి కాళ్ళు కనబడే విధంగా ఉన్న తమ పూర్తి ఫోటో, ఫోటో లని వాట్సాప్ ద్వారా 94409 73217 నెంబర్ కి పంపగలరు.

## పోలీస్ వారిపై ఉద్దేశ్య పూర్వకంగా అసత్యపు ప్రచారం

- వీడియోలు చేసి సోషల్ మీడియా లో పోస్ట్ చేసిన వారిపై కేసు నమోదు.- ముస్తాబద్ ఎస్.ఐ సిహెచ్ గణేష్...

ముస్తాబాద్ జనవరి 16 (తెలంగాణ పత్రిక)తేదీ. 12.01. 2025 రోజున సాయంత్రం 7 గంటలకు ముస్తాబాద్ పోలీస్ వారు మద్దికుంట రోడ్ దగ్గర వాహన తనిఖీలు చేస్తుండగా ముస్తాబాద్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు దీపక్, సరుగు రాకేష్ అనే ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి స్కూటీ లపై వస్తుండగా వాహనాల తనికిల్లో భాగంగా వారి ద్విచక్ర వాహనం స్కూటీ అపి డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ చేయుటకు ప్రయత్నించగా వారు డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ కి సహకరించకుండా పోలీస్ వారి విధులకు ఆటంకాలు కలిగిస్తూ న్యూసెన్స్ చేయగా వారికీ డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ చేయగా దీపక్ %దీూజ% రీడింగ్ 229 రావడం జరిగింది.మరుసటి రోజు తేదీ.13.01. 2025 రోజున సరుగు రాకేష్ పోలీస్ వారు తనని తిట్టినారని ,తన పైన గంజాయి కేసు పెడుతామని బెదిరించి నట్లుగా అసత్య ప్రచారాలు, కల్పితాలతో ఒక వీడియో తయారుచేసి అట్టి వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి వీడియో వైరల్ చేసినాడు , అట్టి అసత్యపు వీడియోను కామారెడ్డి కి చెందిన ప్రసాద్,ఆవునూర్ గ్రామానికి చెందిన సలావుద్దీన్ మరియు మరికొంత మంది వివిధ వాట్స్ అప్ లాంటి




సోషల్ మీడియా ఫ్లాట్ ఫారంలో ఉద్దేశ్యం పూర్వకంగా వైరల్ చేసి అనుచిత కామెంట్స్ చేసినందుకు గాను రాకేష్, ప్రసాద్,సలావుద్దీన్ లతో పాటుగామరికొంత మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని,ఎవరైనా అసత్యపు వీడియోలు తాయారు చేసి మనోభావాలు దెబ్బతినే విధంగా కామెంట్స్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముస్తాబాద్ ఎస్.ఐ గణేష్ గురువారం రోజున పత్రిక ప్రకటనలో తెలిపారు.

## చిన్నారులకు ఆటలతో ఆత్మధైర్యం పెంచాలి.. సిపిఐ



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 16) చిన్నారులకు ఆటల ద్వారా ఆనందాన్ని ఆత్మధైర్యాన్ని పెంపొందించి ప్రోత్సహించాలని నిత్యం పిల్లలు మరియు యువత పెడమార్గాన్ని పట్టే విధంగా ఫోన్లతో %జూబఎస్త్ర, టతీవవటఱతీవ% లాంటి ఆన్లైన్ గేమ్స్కి పరిమితం అవ్వుతున్నారని నిత్యం పుస్తకాల బరువులు మోస్తూ స్వతంత్రం లేకుండా చిన్నారులను ఇంట్లో బంధించి ఉంచకూడదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం, సిపిఐ నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబాశివా రెడ్డి అన్నారు. ఈ రోజు సంక్రాంతి పండుగ సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో గాలిపటాలు (పతంగుల) పంపిణీ కార్యక్రమం స్థానిక నర్సింహాస్వామి గుట్ట వద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నారులకు పతంగులు పంపిణి చేసి పతంగులు ఎగరావేశారు. ఈ సందర్భంగా సలాం మాట్లాడుతూ చిన్నారులలో మతసామ్రాస్యం, ఐక్యతభావం, తల్లితండ్రులకు మరియు గురువులకు మర్యాద ఇవ్వడం వచ్చే విధంగా తల్లితండ్రుల ప్రవర్తన ఉండాలని చిన్నారులలో విశ్వాసన్ని పెంపొందించాలని సలాం అన్నారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబశివరెడ్డి, జాలా నర్సింహారావు, %జ%. రమణ, %ు%. వెంకటేశ్వర్లు, . ఉపేందర్, అల్లుడు దుర్గ, శోభ, రాణి, మాధవ్ తదితరులు పాల్గున్నారు..

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను విమర్శిస్తే ఊరుకునేదిలేదు



చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 16 చొప్పదండి శాసన సభ్యులు మేడి పల్లి సత్యం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎంఎల్ఏ సుంకే రవిశంకర్ పై చొప్పదండి క్యాంప్ కార్యాలయం నందు చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడిపల్లి సత్యంను అనే స్థాయి నీది కాదని, ఐదు సంవత్సరాలు అధికారం లో వుండి చొప్పదండి అభివృద్ధి కి ఒక్క రూపాయి కూడా నిధులు మంజూరు చేయని నువ్వు మాట్లాడుతున్నావా అని అన్నారు. 10సంవత్సరాలు అధికారంలో వుండి రామడుగు బ్రిడ్జి నిర్మాణం గురించి పట్టించుకోలేదు. కానీ మా ఎమ్మెల్యే అక్కడి రైతులతో మాట్లాడి మూడే మూడు రోజులలో బ్రిడ్జి రాకపోకలు సాగేలా చేసి నాలుగు మండలాల ప్రజల కష్టాలను నెరవేర్చిన గొప్ప నాయకుడన్నారు. నీతి నిజాయితీలకు మారు పేరు మా సత్యం, నీలా ప్రతి పనిలో కమిషన్ తీసుకునే వాడు కాదని, పేదలకు కొరకు ప్రవేశ పెట్టిన కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు ఇవ్వడానికి కూడా కమిషన్ తీసుకున్న నువ్వు కూడా స్థాయి గురించి మాట్లాడుతుంటే నవ్వస్తుందన్నారు. ఇంకోసారి మేడిపల్లి సత్యం గురించి మాట్లాడితే ఊరుకోబోమని, నీ స్థాయి మరచి పెద్ద పెద్ద మాటలు మాట్లాడితే నిన్ను వదిలేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, ముద్దం తిరుపతి, గుర్రం రమేష్, గుర్రం రాజేందర్ రెడ్డి, మునిగల సుధాకర్ గౌడ్, కడారి శంకర్, వొళ్లల కృష్ణహరి, మావురపు రాములు,తోడేటి డేవిడ్, మార్కెట్ డైరెక్టర్స్ పెరుమండ్ల రవీందర్, ఈర్ల స్వామి,నల్లాల అఖిల్, కొట్టే చంద్రయ్య, దూస కైలాస పతి, కనుమల్ల రాజశేఖర్,గంగారాం, విద్యాసాగర్, పెద్ది శ్రీనివాస్,జహంగీర్, చిల్ల శంకర్, నూనె చందు, కళ్యాణాపు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లుకు లబ్ధిదారుల ఎంపిక కలెక్టర్ రాహుల్ రాజ్

నర్సాపూర్ ప్రతినిధి జనవరి:16 ( తెలంగాణ దినపత్రిక ) :నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే ప్రారంభం అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం మెదక్ జిల్లా రామాయంపేటలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు రామాయంపేట మండలం కాట్రయల గ్రామంలో, మున్సిపాలిటీ పరిధిలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లుకు విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సర్వే తీరును పరిశీలిస్తూ, ఇంట్లో సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు? ఏం జీవనం సాగిస్తారు? పొలం ఉందా? ఎన్ని ఎకరాలు ఉంది? వంటి తదితర వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే దిశగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీకి నిరుపేదల గుర్తింపుకు సర్వే ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా, విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ అభినందించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కాకపోతే విడతల వారీగా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. అర్హులెవరూ



కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు. అయోమయానికి గురికాకుండా తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా పారదర్శకంగా.. అత్యంత జాగ్రత్తగా నిర్దేశిత గడువు లోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట రామాయంపేట ప్రత్యేక అధికారి ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్, రామాయంపేట తాసిల్దార్ రజని, , మండల అభివృద్ధి అధికారి , ఆయా మండలాల, గ్రామాల, ఎంపీఓలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్ లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తి అరెస్ట్

## రిమాండ్ కు తరలింపు

తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 16 తంగళ్ళపల్లి మండలం రామన్నపల్లి గ్రామంలో ఉమెన్స్ సేఫ్టీలో భాగంగా విధులు నిర్వహిస్తున్న బ్లూ కోర్టు సిబ్బందికి ఆటంకం కలిగించిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తంగళ్ళపల్లి ఎస్సై బి.రామ్మోహన్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..విధుల నిర్వహణలో భాగంగా తేదీ15.01.2025. రోజున రాత్రి ఏడు గంటల సమయంలో ఉమెన్స్ సేఫ్టిలో భాగంగా విధులు నిర్వహిస్తున్న బ్లూ కోర్ట్ సిబ్బంది ఐకెపి సెంటర్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు బహిరంగంగా మద్యం సేవిస్తూ ఉండగా బ్లూ కోర్ట్ సిబ్బంది అక్కడికి వెళ్లి వారి వివరాలు సేకరించి సమయంలో దురుసుగా ప్రవర్తిస్తూ అందులో ఉన్న గుండి ప్రశాంత్ తండ్రి దేవయ్య కులం ముదిరాజ్ గ్రామం రామన్నపల్లి అను వ్యక్తి పోలీసులను దూరంగా చేతులతో నెట్టివేస్తూ వారి విధులకు ఆటంకం కలిగించారని బ్లూ కోర్ట్ కానిస్టేబుల్ ప్రశాంత్ దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి ఈరోజు గుండి ప్రశాంత్ ను అరెస్టు చేసి కోర్టు ముందు



హాజరుపరచగా సిరిసిల్ల కోర్టు ముద్దాయికి 15 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించి కరీంనగర్ జైలుకు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు. మండలంలో ప్రజలు ఎవరైనా బహిరంగంగా మద్యం సేవిస్తూ ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగిస్తూ చట్ట వ్యతిరేక కార్యాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటూ వారిపై కేసును నమోదు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# సంక్షేమ పథకాల క్షేత్ర స్థాయి సర్వే ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ఏటూరునాగారం( ములుగు) జనవరి16 తెలంగాణ పత్రిక ప్రతినిధి: గురువారం గోవిందరావు పేట మండలం పస్రా గ్రామ పంచాయితీ పరిధిలోని నేతాజీ గూడెం లో జరుగుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, క్రొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా, విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. రైతు భరోసా సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ అభినందించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి



అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జవహర్ రెడ్డి, పంచాయితి కార్యదర్శి శ్వేత, జె ఏ బి సి అంజుమ్, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లి నక్కర్తలో ముగిసిన క్రికెట్ టోర్నమెంట్ ప్రీమియర్ లీగ్ సీసన్ -4

### -గ్రామీణ క్రీడా యువత జాతీయ స్థాయిలో ఎదగాలి-క్రీడల్లో గెలుపు,ఓటమి సహజం- చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి -క్రీడల్లో యువత రాణించడానికి దాతల ప్రోత్సాహం చాలా అవసరం -హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సీఐ కృష్ణంరాజు

యాచారం జనవరి 16 (తెలంగాణ పత్రిక):-క్రీడల్లో యువత రాణించడానికి దాతల ప్రోత్సాహం చాలా అవసరం అని హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సీఐ లిక్కి కృష్ణంరాజు అన్నారు.యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్తలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని దాతల సాయంతో నిర్వహిస్తున్న ఎంఎన్ఎల్ పి సీజన్-4 క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది.మేడిపల్లి నక్కర్త ప్రీమియం లీగ్ లో గెలుపొందిన క్రీడాకారులను సీఐ లిక్కి కృష్ణంరాజు అభినందించారు.ఈ టోర్నమెంటులో దాత మాజీ సర్పంచ్ పాశ్చ భాష క్రికెట్ టీం డేర్ డెవిల్స్,గెలుపొందగా,మాజీ సర్పంచ్ ఎరుకలి బాలరాజ్ క్రికెట్ టీం నైట్ రైడర్స్,రన్నరఫ్ గా నిలిచింది.అనంతరం గెలుపొందిన టీంకు సీఐ బహుమతులను అందించారు.ఈ సందర్భంగా సీఐ లిక్కి కృష్ణంరాజు,మాట్లాడుతు గ్రామీణ క్రీడా యువత జాతీయస్థాయిలో ఎదిగి దేశానికి కీర్తి ప్రతిష్టలు తేవాలని అన్నారు.క్రీడాకారులు గెలుపు,ఓటమిని సమానంగా స్వీకరించాలని కోరారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు.క్రీడలతో మనసు దృఢత్వం పెరిగి గెలుపునకు నాందిగా నిలుస్తుందని తెలిపారు.ఊరు ఊరంతా గ్రామీణ క్రీడలను వీక్షించడం అభినందించాల్సిన విషయమని




చెప్పారు.సన్మార్గంలో నడిచే యువతకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.క్రీడా ఉత్సవాలకు ఆర్థిక సాయం అందించిన దాతలను సీఐ అభినందించినట్టు పేర్కొన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ ఐ తేజం రెడ్డి,రూప శ్రీ,మాజీ సర్పంచులు ఎరుకలి బాలరాజ్,పాశ్చ భాష,చిగురంతా శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ మోటే శ్రీశైలం,ఆడాల గణేష్,బుస్సు జంగారెడ్డి,జాల నాగరాజు,ముచ్చర్ల సురేష్,గ్రామ పెద్దలు,యువత,క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

# మినీ మేడారం జాతర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్.



ఏటూరునాగారం(తాడ్వాయి) జనవరి16 తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఫిబ్రవరి 12 నుండి 15వ తేదీ వరకు జరిగిన మినీ మేడారం జాతరకు వచ్చే భక్తులకు కల్పించవలసిన సౌకర్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. గురువారం తాడ్వాయి మండలం లోని మేడారంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక పర్యటించి క్యూలైన్, జంపన్న వాగు వద్ద స్నాన ఘట్టాలు, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ మేడారం జాతరను పురస్కరించుకొని ప్రతిరోజు వేలాది మంది భక్తులు అమ్మవాళ్లను దర్శించుకుంటున్నారని, ఈ సందర్భంలో పారిశుద్ధ్యం లోపించకుండా సంబం ధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రపరచాలని సూచించారు. భక్తులు క్యూ లైన్ లో గద్దెల ప్రాంతానికి వెళ్తున్న సమయంలో తోపులాట జరగకుండా చూసుకోవాలని, అక్కడ త్రాగునీటి ఏర్పాటు చేయాలని, గద్దెల ప్రాంతం తో పాటు పరిసర ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జంపన్న వాగు ప్రాంతంలో పుణ్య స్థానాలు ఆచరించిన అనంతరం మహిళలు బట్టలు మార్చుకోవడానికి ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ శుభ్రమైన మంచి నీటిని సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నాలుగు రోజుల పాటు జరిగే మినీ మేడారం జాతరకు ఎక్కువ మంది భక్తులు వచ్చే అవకాశం ఉందనిదృష్టిలో ఉంచుకొని అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, ఎంపి డి ఓ సుమన వాణి, పంచాయితి కార్యదర్శి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ అద్భుతమైన క్రీడామైదానాన్ని సృష్టించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్...

### ఈనెల 21,22,23 తేదీలలో జిల్లా పోలీస్ శాఖ క్రీడోత్సవాల (పోలీస్ డ్యూటీ మీట్) నిర్వాహణకు ముమ్మరంగా ఏర్పాట్లు... ఇప్పటికే సకల హంగులతో సిద్ధమైన పోలీస్ క్రీడా మైదానం..

మహబూబాబాద్ ప్రతినిధి, జనవరి 16( తెలంగాణ పత్రిక)ఎందరో... అధికారులు వస్తుంటారు.., బదిలీపై పోతుంటారు కానీ కొందరిని మాత్రమే ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు... ఫ్రెండ్లీ పోలీసింగ్ తో జిల్లాలో ఇప్పటికే ప్రజలకు అత్యంత చేరువైన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఎవ్వరి అంచనాలకు కూడా అందని తరహాలో గొప్ప క్రీడా మైదానాన్ని సృష్టించడం ద్వారా జిల్లా ప్రజల హృదయాల్లో తన బలమైన ముద్రను మరోమారు వేసారు. పోలీస్ శాఖ క్రీడోత్సవాలు నిర్వహించడం ద్వారా జిల్లా పోలీస్ యంత్రాంగంలోను నూతన ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని నింపనున్నా రు.. శాంతి భద్రతల పరిరక్షణ, అక్రమవ్యాపారాల నివారణ, అక్రమరవాణాకు బలమైన అడ్డుకట్ట, ప్రజా చైతన్య, సహాయ కార్యక్రమాల నిర్వహణ, జిల్లా పోలీస్ కార్యాలయంలో



నిరంతర ప్రజాదర్బార్, సమస్యలపై తక్షణ స్పందన.. ఇలా ప్రతి అంశంలోనూ తనదైన ప్రత్యేక ముద్ర తో జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని ముందుకు నడిపిస్తున్న జిల్లా పోలీస్ బాస్ సుధీర్ రాంనాద్ కేకన్ ఐపీఎస్ కు .... ఖచ్చితంగా మీకు మానుకోట చరిత్రలో కొన్ని పేజీలు ఉంటాయి.

# కనుమ గ్యాంగ్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

కేసముద్రం ప్రతినిధి, జనవరి 16( తెలంగాణ పత్రిక) కేసముద్రం గ్రామంలో బాల్య స్నేహితులంతా కలిసి 18 సభ్యులతో ఏర్పాటైన కనుమ గ్యాంగ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా ముగ్గుల పోటిలు నిర్వహించారు. పోటీలో గెలిచిన మొదటి 10 మంది మహిళలకు పట్టు చీరలు, 6 కన్సోలేషన్ విజేతలకు చీరలు బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమానికి కనుమ గ్యాంగ్ ని ఆర్థికంగా, సలహాలు సూచనలతో సహకరించిన పెద్దలకు , ముగ్గుల పోటీల న్యాయ నిర్ణేతలను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరెడ్డి రఘోత్తం రెడ్డి, సంకపల్లి జనార్దన్ రెడ్డి, కముటం శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం పట్ల అభినందించారు. కనుమ గ్యాంగ్ ఆధ్వర్యం లో గురువారం సంక్రాంతి పండగ సందర్భంగా ముగ్గుల పోటీలు పెట్టడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. మన సంస్కృతిని కాపాడుకోవాలనే సదుద్దేశం తో కనుమ గ్యాంగ్ ఈ కార్యక్రమాన్ని నిర్వర్తించినందుకు , సభ్యులను, అధ్యక్షులు మాసాడి అశోక్ ను అభినందించారు. కనుమ గ్యాంగ్ అధ్యక్షులు మాట్లాడుతూ, ఈ కార్యక్రమం 18 మంది సభ్యుల సహకారంతోనే విజయవంతం అయిందని, తనను నమ్మి అధ్యక్షుడి గా ఎన్నుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. గురువారం తమ కనుమ గ్యాంగ్ సభ్యులు కాటం సుజిత్ రెడ్డి తండ్రి కాటం యాకూబ్ రెడ్డి జ్ఞాపకార్థం, తన సోదరి నెలకుర్తి శ్వేత జ్ఞాపకార్థంగా విజేతలకు పట్టుచీరలు అందించారు. మరికొంత సభ్యులు వారికి చేతనైన సహాయం చేశారని సభ్యులను కొనియాడారు. అలాగే కార్యక్రమం కోసం వేదికగా



శ్రీ వివేకవర్ధిని పాఠశాల క్రీడా ప్రాంగణంలో జరుపుటకు అనుమతించిన పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర యాకాంతంకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన పెద్దలు ముదిరెడ్డి రఘోత్తం రెడ్డి, సంకపల్లి జనార్దన్, కముటం శ్రీనివాస్ కు రుణపడి ఉంటాం అన్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలనే స్ఫూర్తినిచ్చిన కేసముద్రం గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. గ్రామ ప్రజల ఆనందం కొరకు ఒగ్గు కళాకారుల చే కథా కార్యక్రమం నిర్వహించారు. గ్రామములో వున్న అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని , యువకులు ఇటువంటి భక్తి కార్యక్రమాల తో పాటు, సంఘ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, చక్కగా చదువుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు.

# తుంగతుర్తి గ్రామపంచాయతిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యేకు లెక్కలు చూపించని అధికారులు

తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి షేక్ జానీ.తెలంగాణ పత్రిక జనవరి 16 : తుంగతుర్తి పట్టణంలోని పురాతనమైన శిధిలావస్థలో ఉన్న గ్రామపంచాయతీని ఆకస్మిక తనిఖీ చేసిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్ దానిని పరిశీలించి నూతన భవనం కట్టడానికి 20 లక్షలు బిల్డింగును సాంక్షన్ చేయించడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీలో నిధులు ఆవకతోకలుగా ఉన్నాయని గ్రామ ప్రజలు చెప్పడంతో బ్యాంకు ఎకౌంట్లో రెస్ట్ యువర్ ట్రెజరీలలో జమాలను తనిఖీ చేసి కలెక్టర్ తో జిల్లా అధికారులతో తెలియపరచి ఈ గ్రామ పంచాయతీలోని నిధులను ఒకసారి పరిశీలించాలని వారు చేసిన ఖర్చులు జమలు వసూలు మిగతాది బ్యాంకు ఎకౌంట్లో ఎన్ని డబ్బులు మిగిలాయని అడగడంతో గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ వాటిని కొన్నింటిని చూపించి ఇంకా కొన్ని బ్యాంకు బుక్కులు వేరే దగ్గర ఉన్నాయని తెలపడంతో ఎమ్మెల్యే ఆగ్రహంతో నీవు అధికారులకు లెక్కలు చూపించడం లేదని సరిగా నిధులను చూపించడం లేదని చురకలు వేసి జిల్లా




అధికారులకు తెలియపరిచారు. తక్షణమే తుంగతుర్తి మిగిలిన నిధులను ఎంక్వయిరీ చేయాలని ఇతనిపై చర్యలు తీసుకోవాలని పై అధికారులకు తెలియపరిచిన గౌరవ శ్రీ ఎమ్మెల్యే. అంతేకాకుండా గ్రామపంచాయతీ సిబ్బంది ఒకరి ఇంటి పేరుపై వైట్నరుతో తుడిపేసి ఇంకొకరి పేరు మీదికి మార్చి ఇంటి పట్టాలను ఇప్పించిన గ్రామపంచాయతీ అధికారులు.

# ఇద్దరు గొలుసు దొంగల అరెస్ట్.

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 16ఒంటరి మహిళలే లక్ష్యంగా వరుస గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరినీ మూడవ టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. ఈనెల 4వ తేదీన తెల్లవారుజామున జిల్లా కేంద్రంలోని గౌతమ్ నగర్ లో ఒంటరిగా నడుచుకుంటూ వెళుతున్న ఓ మహిళ మెడలోంచి బంగారు గొలుసును లాక్కెళ్లారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మూడో టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. గాలింపు చర్యల్లో భాగంగా గురువారం ఉదయం గొలుసు దొంగతనాలకు పాల్పడిన సాయి అతనికి సహకరించిన కీర్తి రాజు ఇద్దరు దొంగలను అదుపులోకి తీసుకొని విచారించగా చైన్ స్నాచింగ్ లకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని త్రీటౌన్ ఎస్సై హరిబాబు తెలిపారు. వారి వద్ద నుండి ఒక్క తులం ఏడు గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.అరెస్టు చేసిన ఇద్దరు దొంగలను గురువారం కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై హరిబాబు వెల్లడించారు.




# బహుమతుల ప్రధానోత్సవంలో పాల్గొన్న మర్రి నిరంజన్ రెడ్డి



మంచాల జనవరి 16 (తెలంగాణ పత్రిక):-మంచాల మండల కేంద్రంలో మంచాల సూపర్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన మర్రి నిరంజన్ రెడ్డిని ఆర్గనైజర్స్ ఘన స్వాగతం పలికారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో గెలుపొందిన జట్లకు టీపీసీసీ సభ్యులు,ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి బహుమతులు అందజేశారునిరంజన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరధారుఢ్యానికి దోహదపడతాయి అన్నారు. క్రీడాకారులు ఈ అవకాశాలను వినియోగించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఉత్తమ క్రీడాకారులకు తన తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.నిర్వహించిన భరతనా ట్యం,చిన్నారుల ఆటపాటలు,డాన్స్ ప్రోగ్రాం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.భరతనాట్యం చేసిన చిన్నారిని ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు.మొదటి బహుమతి 20000/-,ద్వితీయ బహుమతి 11000/-,షీల్డ్,టోర్నమెంట్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన శ్రీకాంత్ కు మ్యాన్ ఆఫ్ సిరీస్ అవార్డు అందజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆర్గనైజర్స్ శ్రీకాంత్,నాని, రాములు, ప్రశాంత్,అజయ్,మాజీ వార్డు సభ్యులు రాజేష్, వెంకట రమణ, నాయకులు అశ్వాల బాలరాజ్,పోచయ్య,సురేష్, శ్రీకాంత్ క్రీడాకారులు, చిన్నారులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## "ధనుష్ శివ నందన్ పుటెంట్టుకల వేడుకలో పాల్గొన్న బోడేపూడి రాజా!!



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 16):-చిరంజీవి ధనుష్ శివ నందన్ ను ఆశీర్వదించి కుటుంబ సభ్యులను శుభాకాంక్షలు తెలియజేసిన బోడేపూడి రాజా మరియు తన మిత్ర బృందం చింతమల్ల గురుమూర్తి,కరాటే వేణు ,సాయి ,తోట కోటి ,తోట ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు అల్లిపురం కొత్తగూడెం గ్రామం ఖమ్మం జిల్లా.

## సూదిని జైపాల్ రెడ్డి జయంతికి నివాళు లర్పించిన మందముల పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 16(తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, తెలంగాణ సాధనలో కీలక భూమిక పోషించిన నాయకుడు,ఉత్తమ పార్లమెంటేరియన్ స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా వారికి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేంనరేందర్ రెడ్డి తో కలిసి నెక్లెస్ రోడ్డు లో వారి స్మారకానికి పులు వేసి ఘన నివాళులుఅర్పించిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,

## ఆర్మూర్ ఎమ్మెల్యే పై జిల్లా బి.ఆర్.ఎస్. యువజన భాగంప్రశ్నల వర్షం



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 16: గురువారము మధ్యాహ్నం 3:00 గంటలకు జిల్లా బి. ఆర్. ఎస్. పార్టీ కార్యాలయం ఎల్లమ్మ గుట్ట నిజామాబాద్ నందు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మీడియా సమావేశాన్ని ఉద్దేశించి మీడియాతో అభిలాష్ రెడ్డి, జిల్లా యువజన విభాగం నాయకులు మాట్లాడుతూ... నిన్న ఏదైతే బి. ఆర్. ఎస్ కార్యకర్తలపై అక్రమ అరెస్టులు జరిగాయో వీటిని జిల్లా యువజన విభాగం పక్షాన మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. పైడి రాకేష్ రెడ్డి మేము మా ఆర్మూర్ నియోజక వర్గం యువకుల పక్షాన అడుగుతున్న ముఖ్య విషయం ఒక్కటే మా ఆర్మూర్ నియోజక వర్గ యువతను మీరు ఇజ్రాయేల్ దేశానికి ఏవిధంగా పంపించారు? అసలుTOMCOM (Telan gana Overseas Man Power Company) సంస్థ ద్వారా ఇంటర్వ్యూ తీసుకొని పంపిస్తారు కానీ మీరు ఎలా పం


## రోటరీ క్లబ్ వారి సౌజన్యంతో కుట్టు మిషన్ లు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జనవరి 16 ( తెలంగాణ పత్రిక)చర్లపల్లి డివిజన్ పరిధిలోని పారిశ్రామిక ఏరియాలో రోటరీ క్లబ్ కంపెనీ లో ప్రముఖ పారిశ్రామిక వేత్త బబ్బురి బాలరాజు గౌడ్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా 20 మంది మహిళలకు కుట్టు మిషన్ లు పంపిణీ చేయడం జరిగింది. ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ వారికి అభినందనలు తెలిపారు. మహిళకు ఎంతగానో ఉపయోగపడుతోంది అని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను సజావుగా నిర్వహించాలి:మెదక్ ఆర్డీవో రమాదేవి

తెలంగాణ పత్రిక జనవరి 16 మెదక్ జిల్లా ప్రతినిధి గురువారం మెదక్ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపికకు కసరత్తును ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో జరుగుతోన్న సర్వే సరళిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలను గుర్తించాలని, భూములు, ఆదాయం, వంటి వివరాలను తప్పులు లేకుండా ఫార్మ్ లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సర్వేలో భాగంగా విచారణలో తేలిన వివరాల ఆధారంగా అర్హుల జాబితాను రూపొందించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఆర్ ఐ లక్ష్మణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు



# మద్యం సేవించి వాహనాలు నడిపిన 18 మందికి జైలు శిక్ష



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి16 నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సి. హెచ్. సింధూశర్మ, ఆదేశానుసాలతో నిజామాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనా దారులు మద్యం త్రాగి వాహనాలు నడుపడం వలన వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించారు. ఇందులో భాగంగా 15 వ తేదీ నిజామాబాద్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పరిధిలలో పలు పోలీస్ స్టేషన్ల వారిగా పట్టుబడిన 18 మందికి సంబంధింత పోలీస్ స్టేషన్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి వారిని గురువారం జిల్లా కోర్టులో హాజరు పర్చగా వారికి స్పెషల్ జుడిషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేటు నూర్జహాన్ బేగం శిక్షలు విధించారు. శిక్షలు పడ్డవారి వివరాలు ఇలా ఉన్నవి టౌన్ 2 పి.యస్ పరిధిలోని ఎమ్.డి. అసాద్ హైమద్, స్వస్థలం: నాగారాం, నిజామాబాదు 1 రోజు జైలు శిక్ష,టౌన్ 5 పి.యస్ పరిధిలోని బద్ది భూమయ్య, స్వస్థలం: సిర్పూర్ గ్రామం, ముగ్పాల్ మండలంకు 1 రోజు జైలు శిక్ష,మాక్లూర్ పి.యస్ పరిదిలోని నిమ్మల చిన్న ఒడ్డెన్న, స్వస్థలం: ఒడ్యాట్ పల్లి, మాక్లూర్ మం?కు 1 రోజు జైలు శిక్ష, చాచేవార్ ప్రదీప్ స్వస్థలం పిప్రి కాలని, బైంసా మండలంకు 2 రోజుల జైలు శిక్ష,ముగ్పాల్ పియస్. పరిధిలోని అదరంగి సాయిలు, స్వస్థలం: కంజర్ గ్రామం ముగ్పాల్ మం?కు 1 రోజు జైలు శిక్ష,సి. హెచ్, స్వామీ గౌడ్ ,స్వస్థలం: రాణాకుర్దు గ్రా? ముగ్పాల్ మం? 1 రోజు జైలు శిక్ష,నిజామాబాద్ రూరల్ పి.యస్ పరిదిలోని ప్రకాశ్ నారాయణ్, స్వ: మారుతి నగర్కు 2 రోజులు జైలు శిక్ష, వి. ధయాకర్, స్వస్థలం ఆదర్శనగర్కు 1 రోజు జైలు శిక్ష, ఎమ్. భూమయ్య,స్వస్థలం :-గౌతం నగర్కు 2 రోజుల జైలు శిక్ష,జక్రాన్ పల్లి పి.యస్ పరిదిలోని ఇంధూర్ నాగరాజు, స్వస్థలం: ముగ్పాల్ మండలం కు 2 రోజుల జైలు శిక్ష,సిరికొండ పి.యస్ పరిధిలోని బండి విజయ్ స్వస్థలం : సిరికొండకు 2 రోజులు జైలు శిక్ష,ఎండ్ల రాఖేష్, స్వస్థలం, సిరికొండకు 2 రోజులు జైలు శిక్ష,దుబ్బాక రాజ్ కుమార్, స్వస్థలం:- సిరికొండకు, 2 రోజులు జైలు శిక్ష,అల్లెపు రమేష్, స్వస్థలం పెద్ద వాల్గోట్కు 2 రోజులు జైలు శిక్ష,బందెల ధర్మపురి స్వస్థలం సిరికొండకు 2 రోజులు జైలు శిక్ష,నాయుడి సాయి, స్వస్థలం: కోండూరు గ్రామం సిరికొండకు 2 రోజులు జైలు శిక్ష, సుంకవక్క నర్సయ్య, స్వస్థలం: పందిమడుగు గ్రా? సిరికొండకు 2 రోజులు జైలు శిక్ష, బదాల భాస్కర్, స్వస్థలం: చిన్నవాల్గోట్ గ్రా? సిరికొండకు 2 రోజులు జైలు శిక్ష విధించినట్లు జిల్లా అసిస్టెంటు కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎల్. రాజా వెంకట్ రెడ్డి తెలిపారు.

## దివంగత మాజీ కేంద్రమంత్రి

# జైపాల్ రెడ్డి జీవితం స్ఫూర్తిదాయకం

### డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక గురు జనవరి 16 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనార్టీలు అత్యుత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత మాజీ కేంద్ర మంత్రి సూదిని జైపాల్ రెడ్డి 83 వ జయంతినిఘనంగా నిర్వహించారు. డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎమ్మెల్యేగా ఎంపీగా రాజ్యసభ సభ్యుడిగా విపక్ష నేతగా కేంద్ర సమాచార శాఖ మంత్రిగా కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా అన్ని పదవులకు సూదిని జైపాల్ రెడ్డి వన్నె తీసుకు వచ్చారని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాకారంలో జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయమని అన్నారు. పల్లె నుంచి ఢిల్లీ దాకా ఎదిగిన జైపాల్ రెడ్డి అన్ని వర్గాలకు అన్ని రంగాలకు న్యాయం చేశారని ముస్లిం మైనార్టీలకు అనేక రకాల సహాయ సహకారాలు అందించారని ఆయన ఆశయాల ఆకాంక్షల సాధన కోసం ప్రతి ఒక్కరు



కృషి చేయాలని ఆయన చేసిన సేవలను కొనియాడారుపాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జైపాల్ రెడ్డి పేరును ఖరారు చేస్తూ తెలంగాణ మంత్రిమండలి తీర్మానించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మైనార్టీ నాయకులు షేక్ బిక్కన్ సాహెబ్, మహమ్మద్ శంషుద్దీన్ సయ్యద్ అజ్మతుల్లా షేక్ జానీ మియా షేక్ ఖాదర్ ఎండి జలీల్ ఎండి రహీం షేక్ హుస్సేన్ షేక్ పాష షేక్ మీరా షేక్ నాగుల్ ముస్తఫా జానీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా ఉండాలి..

## క్షేత్ర స్థాయి పర్యటన లో సాగు చేయని భూములని జాగ్రత్తగా గుర్తించాలి జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 16: సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం అమరవరం గ్రామం లో గురువారం జరుగుతున్న సేద్యం చేయని భూముల సర్వే ని అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. సాగు చేయని భూముల గుర్తింపు విషయం లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా సర్వే చేపట్టాలని ఏమైనా అనుమానాలు ఉంటే పై అధికారుల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. సాగు చేయని భూములని గుర్తించి అట్టి పట్టాదారులను రైతు భరోసా పథకంకు అనర్హులుగా గుర్తించాలని సూచించారు. అనంతరం హుజూర్ నగర్ తహశీల్దార్ కార్యాలయంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల మంజూరు పథకాలపై ఆర్ డి ఓ శ్రీనివాస్ లు తో కలిసి సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జనవరి 26 నుండి చేపట్టబోయే ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపు పారదర్శకంగా ఉండాలని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు లబ్ధిదారుల గుర్తింపు ని క్షేత్ర స్థాయి పర్యటనలో అర్బన్ లో మున్సిపల్ కమిషనర్, రూరల్ లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జాగ్రత్తగా పరిశీలించి ఎంపిక చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేశ్వర్, తహసీల్దార్ నాగార్జున రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయ సూపరిటీడెంట్ శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్వర్ణ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లాకు చెందిన 24 మంది ఏ.ఎస్ఐ లకు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి కల్పించిన మల్టీ జోన్- ఐజి, వి.సత్యనారాయణ

### -:పదోన్నతి పొందిన ఎస్ఐ లను అభినందించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 16:సంగారెడ్డి జిల్లాకు చెందిన 24-మంది ఏ.ఎస్ఐ లకు ఎస్ఐ లుగా పదోన్నతి కలిస్తూ గౌరవ మల్టీ జోన్- ఐజి వి.సత్యనారాయణ ఉత్తర్వులు వెలువరిచారని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలకు పైగా పోలీసు శాఖలో విధులు నిర్వహించి, సుధీర్ఘ సర్వీస్ లో ఎలాంటి రిమార్క్ లేకుండా సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా పదోన్నతి పొందిన అధికారులందరిని జిల్లా ఎస్పీ అభినందించి, ఎస్ఐ ర్యాంక్ చిహ్నంను అలకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత మరింత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణతో నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల ఉన్న నమ్మకాన్ని, గౌరవాన్ని మరింత పెంచే విధంగా చూడాలని, సర్వీసులో మరిన్ని ఉత్తమ సేవలను అందించి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి, రోజు వ్యాయామం చేయాలన్నారు. మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఎలాంటి విధులనైనా సమర్ధవంతంగా నిర్వహించగలమని, కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండగలమని అన్నారు. మానసికంగా శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి శారీరక శ్రమ, యోగా అవసరమని ఎస్పీ అన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 16 డ్రంకన్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలుశిక్ష విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 5వ టౌన్ పరిధిలో బుధవారం డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేస్తుండగా బద్ది భూమయ్య మద్యం తాగి వాహనం నడిపిస్తున్నట్లు గుర్తించారు. అతడిపై కేసు నమోదు చేసి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చగా ఆయనకు ఒకరోజు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు.

## ముచ్చటైన ముగ్గు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16.కామారెడ్డి జిల్లాలోని సంక్రాంతి సంబరాలు అంటినాయి. మహిళలు అందంగా వేసిన ముచ్చటైన ముగ్గుల ఫోటోలను తెలంగాణ పత్రిక ఫోటోను క్లిక్ మనిపించింది.శ్రీ సాయి మణికంఠ అపార్ట్మెంట్ శ్రీనివాస్ నగర్ కాలనీ సాయి నికిత శరణ్య సాయి కీర్తన సంతోష్ రాణి వేసిన ముగ్గులు ఆకట్టుకుంటుంది.

## క్షేత్రస్థాయి పరిశీలనలో ప్రత్యేకాధికారి కృష్ణవేణి.



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 16: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుంచి అమలు చేయనున్న సంక్షేమ పథకాల కోసం చేపట్టిన సర్వే సంబంధిత టీం అధికారులు చేపట్టారు.రైతు భరోసా పథకం అమలులో భాగంగా వ్యవసాయేతర భూములపై మండల కేంద్రం ఇనుగుర్తి పరిధిలో సర్వే టీం క్షేత్రస్థాయి సందర్శన కార్యక్రమంలో గురువారం స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పలు సూచనలు చేశారు. పారదర్శత పాటించాలన్నారు. కాగా అధికారులు రైస్ మిల్లులు,కంకర మిల్లు,కోళ్లఫామ్స్ వద్దకు వెళ్లి ఆరా తీశారు. కార్యక్రమంలో ఆర్ఐ నర్సింహారావు, జిపి కార్యదర్శి లక్ష్మీకాంత్,ఎఇఒ భాస్కర్,రెవెన్యూ ఉద్యోగులు భగవాన్ రజినీకాంత్ రవి కిరణ్ మధు ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై పోస్టర్ల ఏర్పాటు వెనుక ఉన్నది వారిద్దరే..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 16:ఇద్దరు నాయకులు ఒప్పందం ప్రకారమే ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిపై నందిపేట్‌లో పోస్టర్లు అతికించారని ఆర్మూర్ మున్సిపల్ మాజీ ఛైర్మన్ కంచెట్టి గంగాధర్ ఆరోపించారు. ఆర్మూర్ ప్రెస్‌క్లబ్‌లో గురువారం మాట్లాడారు. జీవన్‌రెడ్డి, వినయ్‌రెడ్డిలు ఇద్దరూ కలిసి ఒప్పందం ప్రకారమే పోస్టర్ల వ్యవహారం తెరపైకి తీసుకొచ్చారన్నారు. ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధిని నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారన్నారు. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్, అనిల్, నూతు శ్రీనివాస్‌రెడ్డి, మందుల బాలు, ఆకుల శ్రీనివాస్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల సర్వే పక్కాగా నిర్వహించాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి. విక్టర్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16.రేషన్ కార్డుల సర్వే, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పక్కాగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. గురువారం దోమకొండ మండలం చిత్తమాన్ పల్లి, బీబీపెట్ మండలం తుజల్పూర్ గ్రామాలలో రేషన్ కార్డుల సర్వే, ఇందిరమ్మ ఇండ్ల సర్వే ల తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా సర్వే పనులు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే పనులు కొనసాగించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ వెంట రెవిన్యూ, పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.



## అప్పుల బాధతో ఒకరి ఆత్మహత్య..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 16 అప్పుల బాధతో ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన నగరంలోని ఐదో టౌన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగారంలోని వడ్డెర కాలనీలో నివాసముండే మక్కల లక్ష్మణ్ అప్పుల కారణంగా మద్యానికి బానిసయ్యాడు. అప్పుల బాధలు తట్టుకోలేక మనస్థాపంతో గురువారం ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అమలుపైసూపర్ సర్వే నిర్వహణ తహసిల్దార్ కృష్ణ వెల్లడి



వెల్దుర్తి మండలం జనవరి16 తెలంగాణ పత్రిక:మెదక్ జిల్లా వెల్దుర్తి మండల వ్యాప్తంగా సూపర్ సర్వే కార్యక్రమం కొనసాగుతుందని తహసిల్దార్ కృష్ణ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా అమలుపై మండలంలో ఉప్పులింగాపూర్, ధర్మారం, మంగల్ పర్తి, బండ పోసాని పల్లి ,హస్తాల్పూర్ గ్రామాలలోఐదు బృందాలుగా క్షేత్రస్థాయిలో సూపర్ సర్వే కార్యక్రమాన్నిరెవెన్యూ అగ్రికల్చర్ సిబ్బందితోనిర్వహిస్తున్నాయని తెలిపారు. అసలైన లబ్ధిదారుల ఎంపిక కోసమే సూపర్ సర్వే కార్యక్రమం చేపడుతున్నట్టు తాసిల్దార్ కృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ నర్సింగ్యాదవ్ మరియు రెవెన్యూ అగ్రికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు

## వెంకన్న కుటుంబానికి ఆర్థిక సహాయం..



( తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 16: మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన నీలం వెంకన్న ఇటీవల కన్నుమూశారు. ఆయన కుటుంబానికి గురువారం ఆ గ్రామ ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో రూ. 20,000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు మల్లం అజయ్,పిట్టల అనిల్,నవీన్, యాకయ్య,మాజీ సర్పంచ్ నీలం యాకయ్య, వెంకన్న, అల్లి వెంకన్న,ప్రభాకర్, సుధాకర్, సతీష్,ఉప్పలయ్య,లక్ష్మీనారాయణ,రవి,జినుకుల పరమేష్ శివాసాయి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన బుగ్గతండా ప్రీమియర్ లీగ్

మంచాల జనవరి 16 (తెలంగాణ పత్రిక):–మంచాల మండలం ఆరుట్ల అనుబంధం గ్రామం అయిన బుగ్గతండాలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన బుగ్గతండా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ గురువారం ఘనంగా ముగిసింది.టోర్నమెంట్ విజేతలుగా నిలిచిన జట్లకు ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్,గుడ్డిమల్ల చంద్రయ్య,మార సురేష్ చేతుల మీదుగా బహుమతులను అందజేయడం జరిగింది.టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి స్పాన్సర్ చేసిన 6116రూపాయలను బుగ్గతండా రాయల్ చాలెంజర్స్ గెలుపొందగా,ద్వితీయ బహుమతి మార సురేష్ స్పాన్సర్ చేసిన 3116 రూపాయలను బంజారా వారియర్స్,మూడవ బహుమతి పున్నం రాము స్పాన్సర్ చేసిన 2116 రూపాయలను బుగ్గతండా థండర్స్ జట్టు గెలుపొందాయి.బత్తుల రాజు,చిందం ఐలయ్య,రఫీక్, లచ్చిరాం,శ్రీను వివిధ జట్ల మెంటర్లు, ఆర్గనైజర్లు,గ్రామ యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు

## రోడ్ ప్రమాదంలో యువకుని మృతి,

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 16 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ ఎస్ఐ ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం హుజూర్ నగర్ పట్టణంలో సుందరయ్య కాలానికి చెందిన కంటూ అరవింద్ 28 సం.రాలు, ఆటో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు, తేదీ 15.1.25 బుధవారం రాత్రి 10.55 గంటల సమయంలో మృతుడు మధవరైని గూడెం గ్రామంలో జరుగుచున్న కబడ్డీ పోటీలు తిలకించడానికి ఏపీ 24 టీసీ 1781 నెంబర్ గల ఆటో నడుపుకుంటూ వెళ్తుండగా మార్గమ ధ్యలో పి ఎస్ టి ఆఫీస్ వద్దకు రాగానే ముందు వెళ్తున్న ట్యాంకర్ ను తప్పించబోయి ప్రమాదవశాత్తు రోడ్ డివైడర్ ను గుద్దుకొని తలకు బలమైన గాయం అక్కడిక్కడే మరణించినాడని మృతుని తండ్రి కంటు హనుమంతు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాము తెలిపారు.

# ధన్బాద్ గ్రామపంచాయతీలో పల్లె ప్రకృతి వనాన్ని ఎటువంటి అనుమతులు లేకుండా నాశనం చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

### మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల రవీందర్.



కొత్తగూడెం ఆర్ సి జనవరి 16 (తెలంగాణ పత్రిక): కొత్తగూడెం నియోజకవర్గం లోని చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామపంచాయతీలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 5000 మొక్కలతోని 10 లక్షలు ఖర్చుపెట్టి పల్లె ప్రకృతి వనాన్ని నిర్మిస్తే ఎటువంటి అనుమతులు లేకుండా ఐదువేల మొక్కలను నరికి, చట్టరీత్యా నేరం చేసినటువంటి సింగరేణి అధికారులపై చర్యలు తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవీ శాఖ అధికారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేస్తూ ఉంటే సంబంధిత పంచాయతీ అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు చూస్తూ ఉండడం వారి నిర్లక్ష్యానికి పరాకాష్ట అని మరి అన్యాయంగా ఐదువేల మొక్కలను నరికి వేసి, చెట్లు నరకడం చట్టరీత్యా నేరమని తెలిసి కూడా కావాలని చెట్లను నరికి వేసిన సంబంధిత సింగరేణి అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన బుద్ధి చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో రానున్న కాలంలో ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు పిచ్చేటి. శ్రీకాంత్, ఆనందరావు , వేణు, మూర్తి తదితర ధన్బాద్ గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# లక్ష డప్పులు,వేయి గొంతులు కాదు - మాదిగలకు 12% వాటనే ముద్దు.

- మాల సోదరులులారా మీ వాట,మీ ఉప కులాల వాట ఎంతో చెప్పండి.
- యస్.సి.వర్గీకరణను వ్యతిరేకించి,సమాజానికి దూరం కాకండి, మాల సోదరులకు విజ్ఞప్తి
- మరో సకల జనుల సమ్మెలాగ,యస్.సి.వర్గీకరణ ప్రజా ఉద్యమం కాకముందే,వర్గీకరణ చేయాలని ముఖ్యమంత్రికి డిమాండ్
- ఫిబ్రవరి 2న మాదిగ జే.ఏ.సి.ఆధ్వర్యంలో 'విద్యార్థి యువ గర్జన'ను జయప్రదం చేయండి.
- మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ. మోదుగు జోగారావు



కొత్తగూడెం ఆర్ సి జనవరి 16 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రుద్రంపూర్ డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం దగ్గర మాదిగ జే.ఏ.సి.సింగరేణి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు కొండేటి షడ్రక్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు ముఖ్య అధితిగా మాట్లాడుతూ డా.పిడమర్తి. రవి నాయకత్వంలో యస్.సి.వర్గీకరణలో మాదిగలకు 12% రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ,ఫిబ్రవరి 2న ఉస్మానియా యూనివర్సిటీలో జరుగు విద్యార్థి యువ గర్జనను జయప్రదం చేయాలని కోరినారు.లక్ష డప్పులు,వెయ్యి గొంతులు కాదు,వర్గీకరణలో మాదిగ వాటా 12% మే ముద్దని అన్నారు.మాల సోదరులు మీ వాటా కోసం హక్కుగా అడగండి కానీ,వ్యతిరేకించి సమాజానికి దూరం కావద్దని హితవు పలికి నారు.వర్గీకరణ ప్రజా ఉద్యమం కాకముందే ముఖ్యమంత్రి,ఉప ముఖ్య మంత్రి మాట నిలబెట్టుకొని డిమాండ్ చేసినారు.ఈ సమావేశంలో మాదిగ జే.ఏ.సి.విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు నరాల.రాజేష్, అంకుష్, మధు,యాకయ్య,సంజీవ రావు,కుమార్,కృష్ణ,అశోక్, ప్రసాద్,వెంకట స్వామి,పణి తదితరులు పాలుగోన్నారు.

## మార్చి-2025 యందు జరుపబడు యస్.యస్.సి. పరీక్షలకు రెగ్యులర్ మరియు ఫెయిల్ అయిన విద్యార్థులు తత్కాల్ స్కీమ్ ద్వారా ఫీజు చెల్లించుటకు గడువు ప్రకటించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు



తెలంగాణ పత్రిక జనవరి 16 మెదక్ జిల్లా ప్రతినిధి ఎస్ఎస్సి పరీక్ష ఫీజు చెల్లించే విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారి రాధా కిషన్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రధానోపాధ్యాయు లకు ఫీజు చెల్లించుటకు అఖరు తేదీ 1000/ అపరాధరుసుము తో విద్యార్థులు ప్రధానోపాధ్యాయు లకు ఫీజు చెల్లించుటకు ఆఖరి తేదీ 22.01.2025,ప్రధానోపాధ్యాయులు. Cyber Treasury ద్వారా ఫీజ జమచేయుటకు ఆఖరు తేదీ 23.01.2025 ,ప్రధానోపాధ్యాయులు కార్యాలయములో సమర్పించుటకు ఆఖరు తేదీ24.01.2025 తేదీలుగా ప్రకటించడం జరిగిందన్నారుఆన్ లైన్ లో విద్యార్థుల వివరములు అప్ లోడ్ చేయుటకు చివరి తేది 23.01.2025 ఉన్నందున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు

## కులమతాలకతీతంగా జరిపే పండుగ సంక్రాంతి

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల.

### బుధవారం రాత్రి కొత్వాల ఇంటి వద్ద సంక్రాంతి వేడుకలు.



కొత్తగూడెం ఆర్సి జనవరి16 (తెలంగాణ పత్రిక )పాత పాల్వం చలోని. రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు. ఇంటి వద్ద పాల్వంచ ప్రజలు సంక్రాంతి సంబురాలు జరిపారు. భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా బుధవారం అర్థరాత్రి కొత్వాల.ఇంటి వద్ద కనుమ వేడుకలు.నిర్వహించారు. స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చారు.ముస్లిం మైనారిటీ నాయకులు ఎండి మస్తాన్ ఖురేషి. ఆధ్వర్యంలో కొత్వాల. ను శాలువా, పులా దండలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి, మత సామరస్యాన్ని చాటారు. ఈ సందర్భంగా. కొత్వాల. మాట్లాడుతూ మైనారిటీ నాయకులు మతాలకతీతంగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, వేడుకల్లో పాల్గొనడం మత సామరస్యాన్ని చాటుతుందన్నారు. సంక్రాంతి పండుగ ప్రజలందరినీ భోగభాగ్యాలతో, కొత్త వెలుగులు నింపాలని లికొత్వాల.అన్నారు. ఈ కార్యక్రమాల్లో ముస్లిం మైనారిటీ నాయకులు ఎండి అఖిమ్ ఖురేషి, నాయక్ ఖురేషి, ఎండి అబ్దుల్ నబీ, ఎండి సాజిత్, కుక్కలా రవి, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు బారిన పడకుండా

# యువత అప్రమత్తంగా ఉండాలి

### గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 16, (తెలంగాణ పత్రిక):మత్తు భారిన పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా పేర్కొన్నారు. మత్తు పదార్థాల వినియోగం ద్వారా నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో ఉందని ఈ ప్రమాదం బారిన పడకుండా యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గజ్వేల్ పోలీస్ స్టేషన్లో సిఐ సైదా ఆధ్వర్యంలో గురువారం యువకులకు గంజాయి, యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దన సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని కోరి ప్రమాదాలను తెచ్చుకోవద్దని సూచించారు. రోడ్డుపై వాహనాలను నడిపే సమయంలో వాహనదారులు వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు.

## వాహనం నడిపే ప్రతి వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలి -గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 16, (తెలంగాణ పత్రిక):వాహనం నడిపే ప్రతి వాహనదారులు రోడ్డు నిబంధనలు కచ్చితంగా పాటించాలని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి సిబ్బందితో కలిసి గజ్వేల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వాహనదారులకు, ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రోడ్డు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనంకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళితోపాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## త్రిబుల్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరం:గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 16, (తెలంగాణ పత్రిక):త్రిబుల్ డ్రైవింగ్ మైనర్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని, వాహనదారుల తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వద్దని, కోరి ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా గురువారం గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, సిబ్బందితో కలిసి గౌరారం పారిశ్రామిక వాడలో యువకులకు, పరిశ్రమలో పనిచేసే కార్మికులకు, ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనంకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ తప్పకుండా తమ వద్ద కలిగి ఉండాలని సూచించారు ఎస్సై కరుణాకర్ రెడ్డితో పాటు గౌరారం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ప్రశాంతత



యాచారం జనవరి 16 (తెలంగాణ పత్రిక):–ఉరుకులు,పరుగుల ప్రస్తుత సమాజంలో క్రీడలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని,ప్రతి ఒక్కరూ క్రీడా స్పూర్తిని పెంపొందించుకోవాలని సీనియర్ క్రీడాకారులు జెనిగే శ్రీశైలం,బండి సర్దార్ అన్నారు.యాచారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి క్రికెట్ క్రీడోత్సవాలు గురువారంతో విజయవంతంగా ముగిశాయి.హోరాహోరీగా సాగిన టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో బెంగాల్ టైగర్స్ జట్టు,రైజింగ్ స్టార్స్ జట్లు పాల్గొనగా బెంగాల్ టైగర్స్ జట్టు రైజింగ్ స్టార్స్ జట్టుపై సునాసాయంగా విజయం సాధించింది.విజేతలకు నగదుతో పాటుగా ట్రోఫీ అందించారు. టోర్నమెంట్ ప్రథమ బహుమతి జెనిగే శ్రీశైలం రూ.15 వేలు,ద్వితీయ బహుమతి గ్రామ పోలీస్ ఆర్గనైజర్ టీమ్ రూ.10 వేలు ,తృతీయ బహుమతి బండి సర్దార్ రూ.5 వేలు అందించారు.తృతీయ బహుమతి ఛాంపియన్స్ జట్టుకు వరించింది.ఈ సందర్భంగా జెనిగే శ్రీశైలం,బండి సర్దార్ మాట్లాడుతూ నిత్య వివిధ పని ఒత్తిడికి గురవుతున్న తరుణంలో కొంత సమయం క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఆరోగ్యపరంగా ఎంతో దృఢంగా ఉంటామని అన్నారు.ఇలాంటి క్రీడా పోటీలలోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలిపారు.క్రీడలలో గెలుపోటములు సహజమని,ప్రతి ఒక్కరూ క్రీడా స్పూర్తితో పోటీలలో పాల్గొనాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో జే.రమేష్,కే.కృష్ణ,శ్రీనివాస్, వెంకటేష్,శ్రావణ్,మహేందర్,జే. యాదగిరి,గోరటి సత్యనారాయణ, నాగరాజు,గౌర శ్రీనివాస్,మొర్రి పాండు తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి డిప్యూటీ తహసీల్దార్ గా స్వరూపరాణి

చిగురుమామిడి,జనవరి16(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి డిప్యూటీ తహసీల్దార్ గా తాడ స్వరూప రాణి గురువారం బాధ్యతలు చేపట్టారు.కరీంనగర్ కలెక్టరేట్ లో భూసేకరణ విభాగం(ఎస్డీసీ)లో డిప్యూటీతహసిల్దారుగా విధులు నిర్వర్తించిన స్వరూప రాణి ఇటీవల జరిగిన బదిలీల్లో చిగురుమామిడికి బదిలీపై వచ్చినట్లు తహసీల్దార్ ముద్దసాని రమేష్ తెలిపారు.తన పరిధిలో ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలు సహకరించాలని వారు కోరారు.డిప్యూటీ తాసిల్దార్ గా బదిలీపై వచ్చిన స్వరూప రాణికి కార్యాలయం ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు.



## అంత్యక్రియలకు మంతన్ గౌరెల్లి మాజీ ఎంపీటీసీ జ్యోతి అరవింద్ నాయక్ ఆర్థిక సహాయం





యాచారం జనవరి 16 (తెలంగాణ పత్రిక):-యాచారం మండలం మంతన్ గౌరెల్లి గ్రామానికి చెందిన పగడాల బుగ్గయ్య అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ జ్యోతి అరవింద్ నాయక్ మంతన్ గౌరెల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కడారి యాదయ్య ఆధ్వర్యంలో పార్థివ దేహానికి పూలమాలలు వేసి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరారు.అనంతరం వారి యొక్క అంత్యక్రియల కోసం 5000/- రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ వార్డు నెంబర్లు,తరసింగ్,పూజ రమేష్,నక్క సత్య,నందు,లింగ,పటాన్ అఖిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే షురూ

# అర్హులెవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దు

- విడతల వారీగా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుంది -రామాయంపేట మున్సిపాలిటీ,కట్ర్యాల గ్రామం లో సర్వే తీరును పరిశీలిస్తున్న మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



తెలంగాణ పత్రిక జనవరి 16 మెదక్ జిల్లా ప్రతినిధి : జిల్లా వ్యాప్తంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక నాలుగు ప్రతిష్ఠాత్మక పథకాల అమలుకు సర్వే ప్రారంభం అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం మెదక్ జిల్లా రామాయంపేటలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు రామాయంపేట మండలం కాట్రయల గ్రామంలో, మున్సిపాలిటీ పరిధిలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రతా కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లకు విచారణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సర్వే తీరును పరిశీలిస్తూ, ఇంట్లో సభ్యులతో మాట్లాడారు. ఇంట్లో ఎంత మంది ఉంటారు? ఏం జీవనం సాగిస్తారు? పొలం ఉందా? ఎన్ని ఎకరాలు ఉంది వంటి తదితర వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే దిశగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. లబ్ధిదారుల ముసాయిదా జాబితా తయారీకి నిరుపేదల గుర్తింపుకు సర్వే ప్రక్రియలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాల అమలుకు జిల్లాలో సర్వే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా పర్యవేక్షణకు అన్ని మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించగా, విచారణా బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వివరాలను సేకరిస్తున్నాయని ఆయన వివరించారు. సర్వే నిర్వహణ ద్వారా పథకాల అమలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. సర్వే నిర్వహణకు ప్రజల సహకారం అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవడం ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన స్పష్టం చేశారు. సర్వే తీరును పరిశీలించిన కలెక్టర్ అభినందించారు. రైతు భరోసాకు సాగులో ఉన్న భూముల వివరాలు నమోదుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా సర్వేలో పాల్గొంటున్నారని తెలిపారు. వ్యవసాయానికి అనువుగా లేని భూములు అనగా నాలాలు, కన్వర్షన్ అయిన భూములు, రియల్ ఎస్టేట్ భూములు, మైనింగ్ చేస్తున్న భూములు, ప్రభుత్వం ప్రాజెక్టులు కొరకు తీసుకున్న భూములు తదితర వివరాలను ఎలాంటి పొరపాటుకు తావులేకుండా పకడ్బందీగా నమోదులు చేస్తున్నట్లు తెలిపారు. సర్వేలో ఏమైనా సమస్య వస్తుందా వస్తే కారణాలను వ్రాయాలని సూచించారు. 16 నుండి 20వ తేది వరకు సర్వే



జరుగుతుందని, 21 నుండి 24వ తేది వరకు గ్రామసభలు నిర్వహించి అర్హుల జాబితాను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం సర్వే, గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. మొదటి విడతలో నిరుపేదలకు ప్రాధాన్యం ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. కాకపోతే విడతల వారీగా లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. అర్హులెవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు. అయోమయానికి గురికాకుండా తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా పారదర్శకంగా.. అత్యంత జాగ్రత్తగా నిర్దేశిత గడువు లోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట రామాయంపేట ప్రత్యేక అధికారి ఇరిగేషన్ ఈ ఈ శ్రీనివాస్, రామాయంపేట తాసిల్దార్ రజని, , మండల అభివృద్ధి అధికారి , ఆయా మండలాల, గ్రామాల, ఎంపీఓలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్ లు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు మంత్రి పదవి దక్కేనా!

# సుదర్శన్ రెడ్డి, మదన్ మోహన్ రావుల మధ్య తీవ్ర పోటీ

నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి జనవరి16 సంక్రాంతి పండగ తర్వాత చేపట్టనున్న క్యాబినెట్ విస్తరణలో నిజామాబాద్ ఉ మ్మడి జిల్లాకు మంత్రి పదవి దక్కను%శీ%దా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్న మంత్రివర్గ విస్తరణ పై ఆశావాహులు ఎప్పుడు ఎప్పుడా అని నిరీక్షిస్తున్న పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుండి మంత్రి పదవి కోసం విశ్వ ప్రయత్నాలు సాగిస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలోని బోధన్ శాసనసభ్యులు, మాజీ మంత్రి పార్టీ సీనియర్ నాయకులు పి. సుదర్శన్ రెడ్డి మంత్రి పదవి రేసులో ముందు వరుసలో ఉన్నారు. సుదర్శన్ రెడ్డి తో పాటు కామారెడ్డి జిల్లాకు చెందిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు మంత్రి పదవి కోసం ఢిల్లీ స్థాయిలో ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే ఉమ్మడి జిల్లా మంత్రి పదవి పై సర్వత్ర ఉ త్కంఠ నెలకొంది. ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు తమకున్న పరిచయాలతో హైకమాండ్ వద్ద బేరాసారాలు సాగిస్తున్నట్లు సమాచారం. సంక్రాంతి తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ప్రచారంతో వీరు తమ ప్రయత్నాలు మరింత ముమ్మరం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన తర్వాత మంత్రివర్గ విస్తరణ చేపట్టనున్నట్లు ప్రచారం పార్టీలో మొదలైంది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమయంలో జరిగిన మంత్రివర్గ విస్తరణలో ఉమ్మడి నిజాంబాద్ జిల్లాకు ఏలాంటి ప్రాతినిధ్యం కల్పించలేదు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు హైదరాబాద్, ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాలకు మంత్రివర్గంలో చోటు దక్కలేదు. ప్రస్తుత మంత్రివర్గ విస్తరణలో మొత్తం ఆరుగురికి మంత్రి పదవి అవకాశం కల్పించనున్నారు. వీరిలో నిజామాబాద్ ఉ మ్మడి జిల్లా నుండి పోటీ పడుతున్న ఇద్దరిలో ఎవరికి దక్కుతుందో నన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులు సుదర్శన్ రెడ్డికి ఉన్నట్లు తెలుస్తుంది. అయితే నిజామాబాద్ జిల్లా నుండి టీ పీ సీ సీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ పార్టీలో కీలక పదవిలో కొనసాగుతున్న విషయం తెలిసిందే. దీంతో నిజామాబాద్ జిల్లాకు మంత్రి పదవి వచ్చే అవకాశాలు తక్కువేనన్న ప్రచారం జరిగింది. పార్టీలో జరిగిన ఈ ప్రచారంతో కామారెడ్డి జిల్లాకు చెందిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు క్యాబినెట్ లో బెర్త్ ఖాయమన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అయితే పట్టు వదలని విక్రమార్కుడిలా బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి తనదైన శైలిలో ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇటీవల నిజామాబాద్ జిల్లాలోని డిచ్ పల్లి ప్రాంతంలో జరిగిన పార్టీ పార్లమెంటరీ స్థాయి సమీక్ష సమావేశంలో టీ పీ సీ సీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రి పదవి పై స్పష్టంగా వెల్లడించారు. ఈ పార్లమెంటరీ



సమీక్ష సమావేశంలోనే నిజామాబాద్ జిల్లాకు త్వరలోనే మంత్రి పదవి వస్తుందని స్పష్టంగా తేల్చి చెప్పారు. మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలతో నిజామాబాద్ జిల్లాకు మంత్రి పదవి వస్తుందన్న భరోసా కాంగ్రెస్ పార్టీలో ఏర్పడింది. అయితే ఉమ్మడి నిజామా బాద్ జిల్లాకా లేక కేవలం నిజామాబాద్ జిల్లా కేనా మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేయలేదు. దీంతో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాను పరిగణలోకి తీసుకొని కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి నుండి శాసనసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న మదన్ మోహన్ రావు కే మంత్రివర్గంలో ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు పార్టీలో చర్చ జరుగుతుంది. అదే స్థాయిలో సుదర్శన్ రెడ్డి సైతం మంత్రి పదవి కోసం పట్టుబడుతున్నట్లు సమాచారం.

## క్రికెట్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించిన అడ్వకేట్ గణేష్



తెలంగాణ పత్రిక జనవరి 16 మెదక్ జిల్లా ప్రతినిధి సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని టి. మందాపూర్ లో గ్రామంలోభీమరి గణేష్ అడ్వకేట్ గారి ఆధ్వర్యంలో క్రికెట్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందిభీమరి గణేష్అడ్వకేట్ ఆధ్వర్యంలో క్రికెట్ వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది. అడ్వకేట్ గణేష్ . క్రికెట్ విన్నర్ భగవాన్ . ఎలందర్, రన్నర్ గా సాదా రాజు టీం గెలుపొందారు. వాలీబాల్ వి న్నర్ టీంగా భరత్ రన్నర్ గా అంగడి రాజు టీం గెలుపొం దారు గెలు పొందిన వారికి అడ్వకేట్ గణేష్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## తొమ్మిది రేకుల క్రికెట్ ప్రీమియర్ లీగ్-2,విజేతలకు

# బహుమతులు అందజేసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో తొమ్మిది రేకుల క్రికెట్ ప్రీమి యర్ లీగ్-2 ఫైనల్ మ్యాచ్ ఘనంగా ముగిసింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి , విజేతలకు బహుమతులు అందజేసి, అందరి శ్రద్ధను ఆకర్షించారు. ఏమిగోస్ టీమ్ విజేతగా నిలవగా, లగన్ టీమ్ రన్నర్గా నిలిచింది.ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శారీరక ఆరోగ్యం మెరుగుపరచడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని వివరించారు. క్రికెట్ వంటి క్రీడలు యువతను ప్రోత్సహించి, గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగటానికి మార్గం సుగమం చేస్తాయని అభిప్రాయపడ్డారు. యువత క్రీడల ద్వారా తమ ప్రతిభను నిరూపించుకోవడమే కాకుండా, మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే మార్గంలో సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు.మాజీ జడ్పీటీసీనర్సింగ్ రావు,తొమ్మిది రేకుల మాజీ సర్పంచ్ సావిత్రి బాల్ రాజు గౌడ్,ఎంపిటీసీ యాదయ్య, కాకునూరు ఎంపిటీసీ కోటేశ్వర్ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ ఆంజనేయులు, పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,ఉపసర్పంచ్ రాంరెడ్డి,బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు: శేఖర్ పంతులు, నాగిళ్ల వెంకట్,యూత్



ప్రెసిడెంట్,పురుషోత్తం గౌడ్,బిఆర్ఎస్ నాయకులు..ప్రేమ్ గౌడ్, కిశోర్, మల్లేష్, బాలయ్య, రాములు, ఆంజనేయులు, యాదగిరి, రాజు, నరేందర్ రెడ్డి, శివకుమార్,ఈ టోర్నమెంట్ గ్రామీణ యువతలో క్రీడలపై ఆసక్తి పెంచడమే కాకుండా, వారి ప్రతిభను వెలుగులోకి తెచ్చింది. ఇలాంటి క్రీడా కార్యక్రమాలు మరింతమంది యువతను ప్రోత్సహించేలా చేస్తాయని అభిప్రాయపడ్డారు."ఇష్టంతో ఆడండి, కష్టపడండి, విజయం మీదే" అనే స్ఫూర్తితో, ఈ క్రీడా వేడుక విజయవంతంగా ముగిసింది.

## రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడితోనే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు..





నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 16:రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడితోనే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు" నిజామాబాద్ జిల్లా లో రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడితోనే జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు సాధ్యమైందని,ఇందులో నిజమాబాద్ ఎంపీ అర్వింద్ కృషి ఏమీ లేదని రూరల్ ఎమ్మెల్యే.డాక్టర్.ఆర్.భూపతిరెడ్డి స్పష్టం చేశారు.జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల అనేక సార్లు పసుపు బోర్డు విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాడన్నారు.ప్రధాని మోడీకి,కేంద్ర మంత్రులకు లేఖ ద్వారా విన్నవించారని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తే కనీసం తమకు సమాచారం ఇవ్వడం లేదన్నారు. కనీసం పసుపు రైతులకు కూడా సమాచారం ఇవ్వలేదని పేర్కొన్నారు.స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా ఆగమేఘాలపై వర్చువల్ గా ప్రారంభించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఇందులో ఎంపీ అర్వింద్ కృషి ఏమీ లేదన్నారు.2019లో ఎన్నికలకు ముందు తనను గెలిపిస్తే ఐదు రోజుల్లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చారని గుర్తుచేశారు.కానీ ఐదేళ్లు పట్టిందన్నారు.రైతులు పసుపు బోర్డు అడిగితే మధ్యలో స్పైసిస్ బోర్డు రీజినల్ కార్యాలయాన్ని నిజామాబాద్ లో ఏర్పాటు చేశారన్నారు.రైతులు దీనిపై ఎంపీని ప్రశ్నిస్తే పసుపు బోర్డు కంటే స్పైసిస్ బోర్డు చాలా పెద్దదని,రైతులు ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని మభ్యపెట్టారన్నారు.స్పైసిస్ బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి మూడేళ్లయినా ఎటువంటి పురోగతి లేదని పేర్కొన్నారు. కేవలం కార్యాలయం ముందు బోర్డు పెట్టి చేతులు దులుపుకున్నారన్నారు. ప్రస్తుతం తమ ఒత్తిడితోనే కేంద్రం ముందుకు వచ్చి నేషనల్ టర్మరిక్ బోర్డును ఏర్పాటు చేసిందని చెప్పారు. ప్రధానంగా రైతులను భాగస్వాములను చేసి బోర్డు నడిపించాలని పేర్కొన్నారు. సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్.ముప్ప. గంగారెడ్డి,ఐసీడీఎంఎస్ ఛైర్మన్ తారా చంద్, నాయకులు.శేఖర్ గౌడ్,బాగారెడ్డి,మునిపల్లి సాయరెడ్డి.పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధిగా కాత తిరుపతి నియామకం

- ఫిబ్రవరి 7న జరిగే వెయ్యి గొంతులు- లక్ష డప్పులను విజయవంతం చేయాలని పిలుపు...

- గ్రామాల వారిగా ఇంచార్జ్ లను నియమించిన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల బాబు..



చిగురుమామిడి,జనవరి16:(తెలంగాణ పత్రిక):ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే వెయ్యి గొంతుకలు,లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్న లక్ష్యంతో గ్రామాల వారిగా ఇన్చార్జిలను నియమించినట్లు ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ కాతా మల్లయ్య,మండల అధ్యక్షుడు దొబ్బల బాబు తెలిపారు.

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధిగా రామంచ గ్రామానికి చెందిన కాత తిరుపతి నియమించినట్లు మండల ఇంచార్జ్ కాత మల్లయ్య,మండల అధ్యక్షులు దొబ్బల బాబు తెలిపారు.తన నియామకానికి సహకరించిన మండల ఇన్చార్జి కాత మల్లయ్యకు,మండల అధ్యక్షుడు దొబ్బల బాబుకు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంచల నవీన్ కు,ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు నాయకులకు కాత తిరుపతి ధన్యవాదాలు తెలిపారు.కాత తిరుపతి మాట్లాడుతూ 30సంవత్సరాల సుదీర్ఘ దండోరా ఉద్యమ ప్రస్థానంలో వెయ్యి గొంతులు లక్ష డబ్బులు మహాసభ చాలా ప్రత్యేకమైనదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి విద్య వేతలు మేధావులు రాజకీయ పార్టీలకు అతీతంగా మద్దతు తెలిపి విజయవంతం చేయాలని తిరుపతి కోరారు.ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా జిల్లా అధ్యక్షులు చంచల నవీన్, జిల్లా కార్యదర్శి ఎడెల్లి సంపత్, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు మట్టెల లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు జిలల్లేల రమేష్, మండల ఉపాధ్యక్షులు బోయిని శ్రీనివాస్,సీనియర్ నాయకులు ఆది మల్లయ్య,దొబ్బల కుమార్, పైసా చంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సి ఎం రిలీఫ్ చెక్ అందజేత

మఠంపల్లి, జనవరి 16,(తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర మంత్రి , కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 56,000/- మంజూరు చేయించడం జరిగినది.మఠంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్యా మంజీ నాయక్ చేతులు మీదుగా సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం జామ్లా తండ గ్రామపంచాయతీ కు చెందిన బానోతు భోజ్యా నాయక్ కి 56,000/- సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగినది. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్ టి సెల్ మాజీ అధ్యక్షుడు నవీన్ నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు కరీం, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మాలోతు భీముడు నాయక్, మాజీ సర్పంచ్ రామారావు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రామ్,నాయక్ సోపావట్ సుమన్ నాయక్, సిరి హాస్పిటల్ మేనేజ్మెంట్ బానోతు నాగు నాయక్, చెన్నై పాలెం మాజీ ఉప సర్పంచ్ బాలకృష్ణ, నాగు నాయక్, ఉప సర్పంచ్ నాగు నాయక్, పాల్గొన్నారు.



## ప్రభుత్వం గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తుంది



పాలకుర్తి జనవరి 16 ( తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలం నారబోయిన గూడెం గ్రామ శివారు నలిగాని తండా లో నిర్వహించిన గ్రామీణ కబడ్డీ క్రీడోత్సవాల్లో భాగంగా గురువారం రోజు పరిచయం కార్యక్రమంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ మరియు నారబోయిన గూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కుడు ప్రభాకర్,రాజిరెడ్డి, సోమేష్, ప్రవీణ్,వెంకన్న,యాకన్న, యాకూబ్ , తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది పరిషత్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 6.న్యాయవాది పరిషత్ 2025 సంవత్సర క్యాలెండర్ను జిల్లా కోర్టు లో కామారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్. వి. ఆర్. ఆర్ వర ప్రసాద్ చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.ఇందులో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి క్యాలెండర్ ను ఆవిష్కరించి తన చేతుల మీదుగా న్యాయవాదులకు క్యాలెండర్లను అందించారు. ఈ కార్యక్రమం లో న్యాయవాది పరిషత్ జిల్లా అధ్యక్షులు బి. దామోదర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సంతోష్ శర్మ, ఉపాధ్యక్షుడు సందీప్ రెడ్డి, కార్యదర్శి భార్గవ్ చంద్ర భూపాల్,కోశాధికారి గంగరాజు, న్యాయవాదులు భూషణ్ రెడ్డి, భూపాల్, సతీష్, యాదగిరి, వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



మల్లాపూర్:జనవరి 16 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల మరణించిన వ్యక్తుల కుటుంబాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు పరామర్శించారు మండల కేంద్రమైన మల్లాపూర్ లోని మాట్ల గంగాధర్ తండ్రి ఏనుగు నరసయ్య ఏనుగు కొండయ్యల తండ్రి, ముత్యంపేట గ్రామానికి చెందిన వాకిటి భూమారెడ్డి తండ్రివాకిటి నర్సయ్య చింతలపల్లి ముత్తన్న, సాతారం గ్రామానికి చెందిన పాటుకూరి మోహన్ రెడ్డి తల్లి పాటుకూరి చిన్నమ్మలు ఇటీవల మరణించగా ఈరోజు మృతుల స్వగృహాలలో ఆయ కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూండ్ర శ్రీనివాసరెడ్డి సి డి సి మాజీ చైర్మన్ కంది బుచ్చిరెడ్డి వాకిటి భూమారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతడుపుల నరసయ్య మరిపెల్లి మల్లయ్య చెక్కపల్లి కిషన్గౌడ్ కొప్పెర చిన్న హనుమంతు పాటకూరు బాపురెడ్డి తదితరులు ఉన్నారు

## యన్ఆర్జిఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం



మఠంపల్లి, జనవరి 16,(తెలంగాణ పత్రిక ) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండల పరిధిలో గల గుండ్లపల్లి గ్రామంలో రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నాలుగు లక్షల రూపాయల యన్ ఆర్ జి ఎస్ గ్రామంలో సి సి రోడ్డు పనులను గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో గురువారం పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి వాహనాలు నడిపే విధంగా అలవాటు చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**







తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16.జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం లింగం పేట్ మండల కేంద్రంలోని ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై సమావేశం నిర్వహించారు. తొలుత మెగా రక్త దాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి రోడ్డు భద్రతా మాసోత్సవాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భడతలపై సమాజంలో ప్రతీ ఒక్కరికీ అవగాహన కలిగి ఉండేలా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వాహనాలు నడిపే ముందు సాధారణ రూల్స్ తెలిసి ఉండాలని, తప్పుడు త్రోవలో వాహనాలను నడుపకూడదని, అలా నడిపే సమయంలో ప్రమాదాలు జరగవచ్చని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడడం చేయకూడదని, వాహనాలు అతివేగంగా నడిపించకూడదని, హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, మత్తు పానీయాలు సేవించి వాహనాలు రదుపరాడని తెలిపారు. ఆపద్రతాభవంతో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగి, కొన్ని సమయాల్లో ప్రాణాపాయం కలుగుతుందని తెలిపారు. లింగం పేట్ లో ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలిపారు. మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చి దిద్దలనీ తెలిపారు. సామాజిక సేవలో భాగంగా దాతలు 200 హెల్మెట్ లు పంపిణీ చేయడం జరుగుతున్నదని, వాటిని తప్పని సరిగా ధరించి వాహనాలు నడుపాలని తెలిపారు. పోలీసు వారి సహకారంతో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటుచేయడం జరిగిందని తెలిపారు. అదనపు ఎస్పీ నరసింహారెడ్డి మాట్లాడుతూ, హెల్మెట్ ధరించి వాహనాలు నడిపే విధంగా అలవాటు చేసుకోవాలని తెలిపారు. అతి వేగం, రాష్ గా వెళ్ళడం వలన ప్రమాదాలు సంభవిస్తాయని తెలిపారు. జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, సగటున దేశంలో 1.70 లక్షల మంది, రాష్ట్రంలో 6000మంది, కామారెడ్డి జిల్లాలో 270 మంది ప్రమాదాల వలన మరణిస్తున్నారని తెలిపారు. అతివేగం ప్రమాదాలకు కారణమని అన్నారు. ప్రతీ వాహన చోదకులు హెల్మెట్ ధరించాలని, షీట్ బెల్ట్ ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్, హెల్మెట్ లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ రాజన్న, అడ్వకేట్ మొయిన్ అహ్మద్ ఖాద్రి, డిఎస్పీ, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షులుగా మోహన్ రెడ్డి కొనసాగుతారా..!?


**- అంబటి బాలేష్ గౌడ్ కు అవకాశం లభిస్తుందా..!?**

**- కుడిక్యాల రాములు ప్రయత్నం ఫలిస్తుందా..!?**

**- ఎంపీ రఘునందనరావు మద్దతు ఎవరికి ఇస్తారు.!?**







గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 16, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షులుగా ప్రస్తుత అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డిని కొనసాగిస్తారా లేదా అనే చర్చ సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా బీజేపీ శ్రేణుల్లో విస్తృతంగా వినిపిస్తోంది. సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుని ఎంపిక కోసం అధిష్టానం జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులు, బీజేపీ అనుబంధ శాఖల నేతలు, జిల్లా నాయకుల అభిప్రాయాన్ని సేకరిస్తుంది. బీజేపీ అధిష్టానం నియమించిన కమిటీ జిల్లాలోని వివిధ మండలాలలోని బీజేపీ శ్రేణులను సంప్రదించి సిద్దిపేట జిల్లాలోని వివిధ మండలాలకు ఇటీవల అధ్యక్షులను నియమించింది. కొన్ని మండలాల ఎంపికను హోల్డ్ లో పెట్టింది. హోల్డ్ లో ఉన్న మండలాలకు గతంలో కొనసాగిన అధ్యక్షులే అడ్ హక్ కమిటీ అధ్యక్షులుగా కొనసాగుతారు. ప్రస్తుత అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డి పదవీకాలం మార్చ్ నెలతో పూర్తి కానున్నట్లు తెలుస్తోంది. మార్చ్ నెల పూర్తి కావడానికి మరో రెండున్నర నెలలు సమయం ఉన్నందున గంగాడి మోహన్ రెడ్డిని తిరిగి జిల్లా అధ్యక్షులుగా కొనసాగించాలని బీజేపీ శ్రేణులు కొందరు అధిష్టానానికి సూచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### అంబటి బాలేష్ గౌడ్ కు అవకాశం లభిస్తుందా..!?

సిద్దిపేట ప్రస్తుత బీజేపీ జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డిని మార్చాల్సిన పరిస్థితి అనివార్యం అయితే దుబ్బాక నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్ పేరును జిల్లా బీజేపీ నేతలు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, బీజేపీ అనుబంధ సంఘాల నేతలు కొందరు సూచిస్తున్నట్లు తెలుస్తోంది. తన సీనియారిటీని, సిన్సియారిటీని పరిగణలోకి తీసుకొని ప్రస్తుత అధ్యక్షుడిని మార్చే పరిస్థితి అనివార్యమైతే తనకు అవకాశం కల్పించాలని అంబటి బాలేష్ గౌడ్ అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఆ దిశగా అధిష్టానం నేతలతో నేరుగా సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిసింది. ఇప్పటివరకు సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షులుగా సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన నేతలను ఎంపిక చేశారని, గంగాడి మోహన్ రెడ్డిని మారిస్తే బీజేపీ జిల్లా అధ్యక్షులుగా ఈ సారి దుబ్బాక నియోజకవర్గంకు ప్రాధాన్యం కల్పించి తనను ఎంపిక చేయాలని అంబటి బాలేష్ గౌడ్ అధిష్టానం వద్ద విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిసింది.

### కొడిక్యాల రాములు ప్రయత్నం ఫలిస్తుందా..!?

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కొడిక్యాల రాములు ప్రస్తుత జిల్లా అధ్యక్షులు గంగాడి మోహన్ రెడ్డిని మారిస్తే తనకు అవకాశం ఇవ్వాలని అధిష్టానానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఆ దిశగా రాములు వివిధ మండలాల అధ్యక్షులను నేరుగా, ఫోన్ ద్వారా సంప్రదింపులు జరిపి జిల్లా అధ్యక్షులుగా తన పేరును అధిష్టానానికి సూచించాలని కోరుతున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో బీసీ నేతగా పేరు ఉన్న కొడిక్యాల రాములు బీజేపీని నియోజకవర్గంలో బలోపేతం చేసేందుకు తనకు జిల్లా అధ్యక్షులుగా అవకాశం కల్పించాలని కోరుతూ తన వంతు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు.

### ఎంపీ రఘునందనరావు మద్దతు ఎవరికి ఇస్తారు..!?

మెదక్ ఎంపీ మాధవనేని రఘునందనరావు ఎంపీగా గెలుపొందడంలో అసెంబ్లీ ఎన్నికలలో వచ్చిన మెజారిటీని పరిశీలించి చూస్తే పార్లమెంట్ ఎన్నికల వరకు సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాలలో బీజేపీ ఓట్ల శాతాన్ని పెంచుకొంది. పెరిగిన ఓట్ల శాతం రఘునందనరావు ఎంపీగా గెలుపొందడంలో కీలక పాత్రను పోషించింది. అసెంబ్లీ ఎన్నికలలో రఘునందనరావు ఓటమి చవిచూసి, పార్లమెంటు సభ్యులుగా గెలుపొందడంతో సిద్దిపేట జిల్లాలోని బీజేపీ శ్రేణులలో నూతన ఉత్సాహం నింపింది. వాటన్నిటినీ పరిగణలోకి తీసుకొని ఎంపీ రఘునందనరావు తీసుకునే నిర్ణయం సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుని ఎంపికలో కీలకంగా మారింది. ఈ క్రమంలో ఎంపీ రఘునందనరావు రాష్ట్ర అధిష్టానం ఆదేశాలను, జిల్లా బీజేపీ శ్రేణుల సూచనలను, జిల్లాలో బీజేపీని బలోపేతం చేసే శక్తి సామర్థ్యాలు ఉన్న నేతను ఎంపిక చేయడంపై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. బీజేపీకి అంకితభావంతో పనిచేస్తున్న తననే అధ్యక్షునిగా కొనసాగిస్తారని గంగాడి మోహన్ రెడ్డి ధీమాగా ఉన్నట్లు తెలుస్తోంది. బీజేపీకి నమ్మిన బంటుగా పనిచేస్తూ, బీసీ నేతగా పార్టీలో, ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్న, ఎంపీ రఘునందనరావుకు అత్యంత సన్నిహితంగా ఉన్న తనను అధిష్టానం ఖచ్చితంగా అధ్యక్ష పదవికి ఎంపిక చేస్తుందనే నమ్మకంతో దుబ్బాక నియోజకవర్గం సీనియర్ నాయకులు అంబటి బాలేష్ గౌడ్ ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. కాగా సిద్దిపేట జిల్లా బీజేపీ అధ్యక్షుని ఎంపికలో ఎంపీ నిర్ణయం కీలకం కానుందని సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, హుస్నాబాద్, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల పార్టీ శ్రేణులు విస్తృతంగా చర్చించుకుంటున్నారు. ఒక వైపు ప్రస్తుత అధ్యక్షులు గంగారెడ్డి మోహన్ రెడ్డిని కొనసాగించే అవకాశం లేకపోలేదని, మోహన్ రెడ్డిని మార్చాల్సిన పరిస్థితి గనక ఉంటే ఎంపీ రఘు నందన రావు దుబ్బాక నియోజకవర్గంకు చెందిన అంబటి బాలేష్ గౌడ్ వైపు మొగ్గుచూపే అవకాశం ఉందనే వాదన మరోవైపు నుంచి వినిపిస్తోంది. గజ్వేల్ లో పార్టీ బలోపేతం కోసం దృష్టి సారించే అవకాశం ఉన్నందున నియోజకవర్గానికి చెందిన కుడిక్యాల రాములు వైపు కూడా ఎంపీ రఘునందనరావు మొగ్గు చూపొచ్చు అనే వాదన కూడా వినిపిస్తోంది. నేడో రేపో అధ్యక్షుని ఎంపికపై కీలక ప్రకటన రానున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలలో పాల్గొని కాంస్య పతకం సాధించిన పేద వర్గానికి చెందిన బిడ్డ...

**- క్రిష్ణ కిషోర్ కు,యం సి పి ఐ (యు )పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం..**





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 16,(తెలంగాణ పత్రిక)జనవరి 10/11/12 తేదీలలో పుదుచ్చేరి, పాండిచ్చేరి లో జరిగిన జాతీయ సౌత్ జోన్ బాక్సింగ్ చాంపియన్షిప్ లో అండర్ 14, తెలంగాణ రాష్ట్రము తరపున పాల్గొని కాంస్య పతకం సాధించిన మియాపూర్ కు చెందిన దస్తగిరి, కవిత దంపతుల కుమారుడు క్రిష్ణ కిషోర్,పొన్నకంటి కి, యం సిపిఐ (యు )పార్టీ ఆధ్వర్యంలో తాండ్ర రామచంద్ర భవన్ యం ఎ నగర్ లో ప్రజా సంఘాల నాయకులు కలిసి ఘనంగా సన్మానం చేసి,మా సహాయం ఎప్పుడు ఉంటుంది,ఇలాంటి మరెన్నో పతకాలు సాధించి ఉన్నంత స్థాయికి ఎదగాలని, అంటూ అభినందించారు,ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వెనుకబడిన సామాజిక వర్గానికి చెందిన జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలో పాల్గొని కాంస్య పతకం సాధించిన క్రిష్ణ కిషోర్ లాంటి అట్టడుగు వర్గాల ఆణిముత్యాలను ప్రభుత్వం ఆర్థిక పరమైన వెసులుబాటును కల్పించాలని ప్రభుత్వం అట్టడుగు వర్గాల పిల్లలను దృష్టిలో పెట్టుకొని మెరుగైన శిక్షణ ఇచ్చి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో ఎ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి,యం సీపీఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్,కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్,ఎ ఐ ఎఫ్ డి డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు అంగడి పుష్ప, ఎ ఐ సి టీ యు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్ర దానయ్య, ఆకుల రమేష్, శివాని,ఎ ఐ ఎఫ్ డి వై నాయకులు ,యం డి సుల్తానా బేగం,విద్యార్థి సంఘం నాయకులు శ్రీకాంత్, అరుణ్,రాజేంద్ర,వంశి, తదితరులు పాల్గొన్నారు..

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

## -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామ్ చందర్

చెన్నూర్/జనవరి 16(తెలంగాణ పత్రిక):రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుపేదలతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రామచందర్ అన్నారు గురువారం మండలంలోని ఆదిలిపేట గ్రామానికి చెందిన దుర్కి కత్తెరసాల కు మంజూరైన 40 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును బాదితునికి అందజేసి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి కృషి చేస్తూనే నిరుపేదల వైద్య సహాయానికి సహాయ సహకారాలు అందిస్తుందని దీనిలో భాగంగా మండలంలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స పొందిన వారికి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు.ఈ కార్యక్ర మంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గందె రాంచందర్ మాజీ సర్పంచులు నర్సింగోజు తిరుపతి, గోదారి రాజేష్, సీనియర్ నాయకులు కొట్రంగి



పున్నం,నాయకులు ఆకుల అంజి, పెంచాల రాజలింగు, ఆకుల చందు, ఎనగందుల మల్లేష్, హనుమండ్ల అంజి, లు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో జైపాల్ రెడ్డి 83వ జయంతి వేడుక..

పాలకుర్తి జనవరి 16(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ కేంద్ర మంత్రి, అత్యుత్తమ పార్లమెంటరీ అవార్డు గ్రహీత జైపాల్ రెడ్డి 83వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యం వహించారు.జైపాల్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి పూలమాలలు వేసి ఆయన సేవల నుస్మరించు కున్నారు..ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జైపాల్ రెడ్డి ప్రజాసేవా తత్పరత, పార్లమెంటరీ నైపుణ్యాన్ని ప్రశంసించారు.నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి జైపాల్ రెడ్డి ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.జైపాల్ రెడ్డిజీవితం నుండి నేర్చుకోవాల్సిన విలువలు, ప్రజల సంక్షేమం కోసం ఆయన



తీసుకున్న కీలక నిర్ణయాలను వివరించారు.ఈ వేడుకలో మండల నాయకులు, యువజన సంఘాలు, మహిళా ప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

# పైప్‌లైన్‌కు పగిలి త్రాగునీరు వృధా...

కొడిమ్యాల జనవరి 16. తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు ముందు ప్రధాన రహదారి పక్కన గ్రామంలో సరఫరా చేసే మంచినీటి మెయిన్ పైప్ లైన్ పగిలి నీరు వృధాపోతూ రహదారి మధ్యలో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు ఎదురుకొంటున్నారు. రహదారిపై వాహనాలు అటు ఇటు వెళ్తుంటే నీరు ప్రజలపై పడుతున్నాయి నీటిని చూస్తూ ఉన్నవారే తప్పా దాన్ని వృధాపోకుండా ఆపేవారు లేకుండా పోయారు.ఇంతగా నీరు వృధాపోతున్నా సంబంధిత ఏ అధికారి మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు వెంటనే స్పందించి పైప్‌లైన్‌ను సరిచేయాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.



# కలెక్టర్‌ను కలిసిన జిల్లా సంక్షేమ శాఖ అధికారి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 16 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా సంక్షేమ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జి.లక్ష్మీకాంత్ రెడ్డిఅనంతరం కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. లక్ష్మీకాంత్ రెడ్డి హన్మకొండ జిల్లాలోని జిల్లా సంక్షేమ శాఖలో సూపరింటెండెంట్ గా పనిచేసి పదోన్నతి మీద సిద్దిపేట జిల్లాకు విచ్చేశారు. ఇదివరకు డీడబ్ల్యూవో (పూర్తి అదనపు బాధ్యతల)గా విధులు నిర్వహించిన శారదా సిద్దిపేట సిడిపిఓగా తన స్వీయ బాధ్యతలు చేపట్టారు.



# సాగుకు యోగ్యంగా లేని భూములను పరిశీలించాలి





## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సా%హ%గ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16.సాగుకు యోగ్యంగా లేని భూములను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం తాడ్వాయి మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 107 లోని భూములను అధికారులతో కలిసి పరిశీలించారు. సాగుకు యోగ్యంగా లేని భూముల వివరాలకై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి వివరాలు సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించిన మేరకు అధికారులు క్షేత్ర స్థాయిలోని భూములను పరిశీలించడం జరుగుతున్నదని తెలిపారు. గత రికార్డుల ఆధారంగా వ్యవసాయానికి అనువుగా లేని భూముల వివరాలు ఈ నెల 20 లోగా పరిశీలన బృందాలు పరిశీలిస్తారని తెలిపారు. ఆయా క్షేత్ర స్థాయిలో పరిశీలన బృందాల పనితీరును మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓ లు పర్యవేక్షణ చేస్తారని తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ రంగనాథ్ రావు, తహసీల్దార్ రహీముద్దీన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల దొంగల అరెస్ట్ రిమాండ్...



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16. కామారెడ్డి జిల్లాతో పాటు నిజామాబాద్ జిల్లాలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి సుమారు 4 లక్షల విలువ గల వస్తువులను స్వాదీన పరుచుకునట్టు కామారెడ్డి ఎ ఎస్పీ చైతన్య తెలిపారు. గురువారం కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో ఎ ఎస్పీ చైతన్య మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైతన్య రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ కాలనీలోని ఐదు గుళ్ళల్లో, సాయి బాబా ఆలయంలో, భిక్కనూర్ లోని ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడ్డ నిందితులు నిమ్మలవోయిన సురేష్, రుద్రబోయిన గణేష్, గాజుల శ్రీధర్ లను అరెస్ట్ చేసినట్టు తెలిపారు. వీరు కామారెడ్డి, దేవునిపల్లి, భిక్కనూర్, రామారెడ్డి, ఎడపల్లి పోలీస్ స్టేషన్ లో పరిధిలో జరిగిన 11 దొంగతనాలు చేసినట్టు తెలిపారు. వారి వద్ద నుండి 4 లక్షల విలువ గల మూడు గ్రాముల బంగారు ఆభరణాలు, వెండి ఆభరణాలు, మూడు ద్విచక్ర వాహనాలను, ఒక ఆటో, రెండు మైక్ సెట్ లను, ఒక మొబైల్ ఫోన్ ను స్వాదీనం చేసుకుని నిందితులను న్యాయస్థానం ముందు హాజరు పరచడం జరుగుతుందని ఎ ఎస్పీ చైతన్య తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సై లు పాల్గొన్నారు.

# కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రాంతీయ రవాణా కమిటీ మెంబర్...

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16. ప్రాంతీయ రవాణా అథారిటీ మెంబర్ గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నియమించబడిన ఎజాజ్ ఖాన్ కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ని గురువారం మర్యాద పూర్వకంగా కలిసి ప్రభుత్వ ఉత్తర్వును అందజేశారు. ఈ కార్యక్రమములో జిల్లా రవాణా అధికారి కే. శ్రీనివాస్ రెడ్డి తో పాటు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా గడువులోగా లబ్ధిదారులు ఎంపిక పూర్తి చేయాలి

## - రెవెన్యూ అదనపు కలెక్టర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 16ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా నిర్దేశించిన గడువులోగా లబ్ధిదారులు ఎంపిక పూర్తి చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.గురువారం రోజు బీబీనగర్ మండలంలోని వెరిఫికేషన్ టీం లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా, రేషన్ కార్డుల సర్వే తీరును పర్యవేక్షించి పలు సూచనలు చేశారు.సర్వే ప్రక్రియలో అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని,ప్రభుత్వ నిబంధన తప్పనిసరిగా అనుసరించాలని సూచించారు.రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు దారిద్ర రేఖకు దిగువన ఉన్న నిరుపేద లను గుర్తించాలని, భూములు ఆదాయం వంటి వివరాలు తప్పులు లేకుండా ఫారంలో నమోదు చేయాలని ఆదేశించారు.రైతు భరోసా కింద వ్యవసాయ యోగ్యమైన భూములకు పంట పెట్టుబడి సాయం కింద భూభారతి(ధరణి )పోర్టర్ లో నమోదైన వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని అన్నారు.గ్రామపంచాయతీ మున్సిపాలిటీ రెవెన్యూ రికార్డులో క్రోడీకరించిన వాటితో పాటు గ్రామాల మ్యాప్ లను పరిశీలించాలన్నారు.యోగ్యం కాని భూముల జాబితాను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా అత్యంత జాగ్రత్తగా పర్యవేక్షణ జరపాలన్నారు.ఈ కార్యక్రమంలో యంపిడి ఓ లు,మండల తహసీల్దార్, మండల ప్రత్యేక అధికారులు, అగ్రికల్చర్ అధికారులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నూతనంగా మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీలు త్వరలో వేస్తాం...

## - డివిజన్ ప్రెసిడెంట్ నగేష్ నాయక్.

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, జనవరి 16, (తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ పార్టీ కమిటీలు రద్దు అయిన కారణంగా నూతనంగా పార్టీ కమిటీ లు వేసే పనిలో నిమగ్నం అయ్యింది,కాంగ్రెస్ పార్టీ పటిష్టతకి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పని చేసి



క్రియాశీలక పాత్ర పోషించే వారిని మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ సభ్యులుగా నియామకం చేస్తామని మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డి. నగేష్ నాయక్ పత్రికముఖంగా తెలియజేశారు, రాబోయే బల్దియా ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ క్యాడర్ సమన్వయం తో పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియ జేశారు..

# సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 16, తెలంగాణ పత్రిక రాజేంద్రనగర్ శాసనసభ సభ్యులు ప్రకాష్ గౌడ్ ఆంధ్రప్రదేశ్లో సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పశ్చిమ గోదావరి జిల్లా లోని భీమవరంలో ఏడుకొండలు రాజు, ముదునూరి రమేష్ నిర్వహించగా పందెంకోళ్ల సంక్రాంతి సంబరాలకి ముఖ్యఅతిథిగ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. నిర్వాహకులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను శాలువాలు కప్పి మెమొంటో ఇచ్చి సత్కరించారు ప్రకాష్ గౌడ్ తమ దగ్గరికి వచ్చి సంక్రాంతి పండగ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని నిర్వహకులు తెలిపారు.



# వేతనం చెల్లించలేదని ఆర్పీల ధర్నా...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 16సర్వేలు చేస్తేనే జీతాలిస్తామని అధికారులు తమను వేధిస్తున్నారని మెప్మా ఆర్పీలు నిరసన వ్యక్తం చేశారు. నగరంలోని నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట గురువారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా నాయకురాలు స్వర్ణలత మాట్లాడుతూ.. సమాఖ్యల ఆధ్వర్యంలో ప్రతి కార్యక్రమంలో తాము పాల్గొంటున్నామని.. అయినప్పటికీ సర్వేలు చేయాలని తమను వేధిస్తున్నారన్నారు. సమగ్ర కుటుంబ సర్వే చేయలేదనే సాకుతో తమకు జీతాలివ్వట్లేదన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలో ఆరోగ్య తదితర కారణాలతో 29 మంది సర్వే విధులు నిర్వహించలేదన్నారు. అయితే ఇందులో 15 మందికి వేతనం వేశారని, మిగతా వారికి వేయలేదన్నారు. వెంటనే మిగతా వారికి కూడా వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో మంజులత, స్వప్న, స్వర్ణలత, రాధికా తదితరులు పాల్గొన్నారు

# 14వ జాతీయ సబ్ - -జూనియర్ మరియు జూనియర్ డ్రాప్ రో బాల్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్లు విజయ ప్రభంజనాలు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 16బీహార్ రాష్ట్రంలోని పాట్నా లోని మౌంట్ లిటరా జి పాఠశాల యందు ఈ నెల 04-01-2025 నుండి 08-01-2025 వరకు జరిగిన 14వ జాతీయ స్థాయి సబ్ - జూనియర్ మరియు జూనియర్ డ్రాప్ రో బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో తెలంగాణ రాష్ట్ర జట్లు విజయ ప్రభంజనాలు సృష్టించాయి.జాతీయస్థాయి డ్రాప్ రో బాల్ పోటీలలో విజేతలుగా నిలిచిన తెలంగాణ రాష్ట్ర జట్ల బాలికల విభాగం,జూనియర్ బాలికల - సింగిల్ విభాగంలో , ఆయుషి ,సెమీ ఫైనల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు %జం% ఒడిస్సా రాష్ట్ర జట్లు హోరా హోరీగా పోరాడి, తెలంగాణ రాష్ట్ర జట్టు, మూడవ స్థానం రజత పతకం కైవసం చేసుకుంది. సబ్ - జూనియర్ బాలికల సింగిల్ - విభాగంలో ప్రసన్న, ఫైనల్లో తెలంగాణ రాష్ట్రం జట్టు %జం% మహారాష్ట్ర జట్లు హోరా - హోరీగా పోరాడి మంచి ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రం జట్టు మొదటి స్థానం, బంగారు పతాకాన్ని కైవసం చేసుకుంది.సబ్ - జూనియర్ బాలికల - మిక్స్ - డబుల్స్ విభాగంలో చాణుక్య,శ్రీహిత్, వర్షిక, పూజ సెమీ ఫైనల్ లో తెలంగాణ రాష్ట్రం వైస్ మధ్యప్రదేశ్ రాష్ట్రం జట్లు తల పడగా తెలంగాణ రాష్ట్రం మూడవ స్థానం రజత పతకం సాధించింది.సబ్ - జూనియర్ బాలికల-త్రిబుల్స్ విభాగంలో పుష్ప పునర్వి,వర్షిని, అమృత,ప్రణవి,అనూష సింగ్,సిన్నదాలు సెమీ ఫైనల్లో తెలంగాణ రాష్ట్ర జట్టు %జం% బీహార్ రాష్ట్ర జట్లు, తలపడ గా తెలంగాణ రాష్ట్ర జట్టు మూడో స్థానం రజత పతాకాన్ని సాధించింది.సబ్ - జూనియర్ బాలుర- సింగిల్ విభాగంలో సాత్విక్ తెలంగాణ రాష్ట్ర జట్టు %జం% ఉత్తరప్రదేశ్ రాష్ట్ర జట్లు తలపడ గా తెలంగాణ రాష్ట్ర జట్టు మూడువ స్థానం, రజత పతాకాన్ని సాధించింది.సబ్ - జూనియర్ బాలుర చాలెంజర్ ఈవెంట్ విభాగంలో రిత్విక్, ప్రభాస్, శ్రీతన్






లు తెలంగాణ రాష్ట్ర జట్టు %జం% హర్యానా జట్లు,హోరా హోరీగా పోరాడి,తెలంగాణ రాష్ట్ర జట్టు బంగారు పతాకాన్ని కైవసం చేసుకుంది.అలాగే బాలికల విభాగంలో ఓరల్ ఛాంపియన్ షిప్ మొదటి స్థాన%శీ% గెలిచింది.గెలుపొందిన తెలంగాణ రాష్ట్ర జట్టు క్రీడాకారులకు తెలంగాణ రాష్ట్ర డ్రాప్ రో బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం.డి.రహమత్ , తెలంగాణ రాష్ట్ర డ్రాప్ రో బాల్ టెక్నికల్ కార్యదర్శి .ఎం.డి.అక్బర్ బాబా క్రీడాకారులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఎం.డి.రహమత్ మాట్లాడుతూ...క్రీడాకారులను ప్రభుత్వాలు ఆర్థికంగా ప్రోత్సహిస్తే మరింత ఉత్సాహంగా పాల్గొని,విజయాలను సాధించి, జిల్లా - రాష్ట్ర స్థాయిలలో మంచి పేరు ప్రఖ్యాతలు తేగలరు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ సురేందర్, రవి శంకర్, జిల్లా టెక్నికల్ కార్యదర్శి అనుష, మరియు కోచ్ లు బి. నవీన్, ఏ. అరుణ్, తరుణ్,సుధాకర్, గౌరీ శంకర్, శ్రీను,శ్రీకాంత్ లు తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ వయసు పెంపు అశాస్త్రీయం...



**- వెనక్కి తీసుకొని,బెనిఫిట్స్ చెల్లించాలి..**
**- టిపిటిఎఫ్-శ్రీనివాస్**

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 16: ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు పెంచాలనే ప్రభుత్వ ఆలోచన అశాస్త్రీయమైనదని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి సంగ శ్రీనివాస్ విమర్శించారు.శ్రీరామ్ ప్రవీణ్ అధ్యక్షతన ఆలేరులో గురువారం జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ..వయస్సు పెంపు నిర్ణయంతో నిరుద్యోగులకు తీవ్ర నష్ట దయకమన్నారు.ఈ నిర్ణయం గత ప్రభుత్వ తప్పిదాలను కొనసాగించడమేనని,ఫైనల్ పేమెంట్స్ తదితర బెనిఫిట్స్ చెల్లించలేకనే పెంపు నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.2004 నుంచి బెనిఫిట్స్ చెల్లించకపోవడం దారుణమ న్నారు.పెంపు నిర్ణయం వెనక్కి తీసుకొని వెంటనే బెనిఫిట్స్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిక్షపతి రవి తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 16, తెలంగాణ పత్రిక రాజేంద్రనగర్ శాసనసభ సభ్యులు ప్రకాష్ గౌడ్ ఆంధ్రప్రదేశ్లో సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం పశ్చిమ గోదావరి జిల్లా లోని భీమవరంలో ఏడుకొండలు రాజు, ముదునూరి రమేష్ నిర్వహించగా పందెంకోళ్ల సంక్రాంతి సంబరాలకి ముఖ్యఅతిథిగ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. నిర్వాహకులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను శాలువాలు కప్పి మెమొంటో ఇచ్చి సత్కరించారు ప్రకాష్ గౌడ్ తమ దగ్గరికి వచ్చి సంక్రాంతి పండగ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని నిర్వహకులు తెలిపారు.

## వార్డులను పరిశీలించిన కొత్త ఇంచార్జ్ సూపరిటెండెంట్...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 16 జి జి హెచ్ లో ఇంచార్జ్ సూపరి%శీ%టెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన రెండు రోజులకే వార్డులను పరిశీలించారు. ఆస్పత్రి నూతన ఇంచార్జ్ సూపరి %శీ%టెండెంట్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ గురువారం ఆస్పత్రిలోని అన్ని విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందిస్తామని ఈ సందర్భంగా శ్రీనివాస్ తెలిపారు. అనంతరం అనాధ వృద్ధులకు అందించాల్సిన చికిత్సలయాన్ని అయన పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు ఏలాంటి సమస్యలకు, ఇబ్బందులకు గురికాకుండా చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు.

## తెలంగాణ వైఖానస క్రికెట్ ప్రీమియం లీగ్ మ్యాచ్లు ప్రారంభం

మఠంపల్లి, జనవరి16,తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో ఎన్సీఎల్ స్కూల్ గ్రౌండ్స నందు జరుగుతున్న క్రికెట్ ప్రీమియం లీగ్ మ్యాచ్లు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ మ్యాచ్లను తోమాటి శ్రీనివాసాచార్యులు,తూమాటి కృష్ణమాచార్యులు,అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, తోమాటి రామాచార్యులు, బొౖరా వాసుదేవాచార్యులు, మోహన్ కృష్ణ ప్రారంభించారు.మొదటి మ్యాచ్ గౌతమస్,భృగు వారియర్స్ తలపడగా గౌతమస్ విజయం సాధించింది, రెండవ మ్యాచ్ హంటర్స్, ద్వారకా వారియర్స్ తలపడగా ద్వారకా వారియర్స్ విజయం సాధించింది,మూడో మ్యాచ్ వి కనసరైజర్స్, బృగు వారియర్స్ స్థలపడగా వికనస వారియర్స్ విజయం సాధించింది.

# లబ్ధిదారుల జాబితాల రూపకల్పనకై క్షేత్రస్థాయి పరిశీలన. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు...

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి16గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ఈ నెల 26 నుండి అమలులోకి తెస్తున్నరైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. బుధవారం ఆయన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్లు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల జిల్లా అధికారులతో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా చూడాలన్నారు. లబ్ధిదారుల జాబితాను రూపొందించడంలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ నెల 16 నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి జాబితాను రూపొందించాలని ఆదేశించారు. ఈ నెల 21 నుండి చేపట్టనున్న గ్రామ సభలలో ఆ జాబితాను ప్రవేశపెట్టి, ఆమోదం పొందిన మీదట అర్హుల జాబితాను కలెక్టర్ కార్యాలయంలో అందించాలని సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద అర్హులైన కుటుంబానికి సంవత్సరానికి 12 వేల రూపాయలు, మొదటి విడతగా 6 వేల రూపాయలు అందించడం జరుగుతుందని, భూమిలేని నిరుపేదలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులపాటు పని దినాలు ఉన్న వారి వివరాలతో అర్హుల జాబితా రూపొందించాలని, ఉపాధి హామీ కూలీల ఆధార్ కార్డును అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు.



రైతు భరోసా పథకానికి అర్హులైన వారి జాబితా తయారు చేయాలని, ఎట్టి పరిస్థితులలో సాగుకు యోగ్యం కానీ భూములు, గుట్టలు, నివాసాలు కలిగిన ఇతర భూములు, వెంచర్లు, భూ సేకరణ కింద తీసుకున్న సాగునీటి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు, రైల్వే లైన్, రహదారుల కోసం తీసుకున్న భూముల వివరాలు జాబితాలో ఉండకూడదని తెలిపారు. సాగుకు యోగ్యంగా ఉండే భూముల వివరాలతో జాబితా తయారు చేయాలని, వ్యవసాయ అధికారులు రూపొందించిన జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని తెలిపారు. రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుదారుల పూర్తి వివరాలను నమోదు చేయాలని, గ్రామీణ ప్రాంతాలలో నివసించే వారి వార్షిక ఆదాయం లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాలలో నివసించే వారికి 2 లక్షల రూపాయలకు మించి ఉండకూడదని తెలిపారు. రేషన్ కార్డులలో పేర్ల తొలగింపులు, కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉంటుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ జిల్లాలో దాదాపుగా పూర్తయ్యిందని, అర్హులైన వారి జాబితా రూపకాలపనకై క్షేత్రస్థాయిలో మరోమారు సమగ్ర పరిశీలన జరపాలని, వార్డు సభలు, గ్రామ సభల ద్వారా అర్హులైన వారి జాబితా రూపొందించి మండల పరిషత్ అభివృద్ధి అధికారుల లాగిన్ ద్వారా కలెక్టర్ లాగిన్ కు పంపించాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనకు పంచాయతీ కార్యదర్శులు, మండల వ్యవసాయ విస్తరణాధికారులు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు, రెవెన్యూ సిబ్బందితో కూడిన బృందాలు పరిశీలన ప్రక్రియ నిర్వహిస్తారని తెలిపారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా, ఆయా సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూరేలా పూర్తి పారదృకత, నిబద్ధతతో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. టెలీ కాన్ఫరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పేపర్ బాయ్స్ కష్టాలు తీరేది ఎప్పుడు....

**- ఇప్పుడైనా ప్రభుత్వం ఆదుకుంటుందా**
**- మౌలాలీలో ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్లు, పేపర్ బాయ్లు రెండో మహాసభలు**
**- హాజరైన మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి**
**- పేపర్ బాయ్ టు డిఎస్పి మధనం గంగాధర్**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్ల రెండవ మహాసభ సమావేశానికి హాజరైన రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యవర్గం అధ్యక్షులు ఏల్లే రాజేంద్రప్రసాద్ ,డిస్ట్రిబ్యూటర్లు, పేపర్ బాయ్ల సమస్యల పరి ష్కారానికి కృషి చేస్తానని మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మౌలాలీలోని ఓ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్ అసోసియేషన్ రెండో మహాసభలు బుధవారం జరిగాయి. ముఖ్యఅతిథిగా శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్లు, పేపర్ బాయ్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధ్యక్షుడు వనమాల సత్యంమాట్లాడుతూ.. దిన పత్రిక రంగంలో పనిచేస్తున్న తమకు 80 శాతం సబ్సిడితో ఈ చార్జింగ్, మోటర్ సైకిళ్లను ఇవ్వా లన్నారు. ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి డిస్ట్రిబ్యూటర్లు, పేపర్ బాయ్స్ కుటుంబా లను ఆదుకోవాలన్నారు. పత్రికల లోడింగ్, పంపిణీ కోసం రైతు బజార్ల మాదిరిగా ప్రత్యేక షెడ్లను నిర్మించాలని ప్రధాన కార్యదర్శి రాం ప్రసాదావు కోరారు. రూ.10 లక్షల ఆరోగ్య బీమా, రూ.20 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ రంగంలో పనిచేస్తున్న వారందరూ పేదవారేనన్నారు. కార్మికశాఖ నుంచి తమకు గుర్తింపు కార్డులు మంజూరు చేసి ఆసరా పథకంలో ప్రత్యేక కేటగిరిగా చేర్చి పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం అధ్యక్షులు ఏల్లే రాజేంద్రప్రసాద్. ప్రధాన కార్యదర్శి పోచంపల్లి రాజు.



కోశాధికారి బొద్దుల బాలకృష్ణ .సంయుక్త కార్యదర్శి గూడెల్లి నాగభూషణం .గౌరవ సలహాదారులు బైరి దేవదాస్. కార్యవర్గ సభ్యులు రాగుల వేణుగోపాల్ .వెంగళ శ్రీకాంత్. పిస్క సాయికుమార్ .చిట్యాల శ్రీహరి .తడుక బాలకిషన్ .తడక చంద్రశేఖర్. తదితరులు పాల్గొన్నారు

# ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక...

ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, జనవరి 16గౌరవ అధ్యక్షులుగా కాసు శ్రీనివాసరాజు, ఎదురు గట్ల ముత్తయ్య అధ్యక్షులుగా గౌరీ శంకర్ ఉపాధ్యక్షులుగా ఒగ్గు బాలరాజు యాదవ్ కందుకూరి రవి ప్రధాన కార్యదర్శిగా శ్యామంతుల అనిల్ కార్యదర్శులుగా రామోజీ శేఖర్, కట్టెల బాబు సంయుక్త కార్యదర్శులుగా శ్రీ రామోజీ ప్రవీణ్, కులేర్ కిషోర్ కోశాధికారిగా మహమ్మద్ లతీఫ్ ముఖ్య సలహాదారుడిగా బండారి బాల్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎల్లారెడ్డిపేట మండలంలోని వివిధ పత్రికలపాత్రికేయులు అందరు కలసినూతన ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. గత కొంతకాలంగా ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ ఎన్నికలు జరగకుండా ఉన్నందున గురువారం స్థానిక సాయి మణికంఠ ఫంక్షన్ హాలులో వర్కింగ్ జర్నలిస్టులు సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గౌరీ శంకర్ మాట్లాడుతూ నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటు కావడం సంతోషకరమని, అధ్యక్షునిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మొత్తం కార్యవర్గాన్ని ఎన్నుకున్నందుకు జర్నలిస్టుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యత కొరకు ప్రతి వర్కింగ్ జర్నలిస్టు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ పరంగా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా స్థానిక నాయకులకు నాయకులు , అధికారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డిపేట మండల జర్నలిస్టులు అందరు పాల్గొన్నారు.



# వికలాంగులు,వితంతువులకు ప్రాధాన్యత..





## -ప్రలోభ పెడితే 83284 73007 ఫోన్ చేయండి.
## -మోడల్ హౌజ్ శంకుస్థాపనలో ఎమ్మెల్యే..

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 16: ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో వికలాంగులు,వితంతువులకు,ఇంటి స్థలం ఉన్న పేదవారికి ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే డా. భూక్య మురళి నాయక్ అన్నారు.స్థానిక మండల పరిషత్ ఆవరణంలో గురువారం ఇందిరమ్మ ఇల్లు నమోనా ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి పైలాన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి సంవత్సరానికి 3500 చొప్పున వస్తాయన్నారు.పార్టీలకతీతంగా కేటాయింపులు జరుగుతాయన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే రూ.5లక్షల్లో ఇంటి బేస్మెంట్ నిర్మాణం పూర్తికాగానే రూ.1లక్ష, కోడలు కాగానే రూ.1 లక్ష, స్లాబ్ సమయంలో రూ.2లక్షలు,వర్క్ పూర్తి కాగానే మరో రూ.1 లక్ష చెల్లించనున్నట్లు తెలిపారు.రైతు భరోసా,భూమిలేని నిరుపేదల కోసం రూ.12,000 తదితర పథకాలు ఈనెల 26 నుంచి ప్రారంభమ వుతాయన్నారు. ఇప్పటికే ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజా ప్రభుత్వంగా ప్రజల హృదయాలలో నిలుస్తోందన్నారు.ఇందిరమ్మ ఇళ్లలో ఎవరైనా ప్రలోభాలకు పాల్పడితే డయల్ యువర్ ఎమ్మెల్యే 83284 73007 ఫోన్ నెంబర్ కు ఫిర్యాదు చేయండని చెప్పారు.కార్యక్రమంలో తహసిల్దార్ కో నిచింతల రాజు,ఎంపీడీవో బాలరాజు,హౌసింగ్ డిఇ రాజయ్య, ఎం ఏ ఓ యాస్మిన్,ఎంపీ ఓ పద్మ, ఎపిఎం వరదయ్య,ఏఈ లు బి జగదీష్,ఎస్ కే లాల్ సాహెబ్,ఏఎంసీ డైరెక్టర్లు నరేందర్,యాకసాయిలు,భాస్కర్ కాంగ్రెస్ మండల బ్లాక్ జిల్లా నాయకులు ప్రభాకర్ గౌడ్,యాదవ రెడ్డి, సత్యపాల్ రెడ్డి,లక్ష్మారెడ్డి,బాలాజీ,వెంకటేష్,యాలాద్రి,వెంకట్ రెడ్డి, లింగ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్నీ ఫర్ డాగ్ తో ముమ్మర గా పోలీస్ తనిఖీలు....





## -ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్.

ఏటూరునాగారం జనవరి16 తెలంగాణ పత్రిక ప్రతినిధి: గ్రామీణ అటవీ ప్రాంతాలలోనీ ఏటూరు నాగారం కేంద్రంగా గురు వారం ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్, ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, ఆదేశాల మేరకు ఏటూరు నాగారం సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు. ములుగు జిల్లా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం పోలీసుల లక్ష్యంగా ఏటూరు నాగారం మండల కేంద్రంలో గురువారం స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ప్రత్యేక శిక్షణ పొందిన స్నీఫర్ డాగ్ తొ బస్టాండు పరిసర ప్రాంతాలలో ఆర్టీసీ, ప్రైవేటు వాహనాలు,ఆటోలు కార్లు, ప్రతి వాహనం ను క్షుణ్ణంగా పరిశీలించివిస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ. ప్రత్యేక శిక్షణ పొందిన స్నిఫర్ డాగ్ హత్యలు దోపిడీల చిక్కుముడులను విప్పడానికి గంజాయి డ్రగ్స్ ను,పేలుడు పదార్థాలను పసిగట్టి పట్టించడంజరుగుతుందన్నారు . ఇవి మామూలు డాగ్స్ కాదు,పోలీసుల అవసరాలకు తగ్గట్టు వీటినిఉపయోగించడం జరుగుతుందన్నారు. నిత్యం ప్రతిరోజు మండలంలో విస్తృతంగా తనిఖీలుచేపట్టడంజరుగుతుందన్నారు. నిత్యం సిసి కెమెరాల పర్యవేక్షణలో నిఘా ఏర్పాటు చేసి కట్టుదిట్టం చేయడం జరిగిందన్నారు. డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ఎస్పీ ముఖ్య ఉద్దేశమని,డ్రగ్స్ ను నిర్మూలించడం లక్ష్యంగా పోలీసుల ముఖ్య లక్ష్యం అన్నారు. గ్రామీణ ప్రాంత యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ముత్తుకు బానిస అవుతున్న యువతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ గంజాయి లాంటి మత్తు పదార్థాలు నిర్మూలించడంలో భాగస్వాములు కావాలని పోలీసు వారికి సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సివిల్. సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ దేయం...

## -37 వ వార్డులో కౌన్సిలర్ సాకి బాల్ లక్ష్మి ఆనంద్ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 16 (తెలంగాణ పత్రిక): పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రభుత్వం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రేషన్ కార్డుల ప్రక్రియ ప్రారంభం చేయడం జరిగిందని స్థానిక కౌన్సిలర్ సాకి బాల్ లక్ష్మి ఆనంద్ అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసి ఎదురు చూపులకు మాత్రమే పరిమితమై విసిగిపోయి ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే పేద ప్రజల కోసం రేషన్ కార్డు ప్రక్రియ మొదలు పెట్టినందున ఆనందం వ్యక్తం చేస్తు వార్డు ప్రజలు 37 వ వార్డు కౌన్సిలర్ సాకి బాల్ లక్ష్మి ఆనంద్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్న సంకల్పంతో రైతుల పక్షపాతిగా రుణమాఫీ, జాబ్ క్యాలండర్ విడుదల చేసి నిరుద్యోగుల పాలిట వరంగా ఉద్యోగాలను భర్తీ చేస్తూ.., గత ప్రభుత్వ ప్రభుత్వాలకు దీటుగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని సాకి ఆనంద్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో 20 వార్డు కౌన్సిలర్ మహమ్మద్ రియాజుదిన్, కాంగ్రెస్ శ్రేణులు దాసరి నర్సింలు, సాకి శ్రీనివాస్, మల్లేశం, సాకి రఘు, బయ్యారం యాదగిరి, సాకి అశోక్, ఏనుగుల నటరాజ్, తండ నవీన్, బత్తుల పరశురామ్, దాసరి రాజు, మహిళా నేతలు, వార్డు మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం....

## -ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్.



ఏటూరునాగారం జనవరి16 తెలంగాణ పత్రిక ప్రతినిధి:రోడ్డు ప్రమాదాల ను నివారించడంలో ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ అన్నారు.మండల కేంద్రంలో గురువారం బస్టాండ్ ఆవరణలో వాహనదారులకుప్రయాణికులకు జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల భారీ నుండి తమనుతాము రక్షించుకోవాలని సూచించారు. ప్రమాదకరమైన డ్రైవింగ్ ఎవరు కూడా చేయకూడదని. వాహనాలను ఓవర్టేక్ చేయకుండా నిదానమే ప్రధానం.. నిబంధనలు పాటించాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు వాహనదారులు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని సమీక్ష సమావేశం



సిరిసిల్ల, జనవరి 16,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత ఆధ్వర్యంలో గవర్నమెంట్ హాస్పిటల్ ,ప్రైవేట్ హాస్పిటల్ గైనకాలజిస్టులతో సి సెక్షన్ తగ్గించాలని సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని సమీక్ష సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ మొదటి కాన్పు లోనే సాధారణ ప్రసవాలు చేయాలని, సి సెక్షన్ తగ్గించాలని సూచిస్తూ, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారము నిబంధన అనుసరించి ప్రైవేట్ హాస్పిటల్ నిర్వహించాలని, పి సి పి ఎన్ డి టి యాక్టులో రేడియాలజిస్ట్ పేర్లను సర్టిఫికెట్లు పొందుపరచాలని నిబంధన అనుసరించి రికార్డులు అందుబాటులో ఉంచాలని సూచించడం జరిగింది. ఈ సమావేశంలో పిఓఎంహెచ్ ఎన్ డాక్టర్ అంజలి నా ఆల్ఫ్రెడ్ జిజిహెచ్ సూపర్నెంట్ డాక్టర్ లక్ష్మీనారాయణ , డాక్టర్ పెంచలయ్య డి సి హెచ్, డాక్టర్ ఎం సుగుణ గనకలజిస్ట్, డాక్టర్ నైమా , డాక్టర్ శోభారాణి, డాక్టర్ లీల శిరీష, డాక్టర్ ఉమా, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఆదివాసి న్యాయ కళాశాలపై ఉద్యమిస్తాం
# జీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) జనవరి.16ఆదివాసి న్యాయ కళాశాల కోసం ఉద్యమిస్తామని,త్వరలో గొండ్వానా సంక్షేమ పరిషత్ నాయకులు కార్యకర్తలు దండయాత్రకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.గురువారం నాడు వెంకటాపురం ఆర్ ఎం బి గెస్ట్ హౌస్ ఆవరణంలో జి.ఎస్.పి ములుగు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం ప్రతాప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ. 5వ షెడ్యూల్ భూభాగంలోని భద్రాచలం కేంద్రంగా ఆదివాసి న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఒరిస్సా, చతిస్గడ్, భద్రాచలం కేంద్రంగా నాయకళాశాల ఏర్పాటు చేస్తే ఆంధ్రప్రదేశ్,తెలంగాణ ఆదివాసి యువతీ యువకుల ఆదివాసి చట్టాలపై అవగాహన ఉంటుందని ఆయన అన్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారినప్పటికీ ఆదివాసి జీవితాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడ లాగే ఉన్నాయని, ఆదివాసి బ్రతుకులు ఏమాత్రం మారలేదని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని గుర్తు చేశారు. ఆదివాసీల కోసం ఐటిడిఏ ఉన్నప్పటికీ ఆదివాసి విద్య,ఉద్యోగ అవకాశాలు వైపు తీసుకుపోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయన ఆరోపించారు.ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసిలు పడుతున్న సమస్యలు నియోజకవర్గ ఆదివాసీ ఎమ్మెల్యేలకు ఫిర్యాదులు చేసినప్పటికీ వారు చట్టసభలో ప్రస్తావించకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఏజెన్సీ చట్టాలపై ఏమాత్రం గౌరవం ఉన్న 1/70 పేసా చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేసే దిశగా ప్రభుత్వాన్ని ఆదివాసి ఎమ్మెల్యేలు డిమాండ్ చేయాలని కోరారు.అలాగే భద్రాచలం కేంద్రంగా ఆదివాసీ న్యాయ కళాశాల ఏర్పాటుకై అసెంబ్లీలో ప్రస్తావించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆదివాసి సమాజ ఆదివాసీ ఎమ్మెల్యేలను ద్రోహులుగా చూస్తుందని పూనెం సాయి అన్నారు. త్వరలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో న్యాయ కళాశాలకై ఉద్యమిస్తామని త్వరలో తేదీని కూడా ఖరారు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో కారం ఆనంద్,శంకర్ పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

## -గౌరవ అధ్యక్షులుగా కాసు శ్రీనివాసరాజు, ఎదురు గట్ల ముత్తయ్య
## -అధ్యక్షులుగా గౌరీ శంకర్
## -ఉపాధ్యక్షులుగా ఒగ్గు బాలరాజు యాదవ్, కందుకూరి రవి
## -ప్రధాన కార్యదర్శిగా శ్యామంతుల అనిల్
## -కార్యదర్శులుగా రామోజీ శేఖర్, కట్టెల బాబు
## - సంయుక్త కార్యదర్శులుగా శ్రీ రామోజీ ప్రవీణ్, కులేర్ కిషోర్,
## - కోశాధికారిగా మహమ్మద్ లతీఫ్
## - ముఖ్య సలహాదారుడిగా బండారి బాల్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



ఎల్లారెడ్డిపేట, జనవరి 16,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట నూతన ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. గత కొంతకాలంగా ఎల్లారెడ్డిపేట ప్రెస్ క్లబ్ ఎన్నికలు జరగకుండా ఉన్నందున గురువారం స్థానిక సాయి మణికంఠ ఫంక్షన్ హాలులో వర్కింగ్ జర్నలిస్టులు సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గౌరీ శంకర్ మాట్లాడుతూ నూతన ప్రెస్ క్లబ్ ఏర్పాటు కావడం సంతోషకరమని, అధ్యక్షునిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మొత్తం కార్యవర్గాన్ని ఎన్నుకున్నందుకు జర్నలిస్టుల అందరికీ ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యత కొరకు ప్రతి వర్కింగ్ జర్నలిస్టు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ప్రభుత్వ పరంగా జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇచ్చే విధంగా స్థానిక నాయకులకు నాయకులు , అధికారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఎల్లారెడ్డిపేట మండల జర్నలిస్టులు అందరు పాల్గొన్నారు.

# వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలి..!





## -ప్రతిరోజూ సమయపాలన ఖచ్చితంగా పాటించాలి
## -జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

పాలకుర్తి జనవరి 16(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.ప్రభుత్వం వైద్యానికి పెద్ద పీఠ వేసి ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందేలా తగు ఏర్పాట్లు చేసిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.గురువారం, జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఓపీ బ్లాక్ ను పరిశీలించి, ఓపీ సేవలను మరింతగా పెంచాలన్నారు. ఓపీ, తదితర వివరాల రిజిస్టర్లను తనిఖీ చేసి, రిజిస్టర్లను సరైన విధంగా నిర్వహించాలన్నారు. రోగులకు వైద్యులు, నర్సులు, సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. రోగులకు సక్రమంగా టెస్టులు నిర్వహించాలని, చికిత్స, మందులుసమయానుగుణంగా ఇవ్వాలని ఆదేశించారు. వైద్యులు, నర్సులు, సిబ్బంది సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, ఎలాంటి అలసత్వం వహించరాదని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని, ఆరోగ్య కేంద్రంలో సరిపడా అన్ని వసతులు, వైద్య పరికరాలు, ఔషధ నిల్వలు ఉండేలా సరిచూసుకోవా లన్నారు. అదే విధంగా ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్యం గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు వైద్యశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? ఔషధాలు సక్రమంగా అందిస్తున్నారా?అని ఆరా తీశారు.పౌష్టికాహారాన్ని సేవించాలని, మందులు సరిగా వేసుకోవాలని, జబ్బు పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని, వెంటనే ఆసుపత్రికి వచ్చి, సరైన టెస్టులు చేయించుకొని, రోగానికి తగిన చికిత్స తీసుకోవాలని రోగులకు సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మండల అధ్వర్యంలో నర్సాగౌడ్ కి సన్మానం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 16 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మల్లుగారి నర్సగౌడ్ తెలుగు వెలుగు నంది అవార్డు అందుకున్న సందర్భంగా గంభీరావుపేట %వీ=్రూ% మండల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సన్మాన కార్యక్రమంలో %ఎతీజూం% మండల కన్వీనర్ బరుకుటం తిరుపతి. కొ-కన్వీనర్ ఇరిగి సందీప్, గుండెలి కళ్యాణి,నరేశ్ వర్మ, కోతపెల్లి ప్రవీణ్, బాబు,స్వామీ,ప్రశాంత్, స్వామీ, చంద్రం,ప్రవీణ్ లు ఉన్నారు

# మెగా హీరోపై రూ.125 కోట్ల బడ్జెట్..?

సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ రానుం డగా.. హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమాతోరో హిత్ కేపీదర్శకుడిగా పరిచయంఅవుతున్నాడు. రీసెం ట్‌గా ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కాగా.. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఈ క్రమంలోనే ఈ మూవీ బడ్జెట్‌కు సంబంధించి ఒక సాలిడ్ రూమర్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈ సినిమ కోసం హనుమాన్ దర్శకుడు నిరంజన్ రెడ్డి ఏకంగా రూ.125 కోట్ల బడ్జెట్ పెట్టబోతున్నట్లు సమాచారం. అయితే సాయి ధరమ్ తేజ్‌తో రూ.125 కోట్ల బడ్జెట్ ఏంటి అని సినిమా విశ్లేషకులతో పాటు ప్రేక్షకుల షాక్ అవుతున్నారు. ఎందుకంటే సాయి ధరమ్ తేజ్ సినీ కెరీర్ లో ఇప్పటివరకు హయ్యెస్ట్ కలెక్షన్స్ చూసుకుంటే విరుపాక్ష చిత్రం రూ.90 కోట్ల గ్రాస్. అదికూడా సాయి ధరమ్ తేజ్ నటన కంటే దర్శకుడి ప్రతిభ వలన ఆ మూవీకి అన్ని కలెక్షన్లు వచ్చాయి.

# మరోసారి థియేటర్లలో ప్రభాస్ కల్కి 2898 ఏడీ..!



ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం కల్కి 2898 ఏడీ. సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించాడు. ఈ మూవీని వైజయంతీ మూవీస్ తెరకెక్కించింది. ప్రపంచవ్యాప్తంగా జూన్ 27న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ. 1100 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. ఇప్పటికే ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లు రాబట్టిన ఈ చిత్రం త్వరలో జపాన్‌లో కూడా సందడి చేయబోతంది. తాజా సమాచారం ప్రకారం జనవరి 3 2025న జపాన్‌లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కల్కి 2898 ఏడీ రికార్డ్ బ్రేకింగ్ సక్సెస్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి. మరి జపాన్‌లో ఈ సైన్స్ ఫిక్షన్ ప్రాజెక్ట్‌ను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం కల్కి 2898 ఏడీ హిందీ వెర్షన్ నెట్ ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతుండగా.. అమెజాన్ ప్రైమ్ వీడియోలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. లెజెండరీ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర కీలక పాత్రలు పోషించగా.. బెంగాలీ నటుడు శాశ్వత ఛటర్జీ విలన్‌గా నటించాడు.

# విజయ్ దేవరకొండ ప్రైవేట్ ఆల్బమ్ 'సాహిబా' ప్రోమో రిలీజ్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ బాలీవుడ్‌లో ప్రైవేట్ ఆల్బమ్ చేస్తున్న విషయం తెలిసిందే. హీరియే పాటతో క్రేజ్ తెచ్చుకున్న బాలీవుడ్ సెన్సేషనల్ సింగర్ జాస్లీన్ రాయల్ విజయ్‌తో ఈ ఆల్బమ్ చేస్తుంది. 'సాహిబా' అంటూ ఈ ఆల్బమ్ రానుండగా.. ఇందులో విజయ్ సరసన రాధిక మోహన్ నటిస్తుంది. ఇప్పటికే రాధికా-జస్లీన్ రాయల్ కాంబినేషన్‌లో వచ్చిన 'నైజానా' సాంగ్ సూపర్ సెన్సేషనల్ హిట్‌గా నిలిచింది. దీంతో ఈ సాంగ్ ఎలా ఉండబోతుందని ప్రేక్షకుల ఎదురుచూస్తున్నారు. ఈఆల్బమ్‌కి సం బంధించి ఇప్పటికే ఫస్ట్ లుక్‌లు విడుదల చేయగా.. ఆకట్టు కుం టున్నాయి. ఈ సాంగ్‌ను నవంబర్ 15న విడుదల చేయను న్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా 'సాహిబా' ఆల్బమ్ నుంచి ప్రోమోను విడుదల చేసింది. ప్రోమో చూస్తుంటే ఇందులో విజయ్ ఫొటోగ్రాఫర్‌గా కనిపించబోతున్నాడు.




# మహేశ్, రాజమౌళి ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా బ్రిటిష్ భామ..



దర్శక దిగ్గజం ఎస్.ఎస్ రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా రానున్న విషయం తెలిసిందే. %యావీదీ%29 అంటూ వస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎప్పుడు పట్టాలెక్కుతుందా అని అటు బాబు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ తెగ ఎదురుచూస్తున్నారు. హాలీవుడ్ సినిమాను తలపించేలా ఈ సినిమా ఉండబోతుందని రాజమౌళి ఈ సినిమా గురించి ఇప్పటికే హింట్ ఇచ్చా డు. దీంతో మూవీ ఎలా ఉండబోతుందని అందరూ ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. మరోవైపు ఈ సినిమాను రూ.1000 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కించబోతున్నట్లు సమా చారం. ఇప్పటికే సినిమా షూటింగ్ లోకేషన్స్ కోసం రాజమౌళి కెన్యా అంతా తిరిగి వచ్చాడు. అయితే తాజా గా మూవీలో హీరోయిన్‌కి సంబంధించి ఒక వార్త సోష ల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో ఫిమేల్ లీడ్ రోల్‌లో హాలీవుడ్ హీరోయిన్ భారత సంత తికి చెందిన నవోమి స్కాట్ను తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై నవోమితో రాజమౌళి చర్చలు కూడా జరిపాడని వార్తలు వస్తున్నాయి. కాగా దీనిపై జక్కన్న నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మరోవైపు రాజమౌళి కొడుకు కార్తికేయ కూడా ఇప్పటికే నవోమి స్కాట్‌ను ఇన్‌స్టాలో ఫాలో అవుతుండ డంతో ఈ రూమర్స్ నిజం అయ్యేలా కనిపిస్తున్నాయి, ఇక నవోమి స్కాట్ విషయా నికి వస్తే.. ఇంగ్లాడులో పుట్టిన భారత సంత తికి చెందిన మహిళ. నవోమి అమ్మ ఉషా స్కాట్ గుజరాతీ నుంచి ఇంగ్లాండుకు వలస వెళ్లింది. సినిమాల విషయానికి వస్తే.. అల్లాద్దిన్, విజర్డ్స్,ఛార్లీస్ ఎంజెల్స్,స్మైల్ వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది నవోమి.

# ఫౌజి హీరోయిన్ పై ముందే కన్నేశారు కానీ..?

రెబల్ స్టార్ ప్రభాస్ లీడ్ రోల్ లో సీతారామం డైరెక్టర్ హను రాఘవపుడి డైరెక్షన్ లో ఒక సినిమా రాబోతుంది. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మించనున్నారు. సినిమాలో హీరోయిన్ గా కొత్త అమ్మాయి ఇమాన్విని తీసుకున్నారు. సోషల్ మీడియాలో తన డ్యాన్స్ తో క్రేజీ ఫాలోవర్స్ ని ఏర్పరచుకున్న ఇమాన్వి ప్రభాస్ తో లక్కీ ఛాన్స్ అందుకుంది. ఐతే ఇమాన్వి ప్రభాస్ సినిమా ఆఫర్ రావడానికి ముందే టాలీవుడ్ నుంచి మరో ఆఫర్ అనుకున్నారట. బుల్లితెర మీద జబర్దస్త్ కామెడీతో సూపర్ క్రేజ్ తెచ్చుకున్న సుడిగాలి సుధీర్ ఇప్పుడు హీరోగా మారి సినిమాలు చేస్తున్నాడు. సాఫ్ట్ వేర్ సుధీర్ నుంచి సుధీర్ లీడ్ రోల్ లో సినిమాలు వస్తున్నాయి. ఐతే ఈ క్రమంలో సుధీర్ లీడ్ రోల్ లో జి.ఓ.ఏ.టి సినిమా ఒకటి వస్తుంది. సినిమా కొన్నాళ్లుగా సెట్స్ మీద ఉంది. త్వరలో రిలీజ్ కాబోతున్న ఈ సినిమాలో సుధీర్ సరసన దివ్యభారతి హీరోయిన్ గా నటించింది. ఐతే సుధీర్ గోట్ సినిమాలో మొదట హీరోయిన్ గా ఇమాన్విని అనుకున్నారట. సోషల్ మీడియాలో ఆమె డ్యాన్స్ లు చూసి గోట్ సినిమాలో ఆమెను తీసుకోవాలని ట్రై చేశారట.



# ఫైబర్ అధికంగా ఉండే ఆహార పదార్థాలివే..!

ఆహారంలో తగినంత ఫైబర్ తీసుకోవడం ద్వారా జీర్ణక్రియ సాఫీగా సాగడంతో పాటు మలబద్ధకం నివారించవచ్చు. ఫైబర్ అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం గుండె ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఇక ఫైబర్ పుష్కలంగా ఉండే ఆహార పదార్థాల విషయానికి వస్తే ఓట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఓట్స్‌లో ఉండే ఫైబర్ కొలెస్ట్రాల్ లెవెల్స్‌ను నియంత్రించడంతో పాటు బ్లడ్ షుగర్‌ను కంట్రోల్ చేస్తుంది. ఓట్స్ తరచూ తీసుకోవడం ద్వారా హృద్రోగ ముప్పును తగ్గించవచ్చు. ఫైబర్ అధికంగా ఉండే పప్పు ధాన్యాలు క్రమం తప్పకుండా తీసుకోవాలి. పప్పు ధాన్యాలు తింటే ప్రేవుల ఆరోగ్యం మెరుగుపడుతుంది. పప్పు ధాన్యాల్లో ఉండే ఫైబర్ మలబద్ధకాన్ని నివారించి, ఆరోగ్యకర జీర్ణవ్యవస్థకు ఊతమిస్తుంది. చియా గింజల్లో కూడా ఫైబర్ అధికంగా ఉండటంతో వీటిని తీసుకోవడం ద్వారా బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గడంతో పాటు అధిక బరువు సమస్యను అధిగమించవచ్చు. వీటిలో ఉండే ఫైబర్ షుగర్, కొలెస్ట్రాల్ రక్తంలోకి వెళ్లే ప్రక్రియ నిదానమవుతుంది.



ఇది జీవక్రియల ఆరోగ్యాన్ని మెయింటైన్ చేయడంలో కీలకంగా పనిచేస్తుంది. ఇక ఫైబర్ అధికంగా ఉండే ఆహార పదార్థాలను పరిశీలిస్తే.. ఓట్స్ పప్పు ధాన్యాలు చియా సీడ్స్ అవకాడో బెర్రీస్- బ్రకోలిజి క్వినోవా- బాదం స్వీట్ పొటాటో యాపిల్

# సమతులాహారంతో ఆరోగ్యానికి మేలు

ఆహారానికి సంబంధించి మనలో ఎన్నో అపోహలున్నాయి. గుడ్డు తింటే ఆరోగ్యానికి మేలని కొందరు చెబుతుంటే ఎగ్‌తో కొలెస్ట్రాల్ పెరుగుతుందని మరికొందరు చెబుతుంటారు. గుడ్డులో అధిక ప్రొటీన్‌తో ఆరోగ్యానికి మేలని కానీ పరిమితంగా తీసుకుంటే మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. ఆహారంలో మంచీ, చెడు అంటూ ఉండవని ఏమైనా మితంగా, సమతూకంతో సమతులాహారం తీసుకోవాలని న్యూట్రిషనిస్ట్ మామి అగర్వాల్ సూచిస్తున్నారు. ఇన్‌స్టాగ్రాంలో తన లేటస్ట్ వీడియోలో ఆహారానికి సంబంధించిన అపోహలను క్లియర్ చేసే వివరాలను

ఆమె పంచుకున్నారు. ఈవీడియోలో నాలుగు ఆహార పదార్థాల గురించి ఆమె ప్రస్తావించారు. పోషకాలతో కూడిన నెయ్యిని సూపర్ ఫుడ్‌గా చెబుతుంటా రు. అయితే మోతాదు మించితే మంచి ఆహారమైనా చెడుగా మారుతుంది. నెయ్యిని అధికంగా వేడి చేస్తే అనారోగ్యకర పదార్థాలు పేరుకుపోయే ప్రమాదం ఉంది. నెయ్యిని డీప్ ఫ్రై చేయకుండా ఆహారం రుచి కోసం ఓ టేబుల్ స్పూన్ వాడటం మేలని, మితంగా దీన్ని తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుందని మామి అగర్వాల్ చెబుతున్నారు.

ఇక రోజువారీ ఆహారంలో భాగమైన రైస్‌ను పూర్తిగా దూరం పెట్టాల్సిన అవసరం లేదు. బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగకుండా ప్రొటీన్, ఫైబర్‌తో బ్యాలెన్స్ చేసేలా చూసుకోవాలి. రైస్‌ను పరిమితంగా తీసుకుంటే ఆరోగ్యానికి జరిగే హాని ఏమీ లేదని చెప్పారు. ఇక ప్రొబయాటిక్స్, యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉండే పచ్చళ్లను కూడా పరిమిత మోతాదులో తీసుకోవచ్చు. వీటిలో సోడియం



అధికంగా ఉండటంతో మితంగా తినడం మేలని ఆమె సూచిస్తున్నారు. ఇక కొబ్బరి కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుందని, ఇందులో ఉండే ఆరోగ్యకర కొవ్వులు, ఎంసీటీలు మంచివని పేర్కొన్నారు. ఇందులో పోషకాలు అధికంగా ఉన్నా క్యాలరీలు కూడా ఎక్కువే కావడంతో దీన్ని మితంగా తీసుకోవాలి. సమతులాహారంలో భాగంగా కొబ్బరిని పరిమిత మోతాదులో తీసుకుంటే చాలు. ఏఆహారం తీసుకున్నా అన్ని రకాల పోషకాలు ఉండేలా సమతులాహారం తీసుకుంటే ఆరోగ్యానికి మేలు చేస్తుందని చెప్పుకొచ్చారు.

# ఈ డ్రింక్‌తో అసిడిటీకి చెక్



మలబద్ధకం, అసిడిటీ, మూత్రనాళ ఇబ్బందులు, ఇమ్యూనిటీ ఇబ్బందులు వంటివి సహజంగా అన్ని వయసుల వారినీ వేధిస్తుంటాయి. మలబద్ధకం దీర్ఘకాలం కొనసాగితే కడుపుబ్బరం వంటి సమస్యలు తలెత్తి రోజువారీ పనుల్లో సమస్యలు ఎదురవుతుంటాయి. అసిడిటీ తరచూ గుండెలో మంట, అజీర్తి వంటి అనారోగ్యాలకూ దారితీస్తుంది. రోగనిరోధక వ్యవస్థ బలహీనమై పలు ఇన్ఫెక్షన్లు, అస్వస్థతల బారినపడే ముప్పు అధికమవుతుంది. ఇక మందుల వాడకం, విస్తృత చికిత్సల జోలికి వెళ్లకుండానే మన వంటింటిలో లభ్యమయ్యే పదార్థాలతో సులభంగా అసిడిటీ బారినుంచి తప్పించుకోవచ్చని న్యూట్రిషనిస్ట్ పాలక్ నగ్పాల్ చెప్పుకొచ్చారు. రోజూ క్రమం తప్పకుండా సబ్జా గింజలు కలిపిన నీటిని తీసుకుంటే మెరుగైన ఫలితాలు లభిస్తాయని ఇన్‌స్టాగ్రాం రీల్స్‌లో పాలక్ చెప్పుకొచ్చారు. బరువు తగ్గేందుకు, మలబద్ధకం, కడుపుబ్బరం సమస్యలకు చెక్ పెడుతూ ఇమ్యూనిటీ పెరిగేందుకు ఇది దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. టేబుల్ స్పూన్ సబ్జా గింజలను లీటర్ నీటిలోవేసిఅందులో కొద్దిగా నిమ్మరసం,తేనె కలిపి ఆరసాన్ని రోజూ తీసుకుంటే మెరుగైన ఆరోగ్యం సొంతమవుతుందని తెలిపారు.

# సీసీఎల్ ప్రోడక్ట్స్‌కు తగ్గిన లాభాలు

ఇన్‌స్టెంట్ కాఫీ తయారీ సంస్థ అయిన సీసీఎల్ ప్రోడక్ట్స్ గత ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికానికి కన్సాలిడేటెడ్ ఖాతాల ప్రకారం రూ.730కోట్ల ఆదాయాన్ని, రూ.65.22 కోట్ల నికరలాభాన్ని ఆర్జించిం ది. త్రైమాసిక ఈపీఎస్ రూ.4.90గా నమోదైంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో ఆదాయం రూ.522 కోట్లు, నికరలాభం రూ.85.29 కోట్లుగా నమోదయ్యాయి. దీంతో పోలిస్తే ప్రస్తుత నాలుగో త్రైమాసికంలో ఆదాయం పెరిగినప్పటికీ నికరలాభం తగ్గడం గమనార్హం. గత ఆర్థిక సంవత్సరం (2023-24) పూర్తి కాలానికి సీసీఎల్ ప్రోడక్ట్స్ ఆదాయంరూ.2,660 కోట్లు కాగా, దీనిపై రూ.250 కోట్ల నికరలాభం, రూ.18.80ఈపీఎస్ నమోదయ్యాయి.



# వెజిటేరియన్లు అయిన పిల్లలకు ప్రొటీన్ ఎలా? ఎలాంటి ఆహారం పెట్టాలి?

పిల్లల ఎదుగుదలకు ప్రొటీన్ చాలా అవసరం. కానీ శాకాహారులకు సాధారణ ఆహారంలో అది సరిపడినంత దొరకడం కష్టం అంటారు కదా! మరి వెజిటేరియన్లు అయిన పిల్లలు చక్కగా ఎదగాలంటే ఎలాంటి ఆహారం పెట్టాలి. జీడిపప్పు, బాదం లాంటి ఖరీదైనవి కాకుండా మామూలు ఆహారం తినేవాళ్లకు కూడా సరిపోయేలా ఏమైనా పదార్థాలు ఉన్నాయా? తెలుపగలరు. నిర్మాణంలోనూ, దాని పనితీరులోనూ ఇది కీలకపాత్ర పోషిస్తుంది. మన శరీరంలోని సగానికిపైగా ప్రొటీన్ కండరం రూపంలో మిగతాది ఎముక, మజ్జ, చర్మాల్లో ఉంటుంది. 20 దాకా అమైనో యాసిడ్ల సమ్మేళనంగా ఇది తయారైక్కని పౌష్టికాహారం పిల్లల ఎదుగుదలకు అత్యావశ్యకం. అందులోనూ శరీర నిర్మాణానికి ప్రొటీన్ చాలా అవసరం. ప్రతి కణంతే, అందులో 9 ముఖ్యమైన వాటిని మనం ఆహారం ద్వారా తీసుకోవలసిందే. సాధారణంగా మాంసంలో దొరికే ప్రొటీన్‌లో ఇవన్నీ ఉంటాయి. శరీరం దాన్ని బాగా శోషించుకుంటుంది కూడా. కానీ శాకాహారం విషయంలో ఇలా ఉండదు. ఈ పదార్థాల్లో కొన్ని రకాల అమైనో యాసిడ్లు తక్కువగా దొరుకుతాయి. తృణధాన్యాలు, చిరుధాన్యాలు, పప్పుల సమ్మేళనంగా మన ఆహారాన్ని మలచుకుంటే ఇవన్నీ దొరకడం కష్టమేం కాదు. ఇందుకోసం, 3:1 నిష్పత్తిలో ధాన్యాలు, పప్పులు కలిపి తీసుకోవాలి. రోజూ పావు లీటరు పాలు దీనికి జోడించాలి. కందులు, పెసలు, ఉలవలు, మినుములు, బఠాణీలు, శనగలు, బొబ్బర్లు, బీన్స్‌లాంటి చిక్కుడు జాతి గింజల్లో ప్రొటీన్ పుష్కలంగా లభిస్తుంది. అలాగే బాదం, పిస్తా,



జీడిపప్పు, వాల్‌నట్స్, నువ్వులు, గుమ్మడి, అవిసె గింజల్లో కూడా ఇది అధిక మోతాదులో దొరుకుతుంది. విభిన్న రకాలరుచికరమైన వంటల రూపంలో వీటిని ఆహారంలో భాగం చేయడం ద్వారా మనం పిల్లలకు కావలసిన ప్రొటీన్‌ని అందించగలుగుతాం. ఉడికించిన శనగలు, అలసందలు, బొబ్బర్లతో గుగ్గిళ్లు చేసి పెట్టొచ్చు. పెసరట్టు పప్పుల చట్నీ, పెసలు కందులు వేసిన కిచిడీలు,బిసిబేళాబాత్, పచ్చిశనగపప్పు గోధుమపిండితోచేసే పోలెలు కూడా మంచివే.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# నకిలీ మీసేవ వెబ్ సైట్ పట్ల జాగ్రత్త....

**-జిల్లా ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ సమాజి దేవేందర్.**

ఏటూరునాగారం(ములుగు) జనవరి16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా :ప్రభుత్వంకొత్తమీసేవసెంటర్లనుఏర్పాటుచేయబోతుందని, అందుకు మీసేవ వెబ్ సైట్ లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని వస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మి మోసపోవద్దని జిల్లా ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే మీసేవ సెంటర్ నిర్వాహణ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సందేశం పంపుతూ మోసగాళ్లు నకిలీ మీసేవ పోర్టల్ ను కూడా రూపొందించారని తెలిపారు. ఆ పోర్టల్ లో నమోదు చేసుకోవాల్సిందిగా సందేశం పంపుతున్నారని, ఈ విషయమై కేసు నమోదై దర్యాప్తు జరుగుతోందని, నకిలీ వెబ్ సైట్ ను బ్లాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ నకిలీ వెబ్ సైట్ కి ఎలాంటి వ్యక్తిగత సమాచారమూ ఇవ్వవద్దని, డబ్బులు చెల్లింపు చేసి మోసపోవద్దని ఆయన తెలిపారు.

# నీటి వసతి కోసం నూతన బోరు మోటార్ అందజేసిన ఎమ్మెల్యే



భీమారం జనవరి 16(తెలంగాణ పత్రిక):భీమారం మండలం ఖాజీపల్లీ గ్రామం లోని కుర్మవాడ లో నీటి సమస్య ఉందని చెన్నూరు స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తెలుసుకొని కొత్త బోర్ మోటర్ ఇప్పించారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు షడంశెట్టి రమేష్ మాట్లాడుతూ ప్రజలు నీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నారని తెలిసిన ఎమ్మెల్యే ప్రజలు నీటి కోసం పడుతున్న భాదను చూసి వెంటనే బోర్ మోటర్ ఇప్పించారని దాహార్తి తో పడుతున్న కష్టాన్ని చూసి ఎవరు ఇబ్బంది పడకూడదని ఇది ప్రజా ప్రభుత్వం అని ప్రతి సమస్య ను పరిష్కరించి ప్రతి క్షణం అందుబాటులో వుంటాను. అనంతరం కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున గ్రామప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ సందర్శించిన

**-జిల్లా మాత శిశు సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి**



కొడిమ్యాల జనవరి 16. తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను గురువారం రోజు జిల్లా మాత శిశు సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి సందర్శించారు. 24/1/2024 న జాతీయ ఖ్వాలిటీ అస్యూరెన్సు, ఢిల్లీ టీం సందర్శిస్తున్న సందర్భంగా అక్కడి సిబ్బందికి పలు సూచనలు,సలహాలను ఇవ్వడమే కాకుండా క్లినిక్ లో 105 రకముల మందులను ప్రజలకు తప్పనిసరిగా అందుబాటు ఉంచాలని,ల్యాబ్ లో ఏ పరీక్షలు అందుబాటులో ఉన్నవో,ప్రతి రోజు టి హబ్ కు పరీక్షల నిమ్మితం ఎన్ని శాంపిల్ లను పంపిస్తున్నారో వారు గమనించారు. జాతీయ టీం వారికి అన్ని రికార్డులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ నరేష్, పరమేశ్వరి, సిహెచ్ఓ రాజశేఖర్, హెచ్.ఎస్. శ్యామ్, క్వాలిటి మేనేజరు నాగరాజు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్సై ఎల్. శ్రీకాంత్



గంభీరావుపేట మండల రిపోర్టర్ సిరిపురం అంజయ్య ఆధ్వర్యంలోగంభీరావుపేట్ తెలంగాణ పత్రిక జనవరి 16 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం తెలంగాణ పత్రిక రిపోర్టర్ సిరిపురం అంజయ్య ఆధ్వర్యంలో గురువారం రోజున ఎస్సై ఎల్. శ్రీకాంత్ తెలంగాణ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ తెలంగాణ పత్రిక నిజం మా విజన్ అనే నినాదంతో ప్రేక్షకులకు ప్రభుత్వానికి వారిదిగా ప్రతిక్షణం ఒక ముందు అడుగులో చేరవేసే దిశలో ఉండాలని గంభీరావుపేట ఎస్సై ఎల్. శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గంభీరావుపేట్ మండల రిపోర్టర్ సిరిపురం అంజయ్య దిశా రిపోర్టర్ గుడికాడి శ్రీకాంత్ మన వార్త రిపోర్టర్ మిట్టపల్లి రాజుతో పాటు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రైతు వేదికలో వివిధ శాఖల ఆధ్వర్యంలో మండల స్థాయి సమీక్షా సమావేశం

నార్సింగి జనవరి 16 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ షేక్ కరీం అధ్యక్షతన రైతు వేదికలో మండల స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికిపంచాయతీరాజ్,రెవెన్యూ,వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పలు అంశాలపై గ్రామస్థాయి అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సర్వే 20వ తారీకు వరకు రోజు రెండు గ్రామాల చొప్పున నిర్వహించ బడుతుందని అన్నారు. వల్లూరు,శేరీపల్లి గ్రామాలలో అధికారులు టీంలు గా ఏర్పడి సర్వే చేస్తున్నారని అన్నారు. అనంతరం సర్వేలో సేకరించిన వివరాల మొత్తం 21వ తేదీ నుంచి 24వ తేదీ వరకు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి రైతులకు మరియు ప్రజల చేత ఆమోదింప బడినటువంటి లిస్టును ఆన్లైన్లో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్,వ్యవసాయ శాఖ అధికారి యాదగిరి,డిప్యూటీ తహశీల్దార్ అనుష రెడ్డి,పంచాయితి కార్యదర్శిలు,వ్యవసాయ విస్తీర్ణ అధికారునిలు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వైఖానస క్రికెట్ ప్రీమియం లీగ్ మ్యాచ్లు ప్రారంభం



మఠంపల్లి, జనవరి16,తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో ఎన్సీఎల్ స్కూల్ గ్రౌండ్స్ నందు జరుగుతున్న క్రికెట్ ప్రీమియం లీగ్ మ్యాచ్లు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మ్యాచ్లను తోమాటి శ్రీనివాసాచార్యులు,తూమాటి కృష్ణమాచార్యులు,అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, తోమాటి రామాచార్యులు, బొర్రా వాసుదేవాచార్యులు, మోహన్ కృష్ణ ప్రారంభించారు. మొదటి మ్యాచ్ గౌతమస్,భృగు వారియర్స్ తలపడగా గౌతమస్ విజయం సాధించింది, రెండవ మ్యాచ్ హంటర్స్, ద్వారకా వారియర్స్ తలపడగా ద్వారకా వారియర్స్ విజయం సాధించింది,మూడో మ్యాచ్ వి కనసరైజర్స్, బృగు వారియర్స్ స్థలపడగా వికనస వారియర్స్ విజయం సాధించింది.

# ప్రభుత్వ భూములను పరిరక్షించాలి..

**- సుమారు 3 ఎకరాల నుండి 4 ఎకరాల ప్రభుత్వ భూమి అక్రమణ**

**-అక్రమానికి గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి**

**-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్**



నర్సంపేట జనవరి 16( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ప్రభుత్వ భూములను పరిరక్షించాలని నర్సంపేట ఆర్డీవో ఉమారాణి కి ఎమ్మార్వో రాజేష్ కి కలిసి వినతి పత్రాన్ని అందించిన కోరిన నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ,ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మాట్లాడుతూ... నర్సంపేట పట్టణానికి చెందిన దొమ్మటి సత్యం అనే వ్యక్తి ఎన్జీవోస్ కాలనీలో సర్వే నెంబర్ 111 లోని ప్రభుత్వ భూమి సుమారు 3 ఎకరాల నుండి 4 ఎకరాల ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించుకొని ఇంటితో పాటు కర్ర కోత మిల్లును ఏర్పాటు చేసుకుని చుట్టు పరారి గోడను నిర్మాణం చేసుకోవడం జరిగిందని అక్రమానికి గురైన ప్రభుత్వ భూమిని సర్వే చేయించి ప్రభుత్వం సాధినం చేసుకోవాలన్నారు. అంతే కాకుండా మల్లంపల్లి రోడ్డులో అక్రమంగా నిర్మించిన సత్యం ఫంక్షన్ హాల్, ఖానాపూర్ రోడ్డులో అక్రమంగా అనుమతులు లేకుండా నిర్మించిన ఫంక్షన్ హాల్ స్థలాలపై సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములుగా గుర్తించి అక్రమానికి గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని కోరడం జరిగిందని అన్నారు.

# క్యూఆర్ కోడ్ ద్వారా అభిప్రాయం తెలపండి








**-అభిప్రాయ సేకరణతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయి.**

**- సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 16 (తెలంగాణ పత్రిక): ప్రజలకు మరిన్ని ఉన్నత సేవలు అందించడానికి ప్రజల సౌకర్యార్థం కోసమే క్యూఆర్ కోడ్ ద్వారా ఫిర్యాదు దారుల ఫీడ్ బ్యాక్ సేకరణ చేపట్టడం జరుగుతుందని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ గురువారం తెలిపారు. ఫిర్యాదుదారులు పోలీస్ స్టేషన్లకు వచ్చి దరఖాస్తు ఇచ్చినప్పుడు వారికి అందుతున్న సేవల గురించి క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఫీడ్ బ్యాక్ ఇచ్చే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి పోలీస్ స్టేషన్ ఆవరణ సర్కిల్ కార్యాలయం, ఎసిపి కార్యాలయం, సిపి కార్యాలయం ఆవరణలో క్యూఆర్ కోడ్ ఉన్న ఐదు పోస్టర్లు అంటించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయము తెలుసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తయారుచేసిన క్యూఆర్ కోడ్ ను లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని చెప్పారు. సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ యందు, సర్కిల్ కార్యాలయాలు, ఏసిపి ఆఫీసులు, పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు దారుల సంబంధించి వారి ఫిర్యాదుల పట్ల సంబంధిత పోలీస్ సిబ్బంది స్పందించిన తీరు , పోలీస్ సిబ్బంది పట్ల ప్రజలు ఏ విధంగా తమ అభిప్రాయం తెలియజేయాలని అనుకుంటున్నారో.. అందుకోసమే క్యూఆర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్యూఆర్ కోడ్ వలన పోలీసుల గురించి ప్రజల అభిప్రాయాలను సేకరించడం కోసం ఏర్పాటు చేయడం జరిగిందని.. రిసెప్షన్, పోలీస్ స్టేషన్ ముందు బాగాన ప్రజలకు విజబుల్ ఉండే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.- ప్రజలు వారి అభిప్రాయాలు తెలియజేసే అంశాలు 1- ఫిర్యాదులు/ పిటిషన్ 2- ఎఫ్ఐఆర్ /%ఖీ×=%3- ఈ చాలన్ ట్రాఫిక్ ఉల్లంఘనలు 4- పాస్ పోర్ట్ ధ్రువీకరణ5= ఇతర అంశములు ఐదు అంశాలపై స్కాన్ చేసి అభిప్రాయాలు తెలియజేయాలని, రేటింగ్ ఇవ్వొచ్చని.. జిల్లా ప్రజలు ఈ క్యూ ఆర్ కోడ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల అభిప్రాయ సేకరణ బట్టి మరిన్ని ఉన్నత సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని పోలీస్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఉద్యోగ విరమణ వయసు పెంపు ఆలోచనను విరమించుకోవాలి

**-డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రబాను**



కొండపాక, జనవరి 16, (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ ఉద్యోగుల పదవి విరమణ వయసును పెంచే ఆలోచనను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, నిరుద్యోగుల జీవితాల్లో కొత్త వెలుగులను నింపే దిశగా ఆలోచన చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బాకి చంద్ర బాను డిమాండ్ చేశారు. కొండపాక మండలంలోని దుద్దెడలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం చేసిన తప్పుని మళ్లీ ఈ ప్రభుత్వం చేయాలనుకోవడం అనాలోచితమైన చర్యగా చంద్రబాను అభిర్ణించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తాయని ఎన్నో ఆశలు పెట్టుకొని ఆశిస్తున్న సమయంలో ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్నటువంటి వారిని ఇంకా కొనసాగింపు సరియైన ఆలోచన కాదని, గత ప్రభుత్వం 58 సంవత్సరాల నుంచి 61యొక్క సంవత్సరాలకు పెంచి నిరుద్యోగుల పొట్టను కొట్టిందన్నారు. ఈ ప్రభుత్వం 61 సంవత్సరం నుంచి 63 సంవత్సరాల పెంపు చేయాలి అని ఆలోచన ఉద్యోగులకు, నిరుద్యోగుల పాలిట శాపంగా మారుతుందని అన్నారు. 30 నుంచి 40 సంవత్సరాలు పనిచేసినటువంటి ఉద్యోగులకు ఆర్థికపరమైనటువంటి ప్రయోజనాలు ఇవ్వడంలో వెనకంజ వేయడం మంచిది కాదని అన్నారు. వారి సేవలను గుర్తించి వెంటనే ఉద్యోగ విరమణ ప్రయోజనాలను ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పదవి విరమణ ఆలోచనను వెంటనే విరమించుకుని నిరుద్యోగులకు సరైన న్యాయం చేయాలని చంద్రబాను డిమాండ్ చేశారు.

# మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావును కలిసిన గజ్వేల్ నియోజకవర్గ పట్టణ, మండలాల అధ్యక్షులు

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేసిన ఎంపీ రఘునందన్ రావు**



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 16, (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా, గజ్వేల్ నియోజకవర్గంలోని పట్టణ, మండలాల బీజేపీ నూతన అధ్యక్షులను ఇటీవలే రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. ఈ సందర్భంగా బీజేపీ నూతన అధ్యక్షులు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావును ఎంపీ నివాసంలో వారు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో నూతన అధ్యక్షులను పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు శాలువాతో సత్కరించారు. అనంతరం నూతన అధ్యక్షులను ఉద్దేశించి మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ముందుకు సాగాలని వారికి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ బీజేపీ అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్, గజ్వేల్ మండల బీజేపీ అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్, కూకునూర్ పల్లి మండల బీజేపీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి, కొండపాక మండల బీజేపీ అధ్యక్షులు నీల సత్యం ముదిరాజ్, తూప్రాన్ పట్టణ బీజేపీ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్, మనోహరాబాద్ మండల బీజేపీ అధ్యక్షులు బక్క వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జడల రామలింగేశ్వర స్వామి వార్షిక

# బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

### భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 16:నల్లగొండ జిల్లా ,నార్కెట్ పల్లి మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.గురువారం ఆమె చెరువు గట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఛాంబర్ లో ఈ సంవత్సరం నిర్వహించనున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలపై నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవోపేతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.స్వామివారి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2 న ప్రారంభమై, ఫిబ్రవరి 9న ముగుస్తాయని, బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 2 న నల్లగొండ పట్టణ పురవీధుల్లో నగరోత్సవం తో ప్రారంభమవుతాయని,ఫిబ్రవరి 4న స్వామి వారి కళ్యాణ మహోత్సవం, 5 న స్వామి వారి శేష వాహన సేవ, ఫిబ్రవరి 6న స్వామి వారి అగ్నిగుండాలు, 7న దీపోత్సవ సేవ, శేష వాహన సేవ, 8 న మహా పూర్ణాహుతి, ధ్వజారోహణం 9న గ్రామోత్సవం ఉంటాయని వివరించారు.శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా శాఖల వారీగా సమీక్షిస్తూ రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో భక్తుల కోసం బ్యారికేడింగ్ తో క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించే అన్ని రోజులు పూర్తి భద్రత ఏర్పాటు చేయాలని చెప్పారు.ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయాలని,భక్తులు క్యూలైన్లలో వచ్చి స్వామివారిని దర్శించుకునే విధంగా నియంత్రించాలని,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఎప్పటికప్పుడు రద్దీని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇందుకు ఇన్చార్జి డిఎస్పి బి.రమేష్ స్పందిస్తూ ఈ విడత స్వామి వారి బ్రహ్మోత్సవాల భద్రత కోసం ప్రతిరోజు మూడు విడతలుగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకుగాను, 900 మంది పోలీసులు సేవలను వినియోగించుకున్నట్లు తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని,ఎలాంటి పారిశుద్ధ్య లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకుగాను చెరువుగట్టు పరిసర ప్రాంతాలలో ఉన్న అన్ని గ్రామాల నుండి పంచాయతీ కార్యదర్శులు, పారిశుద్ధ్య సిబ్బందిని , అలాగే అవసరమైతే నార్కెట్పల్లి మండలం సిబ్బందిని విధులకు నియమించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు.చెరువుగట్టు పైకి వచ్చే పంచాయతీ రోడ్లు భక్తులకు ఇబ్బంది లేకుండా ఏవైనా మరమ్మతులు ఉంటే చేపట్టాలని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ను ఆదేశించారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా పూర్తిస్థాయిలో తాగునీటి ఏర్పాటు చేయాలని, అవసరమైతే అదనపు ట్యాంకర్లు ఏర్పాటు చేసి తాగునీరు అందించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం చెరువుగట్టుపై 33 కె వి జనరేటర్లు రెండు ఉన్నాయని ఆలయ అధికారులు జిల్లా కలెక్టర కు తెలుపగా, సరిపోయినంత విద్యుత్ సరఫరా ఉన్నప్పటికీ బ్రహ్మోత్సవాలు నిర్వహించే రోజులలో రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనంగా ట్రాన్స్ఫార్మర్లను సిద్ధంగా ఉంచుకోవాలని, అలాగే 33 కెవి జనరేటర్లను సైతం సిద్ధం చేసుకోవాలని విద్యుత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా స్థానిక ఎగ్జిక్యూటివ్ అధికారితో సమన్వయం చేస్తూ చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ను ఆదేశించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు క్యూలైన్లలో వెళ్లి స్వామి వారిని దర్శించుకునే విధంగా టికెట్ కౌంటర్లు, క్యూలైన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు.బ్రహ్మోత్సవాలలో భక్తులకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకుగాను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో చెరువుగట్టు వద్ద ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని, నార్కెట్పల్లి, అక్కనపల్లి పి హెచ్ సి సిబ్బందిని చెరువుగట్టు వద్ద విధులలో నియమించాలని ఆదేశించారు.బ్రహ్మోత్సవాల సమయంలో మద్యం నియంత్రించాల్సిందిగా ఎక్సైజ్ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు. బ్రహ్మోత్సవాలను సక్రమంగా నిర్వహించేందుకు రెవెన్యూ అదనపు కలెక్టర్ ను పర్యవేక్షణ అధికారిగా నియమిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. అలాగే నల్గొండ ఆర్డీవో బ్రహ్మోత్సవాల ఇన్చార్జి బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు.నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ఈ సంవత్సరము శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తమ వంతు సహకారం జిల్లా యంత్రాంగానికి అందిస్తామని తెలిపారు. బ్రహ్మోత్సవాలు జరిగినన్ని రోజులు తాను అక్కడే ఉండి పర్యవేక్షిస్తానని చెప్పారు. జిల్లా, మండల స్థాయి అధికారులు, దేవాలయ అధికారులు బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల కోసం తాగునీరు, విద్యుత్, టికెట్ కౌంటర్లు, బ్యారి కేడింగ్, పోలీస్ భద్రత తదితర అన్ని అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ముఖ్యంగా చెరువుగట్టు కింద ఏర్పాటు చేసే షాపులు రోడ్లపైకి రాకుండా పోలీసు అధికారులు చర్య తీసుకోవాలని కోరారు.అంతకు ముందు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు జిల్లా కలెక్టర్ కు, శాసనసభ్యులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనం అందించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, ఇంచార్జ్ డి.ఎస్.పి జి. రమేష్, దేవాదాయ శాఖ కమిషనర్ కే. భాస్కర్, ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నవీన్, జిల్లా అధికారులు ,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# తుంగతుర్తి పట్టణంలో ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులను అందజేసిన ఎమ్మెల్యే, నాయకులు



తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి షేక్ జానీ.తెలంగాణ పత్రిక : జనవరి 16.సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ముగ్గుల పోటీ విజేతల భౌహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు తదితరు నాయకుల చేతుల మీదుగా బహుమతులు అందుకున్న విజేతలు. 1) బొంకూరి సునీత – వీరబోయిన రాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు. 2) తడకమళ్ళ నాగజ్యోతి – గుడిపాటి సైదులు పిఎసిఎస్ చైర్మన్, 3) మల్లెపాక మానస – అనురాధ కిషన్ రావు సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు 4) పాల్వాయి సౌజన్య – కోరుకొప్పుల నరేష్ – యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రెసిడెంట్ 5) బొంకూరి అనూష – కొమ్ము జోహార్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి 6) మల్లె పాక కీర్తి – బిఎన్ చింతకుంట్ల వెంకన్న వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ 7) బొంకూరి పల్లవి – మరికంటి అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు 8) దంతాలపల్లి నాగమణి – ఉప్పుల రాంబాబు తుంగతుర్తి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు 9) దంతాలపల్లి ఎల్లమ్మ – బొంకూరి రంజిత్ కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు 10) పోడేటి రేణుక – కటకం సూరయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు 11) మల్లెపాక లక్ష్మి – పులుసు వెంకన్న వంశీ సిల్క్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యనేతలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, బి ఎన్, మరియు డీసీసీబీ చైర్మన్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కాసర్ల గణేష్, యూత్ కాంగ్రెస్ తుంగతుర్తి మండల అధ్యక్షులు పొన్నాల సృజన్, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, షేక్ జానీ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కలకోట్ల మల్లేష్, మంగనపల్లి నాగరాజు, జటంగి, సుమన్, గిరి బాబు, జలంధర్, జలంధర్ గౌడ్, నందకిషోర్ గౌడ్, బొజ్జ యాదగిరి, లింగమూర్తి,కాసర్ల పరశురాములు, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# క్షేత్రస్థాయి పరిశీలనలో సమగ్ర వివరాలను సేకరించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమమంతు. సిరికొండ, ధర్పల్లి మండలాల్లో తనిఖీ.



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 16 :ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సమగ్ర వివరాలను సేకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులకు, సర్వే బృందాలకు సూచించారు. సేకరించిన వివరాలను వెంటదివెంట తప్పులు లేకుండా క్రమపద్ధతిలో రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని, తద్వారా డేటా ఎంట్రీ సమయంలో పొరపాట్లకు అవకాశం ఉండదని అన్నారు. సిరికొండ, ధర్పల్లి మండలాల్లోని ఆయా గ్రామాలలో కలెక్టర్ గురువారం విస్తృతంగా పర్యటిస్తూ, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును తనిఖీ చేశారు. పెద్దవాల్గోట్, సిరికొండ, మైలారం, దుబ్బాక, ధనంబండతండా తదితర గ్రామాలలో రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ తదితరప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు.అర్హులైన లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన గుర్తిస్తున్నారు, ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు, సేకరించిన అంశాలను రిజిస్టర్లలో క్రమపద్ధతిలో నమోదు చేస్తున్నారా? లేదా అని తనిఖీ చేసిన కలెక్టర్, అధికారులకు కీ లక సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ వేగంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ సమగ్ర వివరాలను సేకరించాలని, ఆధార్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తులు, సామాజిక ఆర్థిక సర్వే వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సరిచూసుకోవాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి నలా కన్వ ర్షన్, భూసేకరణ, లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించాలని, భూభారతి (ధరణి) పోర్టల్, గూగుల్ మ్యాప్ ల ఆధారంగా వాస్తవ వివరాలను నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ సంతకం ఉన్న పట్టా పాస్ బుక్కులకు సంబంధించి కూడా సదరు భూములలో పంటలు సాగు చేస్తున్నారా లేదా అన్నది క్రాప్ బుకింగ్ వివరాల ఆధారంగా పరిశీలన చేయాలన్నారు. వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న భూములను క్షేత్రస్థాయిలో గుర్తించి పూర్తి వివరాలను నమోదు చేసుకోవా లని, వాటిని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన కుటుంబాలను గుర్తించిన సమయంలో, పాత కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు లేకుండా క్షుణ్ణంగా పరిశీలన జరపాలని అన్నారు. రేషన్ కార్డులలో పేర్ల తొలగింపుతో పాటు కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సిఉన్నందున దరఖా స్తుదారుని కుటుంబం లోనిసభ్యులందరి వివరాలను సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి గందరగోళం, తప్పిదాలకు ఆస్కారం లేకుండా క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను వేగవంతంగా చేపడుతూ,ఈ నెల20వ తేదీ నాటికి అన్నిగ్రామాలలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ కు వెళ్ళడానికి ముందే ఆయా గ్రామాలలో చాటింపు ద్వారా ప్రజలకు ముందస్తు సమాచారం తెలియజేయాలని అన్నారు. అర్హుల జాబితాల రూపకల్పనలో ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్న బృందాలకు సూచించారు. క్షేత్ర స్థాయి పరిశీలన బృందాల పనితీరును మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సిరికొండ మండల స్పెషల్ ఆఫీసర్ నాగూరావు, ఎంపీడీఓ మనోహర్ రెడ్డి, తహసీల్దార్ రవీందర్ తదితరులు ఉన్నారు.

# శబరిమలకు తరలి వెళ్లిన అయ్యప్ప దీక్షస్వాములు

### - 33సంవత్సరాలుగా అయ్యప్ప మాలదీక్షలో శేషం నరసింహ చార్యులు..



చిగురుమామిడి,జనవరి 16(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని ఉల్లంపల్లి,సుందరగిరి, హుస్నాబాద్ గ్రామల అయ్యప్ప స్వాములు గురువారం శబరిమలకు తరలి వెళ్లారు. 33సంవత్సరాల దీక్ష వహించిన సుందరగిరి గ్రామానికి చెందిన గురుస్వామి శేషం నరసింహ చార్యులు ఆధ్వర్యంలో శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు.అయ్యప్ప స్వాములు స్వామికి ప్రత్యేక పూజలు ఆచరించి, ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు బయలుదేరి వెళ్లారు. గురుస్వామి ఆధ్వర్యంలో బయలుదేరిన వారిలో మరంగంటి రంగాచా ర్యులు,బుల్లి రంజిత్ కుమార్,రాజకుమార్,గోపీనాథ్, సంపత్ రెడ్డి,సుధీర్ కుమారచార్యులు తరలి వెళ్లారు. సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి మండపంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వారి వాహనాల్లో శబరిమలకు తరలి వెళ్లారు. వారి కుటుంబ సభ్యులు అయ్యప్ప భక్తులు మండపానికి రావడంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరేసి పోయింది.స్వామియే అయ్యప్పో, అయ్యప్పో స్వామియే అంటూ అయ్యప్ప నామస్మరణంతో ఆలయం మార్మోగింది.

# గొప్పలు చెప్పను.. అభివృద్ధి చేసి చూపిస్తా!

### - షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో జహంగీర్ పీర్ దర్గాలో ఘనంగా గంధోత్సవంరంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలో జహంగీర్ పీర్ దర్గాలో ఉర్సు ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని ప్రధాన అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, గంధోత్సవ కార్యక్రమంలో బాబాకు గంధంతో అభిషేకం చేశారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ. జహంగీర్ పీర్ దర్గా అభివృద్ధిపై గొప్ప మాటలు చెప్పనని, పనిచేసి చూపిస్తానని చెప్పారు.దర్గా అభివృద్ధిలో గతంలో నిర్లక్ష్యం జరిగిందని, కాని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అభివృద్ధి పనులు చేపట్టడానికి సిద్ధంగా ఉందని అన్నారు.బైపాస్ రోడ్డు నిర్మాణం, ఆర్టీసీ బస్ స్టేషన్ స్థాపన, దర్గా పరిసరాల అభివృద్ధి తదితర ప్రణాళికలను ప్రకటించారు.వచ్చే ఉర్సు నాటికి దర్గా రూపురేఖలు పూర్తిగా మారుతాయని హామీ ఇచ్చారు.దర్గాకు బాబా ఆశీర్వాదాలే తమ విజయానికి కారణమని పేర్కొన్నారు.వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని హామీలు.ప్రస్తుతం పాలమూరులో ఉన్న జహంగీర్ పీర్ ఐటీఐ విద్యాసంస్థను షాద్‌నగర్‌కు తరలిస్తామని చెప్పారు.దర్గా అభివృద్ధి ప్రణాళికలో భక్తుల సౌకర్యాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు.బైపాస్ రోడ్డు నిర్మాణం, బస్ స్టేషన్ అభివృద్ధి త్వరలోనే పూర్తవుతాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు. .మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ భార్గవ రెడ్డివక్ఫ్ బోర్డ్ ఉద్యోగులు, సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.దర్గాను మరింత అభివృద్ధి చేసి, భక్తుల ఆరాధనా స్థలంగా రూపాంతరం చేస్తామని ఎమ్మెల్యే మరియు చైర్మన్ హామీ ఇచ్చారు.ప్రాంతీయ అభివృద్ధికి దర్గా కేంద్రంగా పనిచేస్తుందని, ప్రభుత్వం అన్ని విధాల మద్దతు అందిస్తుందని స్పష్టం చేశారు."గొప్పలు చెప్పను.. అభివృద్ధి చేసి చూపిస్తా" అని హామీతో జహంగీర్ పీర్ దర్గా ఉత్సవాలు భక్తుల ఉత్సాహంతో ముగిశాయి.




# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

### -పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా కార్యదర్శి



తెలంగాణ పత్రిక, నల్లగొండ జనవరి 16:మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా మరియు మాజీ సర్పంచ్ సురిగి మణెమ్మ ఆధ్వర్యంలో నల్గొండ మండలం లోని చందనపల్లి గ్రామంలో ముగ్గుల పోటీ నిర్వహించటం జరిగింది. అనంతరం జరిగిన గ్రామసభకు మాజీ సర్పంచ్ సురిగి మనమ్మ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గా పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ మహిళలు కాలినడక నుండి ఇప్పుడు విమానం నడిపే వరకు మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని .మహిళలు ప్రస్తుతం ఎక్కడ రాజీ పడకుండా మన లక్ష్యం వైపు సాగుతూనే ఉండాలని బతుకు బాటను వేసుకొని రంగవల్లి నైపుణ్యమే కాకుండా రాజకీయ చైతన్యం పెంచుకోవాలని అన్నారు.నేటి ఆధునిక సమాజానికి అంది వచ్చిన అద్భుత సాంకేతిక సాధనం సోషల్ మీడియా యూట్యూబ్, ట్విట్టర్, ఫేస్బుక్, ఇంస్టాగ్రామ్, వాట్సప్ ఇలా ఒకటి రెండు కాదు లెక్కకు మించిన ప్లాట్ఫామ్స్ అందుబా టులోకి వచ్చాయని అన్నారు ఫలితంగా ఇంటి విషయాల నుండి ప్రపంచ రాజకీయాల వరకు అన్ని క్షణాల్లోనే మనకు అందుబాటులో ఉంటున్నాయని అయితే సోషల్ మీడియాలోని మంచినే ఎంచుకుంటే అదో అవకాశం హింస ద్వారా కానీ చెడును ఎంచుకుంటే మాత్రం అది విషవలయం ఇప్పుడు ఆ మంచి చెడుల విచక్షణ లోపించడమే ఆందోళనకరంగా మారిందని అన్నారు. ఇతరుల జీవితాలపై విచక్షణాలేని విశ్లేషణలు అర్థంపర్థం లేని వ్యాఖ్యానాలు చేసే ప్రబుద్ధులు కొందరైతే ఎవరికి వారు తమ ఆనందాన్ని పంచుకున్న దీనికి విపరీత అర్థాలు తీసి అసభ్యకరమైన కామెంట్లు చేసే నీచులు మరికొందరుఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ మహిళలు కాలినడక నుండి ఇప్పుడు విమానం నడిపే వరకు మహిళలు అన్ని రంగాల్లో ముందుంటున్నారని .మహిళలు ప్రస్తుతం ఎక్కడ రాజీ పడకుండా మన లక్ష్యం వైపు సాగుతూనే ఉండాలని ఇది ప్రస్తుతం ఓ ధోరణిగా ప్రబలిపోవడం మనుషుల్లో ఒక విపరీతంగా మారిన సోషల్ మీడియా వేదికగా మారిపోవడం మన కళ్ళ ముందరి విషాదంఅన్నారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ చందనపల్లి గ్రామానికి చెత్త డంపింగ్ యార్డ్ శాపంగా మారిందని దోమలతో ఈగలతో కుక్కలతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు మనుషుల కంటే కుక్కలు ఎక్కువైనాయని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని ఇండ్లు ఇవ్వాలని ఇంటి స్థలాలు కొనుగోలు చేసి ఇవ్వాలని తెలియజేశారు. జగిని టెక్స్టైల్స్ ద్వారా మొదటి ద్వితీయ తృతీయ బహుమతులు అందించడం జరిగింది.మొదటి బహుమతి ఝాన్సీ ద్వితీయ బహుమతి జ్యోత్స్నా తృతీయ బహుమతి ప్రసన్న గెలుచుకోవడం జరిగింది. మొత్తం 150 మంది ముగ్గుల పోటీలలో పాల్గొనగా ప్రతి ఒక్కరికి ప్రైస్ ఇవ్వడం జరిగింది. అనంతరం సభ లో 500 మంది మహిళలు యువకు లు పాల్గొన్నారు. యువకులకు క్రికెట్ పోటీలు నిర్వహించగా సురిగి రమేష్ ద్వారా మొదటి బహుమతి 5000 ద్వితీయ బహుమతి 2000 అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకుడు సూరిగే రమేష్ మాజీ ఎంపీటీసీ రూపని వెంకటమ్మ వార్డ్ నెంబర్లు కొరదాల లింగయ్య పాలడుగు శంకర్ తంతేనపల్లి సైదమ్మ కాశీ మల్ల విజయ్ కోడదల మని, సాయి గాదరి గంగుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫార్ములా - ఈ రేస్ అంశంలో ఈడీ విచారణ తర్వాత మీడియాతో మాట్లాడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల కేటీఆర్



తెలంగాణ పత్రిక జనవరి 16 మెదక్ జిల్లా ప్రతినిది : భారత రాజ్యాంగాన్ని, చట్టాన్ని గౌరవించే వ్యక్తిని నేను రాజకీయ వేధింపు, కక్ష సాధింపు చర్యల్లో భాగంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం నా మీద ఓ అక్రమ కేసు పెడితే విచారణ అధికారులు, విచారణ సంస్థలను గౌరవించి మొన్న తొమ్మిది తారీఖు నాడు ఏసీబీ విచారణకు హాజరయ్యాను. ఏసీబీ కేసు పెట్టింది కాబట్టి ఈడీ విచారణకు పిలిస్తే ఈడీ విచారణకు కూడా హాజరయ్యాను. రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలను ఏడు గంటల పాటు అడిగి వివరాలు తీసుకున్నాయి.. ఈ రెండు సంస్థలకు ఒక్కటే మాట చెప్పిన. మీరు ఎన్ని సార్లు పిలిచినా వచ్చి సమాధానం చెబుతాను. పూర్తిగా విచారణకు సహకరిస్తానన్నాను. ఈ విచారణకు 10 కోట్లు ఖర్చు అవుతుందంటున్నారు. అసలు అవినీతే జరగని ఈ కేసులో అన్ని పైసలను వృథా చేయడం ఎందుకు? ఆ పైసలతోని రైతు రుణమాఫీ చేయొచ్చు.. ఇంకా ఏమైనా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయవచ్చు. అందుకే సంక్రాంతి పండగ సందర్భంగా రేవంత్ రెడ్డికి నేను ఒక ఆఫర్ ఇస్తున్నాను. హైకోర్టు న్యాయమూర్తి కాని, ఇంకా ఏవరైనా న్యాయమూర్తి ముందు మీడియా సాక్షిగా లైవ్ డిబెట్ కు పోదాం. రేవంత్ రెడ్డి ప్యాలెస్ లో అయినా ఈడీ ఆఫీస్ లో అయినా, న్యాయమూర్తి ముందు అయినా లై డిటెక్టర్ పరీక్షకు నేను రెడీ. దొంగెవరో.. దొరెవరో.. ఎవరి నిజాయితీ ఏందో రాష్ట్రం మొత్తం చూస్తుంది. రేవంత్ రెడ్డికి ధైర్యం ఉంటే నాతో పాటు లై డిటెక్టర్ పరీక్షకు రావాలి. ఫార్ములా ఈ కార్ రేసు, ఓటుకు నోటు కేసులకు సంబంధించి రేవంత్ ను, నన్ను ప్రశ్నలు అడగండి. నేను సమాధానం చెప్తాను. ఆయన కూడా జవాబు చెప్పాలి. తేదీ, సమయం రేవంత్ రెడ్డే నిర్ణయించాలి. ఇలా అయితే ఓ యాభై లక్షల్లో మొత్తం నిజం తెలుస్తుంది. ఓటుకు నోటుకు కేసులో అడ్డంగా ఏసీబీకి రేవంత్ రెడ్డి దొరికిండు కాబట్టే నా మీద కూడా ఏసీబీ కేసు పెట్టిచ్చిండు. రేవంత్ రెడ్డి మీద ఈడీ కేసు ఉంది కాబట్టే నా మీద ఈ ఈడీ విచారణ జరిపిస్తున్నారు. అంతిమంగా నిజం, న్యాయం, ధర్మం నిజాయితీనే గెలుస్తుంది. హైకోర్టు. సుప్రీంకోర్టు. భారత న్యాయవ్యవస్థ మీద న్యాయమూర్తుల మీద నాకు విశ్వాసం ఉంది. ఇవాళ కాకుండా ఇంకో నాలుగు రోజులకైనా ప్రజలకు పూర్తి వాస్తవాలు తెలుస్తాయన్న విశ్వాసం నాకుంది. ఇక్కడికి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మీడియా మిత్రులకు అందరికీ ధన్యవాదాలు. నేను తప్పు చేయలేదు తప్పు చేయబోను. ఇందులో అర పైసా అవినీతి కూడా జరగలేదు. 8 గంటలు వాళ్ళ ఇదే అడిగారు నేను ఇదే చెప్పారు తప్పు చేసినట్టు రుజువు చేస్తే నేను ఏ శిక్షకైనా రెడీ పారదర్శకంగా నిధుల బదిలీ జరిగింది ఇంకెక్కడ మనీ లాండరింగ్ అని ఏసీబీ, ఈడీ అధికారులను అడిగాను ఏసీబీ 80 ప్రశ్నలు, ఈడీ 40 ప్రశ్నలు అడిగింది. అన్నింటికి సమాధానాలు ఇచ్చాను

## జగన్నాథంను ఆదర్శంగా తీసుకోవాలి..:సిపిఎం సైదులు



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 16:స్వర్గీయ కామ్రేడ్ పెరుమాండ్ల జగన్నాథంను ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు యువతకు పిలుపునిచ్చారు.మండలంలోని నైనాలలో జగన్నాథం స్మారక సాంస్కృతిక పోటీల ముగింపు సమావేశం బుధవారం రాత్రిబాణాలయాకయ్య అధ్యక్షతన జరిగింది.దీనికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదెల్ల యాదవ రెడ్డి,మాజీ జెడ్పీటిసి హెచ్ వెంకటేశ్వర్లు,బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్, బిజెపి మండల నాయకులు తోట రమేష్ తదితరులు హాజరయ్యారు.సైదులు మాట్లాడుతూ..జగన్నాథం ఆశయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో ముందుండాలని యువతను కోరారు.అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎంసిపిఐ నాయకులు పెరుమాండ్ల తిలక్,బాబు గౌడ్, చిర్ర సత్యనారాయణ,తోట నరసయ్యబత్తిని వెంకన్న తోట శ్రీనివాస్, పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ లో ఘనంగా గెట్ టుగెదర్..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 16: మండల కేంద్రం నెల్లికుదురు జడ్పీహెచ్ఎస్ లో వివిధ తరగతులలో విద్యాభ్యాసం చేసిన 2012-13 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు గురువారం ఆ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. అందరి క్షేమ సమాచారాలను ఒకరినొకరు అడిగి తెలుసుకున్నారు. నాటిస్మృతులన్నీ గుర్తు చేసుకొని ఆనందపడ్డారు.ఆటపాటలతో గడిపారు. విద్యాబుద్ధులు చెప్పిన అప్పటి గురువులు ప్రస్తుత ఆ స్కూల్ హెచ్ఎం ఎం రవి,వెంకటరత్నం, యాకస్వామి,సికిందర్,శంకర్ నాయక్,రాజిరెడ్డి, నాగేశ్వరరావు,శోభ,పద్మ,బిక్షం లకు పాద నమస్కారం చేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యోగ్య మైన భూమి కి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుంది

### -భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 16 ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ వ్యవసాయ యోగ్య మైన భూమి కి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి అన్నారు.గురువారం రోజు ఆలేరు మండలము టంగుటూరు గ్రామములో రైతు భరోసా రికార్డ్ లను పరిశీలించారు. వ్యవసాయ హేతర (సేద్యం) లేని భూమికి రైతు భరోసా వర్తించడ జరగదని అన్నారు.సర్వే సిబ్బందికి ఎప్పటికి అప్పుడు సర్వే వివరములు తప్పకుండ రిజిస్టర్ లో నమోదు చేయాలనీ ఆదేశించారు.ఇట్టి సర్వే లో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్,ఆలేరు మండల తహసల్దార్,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మరియు గ్రామ పంచాయతీ అధికారి పాల్గొన్నారు.

## ప్రజా,బహుజన కళాకారుడు ప్రభాకర్ మృతి తీరని లోటు

### - ప్రజా వాగ్గేయకారుడు మాష్టార్జీ

దుబ్బాక ప్రతినిధి, జనవరి16(తెలంగాణ పత్రిక):ప్రజా,బహుజన కళాకారుడు గంగధారి ప్రభాకర్ మృతి తీరని లోటని ప్రముఖ ప్రజా వాగ్గేయకా రుడు మాష్టార్జీ అన్నారు.దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన ప్రజా,బహుజన కళాకారుడు గంగాధరి ప్రభాకర్ సంతాప సభ గురువారం సూరంపల్లిలో నిర్వహించారు.ఈ సందర్భంగా మాష్టార్జీ మాట్లాడుతూ తమ వెంట అనేక కళ ప్రదర్శనలు ప్రదర్శించాడని నేను చదువుకొనుబొత అనె నాటికలో నృత్య గానం చేశాడన్నారు.దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ దోపిడి, పీడన, అన్యాయం అసమాతలకు వ్యతిరేకంగా ప్రభాకర్ ప్రజా చైతన్యం చెశాడన్నారు.ప్రభాకర్ తమ్ముడు మహేందర్ సమాజ మార్పుకు జరుగుతున్న పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నాడన్నారు.ప్రభాకర్ కుటుంబానికి అండగా నిలువాలన్నారు.ఈ సభలో కళాకారుడు బొల్లం రాజేష్ ప్రభాకర్ పై పాడిన పాటలతో బంధు మిత్రులు కంటతడి పెట్టారు.ఈ కార్యక్రమంలో ముత్యాల శ్రీనివాస్, ముత్యాల నర్సింలు, డిబిఎఫ్ వేణు, జర్నలిస్టులు పుట్ట రాజు, కె.మహేష్, మహేందర్, రాజేష్, స్వామి, సురెష్ తదితరులు పాల్గొన్నారు.



# స్వగ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

### - ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్-రూ. 2 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి పూజ-హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



రుద్రంగి, జనవరి16, (తెలంగాణ పత్రిక):తనకు జన్మనిచ్చిన స్వగ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు. రుద్రంగి మండల కేంద్రంతోపాటు ఉమ్మడి మానాల పరిధిలో రూ. 2 కోట్ల 03 లక్షలతో నూతన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, రాష్ట్ర కోఆపరేటివ్ ఛైర్మెన్ మానాల మోహన్ రెడ్డి తో కలసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. ప్రజల ఆశీర్వాదం, ప్రోత్సాహం వల్ల రుద్రంగి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని వివరించారు.రుద్రంగిని ఆదర్శంగా నిలిపేందుకు కలెక్టర్ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. నూతన కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నవరి 26 నుండి మంజూరు చేయబోతున్నామని వెల్లడించారు. మిడ్ మానేరు ముంపు గ్రామాల ప్రజలకు 238 కోట్లతో 4696 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా రైతులకు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. రుద్రంగి లో మెయిన్ రోడ్డు లో సైడ్ డ్రైన్ ను 1 కోటి 27 లక్షలతో నిర్మాణం చేసుకున్నామని, మన గ్రామంలో రోడ్డు ఎత్తుగా ఉంటే వాటికి అనుసంధానంగా 12 ప్రాంతంలో మైన్ రోడ్డుకు కలుపుకునామాని పేర్కొన్నారు.కేజీబీవి లో ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నాం.బోర్ వెల్ కూడ మంజూరు చేసుకున్నామని తెలిపారు. జిల్లాలో మొట్టమొదట సరిగా కేజీబీవి విద్యార్థులకు ఐఐటి, జేఈఈ,నీట్ కోచింగ్ కోసం జిల్లా కలెక్టర్ చొరవతో ఆన్లైన్ ఎడ్యుకేషన్ ప్రారంభం చేసుకున్నామని గుర్తు చేశారు.రూ.16 లక్షలతో దసరా, బతుకమ్మ పండుగ సందర్భంగా సెంట్రల్ లైట్స్ ఏర్పాటు చేసుకున్నామని, రూ. కోటి 50 లక్షలతో అంబేద్కర్ చౌరస్తా నుంచి హనుమాన్ ఏరియా మీదిగాహో ఇందిరా చౌక వరకు సీసి రోడ్డు మంజురి చేసుకున్నామని తెలిపారు. రుద్రాంగి వాసులు చిరకాల కోరిక ప్రభుత్వ ఆసుపత్రికి భూమి పూజ చేసుకున్నామని, ఇప్పటికే పనులు శరవేగంగాసాగుతున్నాయని వివరించారు. 6 నెలల్లో ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని విప్ తెలిపారంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో 43 కోట్ల తో మన గ్రామానికి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేసుకున్నామని గుర్తు చేశారు.రామకృష్ణపూర్ పల్లె కు వెళ్ళడానికి 60 లక్షలతో కల్వర్ట్ నిర్మాణనికి భూమి పూజ చేసుకున్నామని చెప్పారు.మర్రిపల్లి, కలికోటా రిజర్వాయరు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఛందుర్తి - మోతుకురావుపేట రోడ్డు నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చామన్నారు. త్వరలోనే మొదటి దశ పనులు ప్రారంభం అవుతాయయని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళ తల్లులను కోటీశ్వర్లను చేయడానికి ఇందిరా మహిళ పథకాన్ని తీసుకువచ్చారని తెలిపారు.జిల్లాలో 600 కోట్లను మహిళా తల్లులకు కేటాయించడం జరిగిందని విప్ వెల్లడించారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించి, మద్దతు ధరతో కొనుగోలు చేశామని తెలిపారు.ఇప్పటికే రాష్ట్రంలో మహిళ తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షల వరకు పెంచామని వెల్లడించారు.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని గుర్తు చేశారు.దేశ చరితరలోనే ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని ఏక కాలంలో 2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని ప్రకటించారు.అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పట్టిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. రైతు భరోసా కు సంబంధించి అధికారులు వ్యవసాయ యోగ్యమైన భూమో కాదా అని మాత్రమే పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. భూ భారతి (ధరణి) నుంచి వ్యవసాయ యోగ్యం కాని భూము లను గుర్తించి రైతు భరోసా జాబితా నుంచి సదరు లబ్దిదారులను తొలగించాలని అన్నారు.రైతు భరోసా కింద ఏడాదికి ప్రతి ఎకరాకు 12 వేల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు పంట వేసినా, వేయక పోయినా రైతు భరోసా అందుతుందని స్పష్టం చేశారు. భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఏడాదికి 12,000 రూపాయలకు రెండు విడతలుగా అందించేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించిందన్నారు. సామాజిక ఆర్థిక సర్వే కింద మన సిరిసిల్ల జిల్లాలో 9వేల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు లేదని తేలిందని, మండలాలలో ఎంపీడీవోలు, పట్టణాలలో మున్సిపల్ కమిషనర్ నూతన రేషన్ కార్డుల జారీ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామ లేదా వార్డు సభల ద్వారా అర్హులైన జాబితాన్ని ఆమోదింప చేసుకొని రేషన్ కార్డులను గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన రేషన్ కార్డుల ప్రోసిడింగ్స్ పంపిణీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్వహించిన సర్వేలో భూములు కొన్న అత్యంత పేదలకు మొదటి జాబితాలో మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. జనవరి 16నుంచి జనవరి 20 వరకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జనవరి 21 నుంచి జనవరి 24 వరకు గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాల మార్గదర్శకాలు, ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ పథకాల అర్హుల జాబితాను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శించాలని, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాత తుది జాబితా తయారు చేసే జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు.కార్యక్రమంలోమార్కెట్ కమిటి చైర్మన్ చెలకల తిరుపతి,ఈఈ సుదర్శన్ రెడ్డి, డి ఆర్ డి వో శేషాద్రి, డి ఈ పవన కుమారి, ఎంపీడీవో నటరాజ్, ఎమ్మార్వో శ్రీలత, ఏ ఈ మనోహర్ తదితరాలు పాల్గొన్నారు.



## జనవరి 19న చలో మానుకోట కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం(టి యు ఎఫ్) మండల అధ్యక్షులు తాళ్ల మల్లయ్య గౌడ్



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక):ఈనెల 19 జరగబోయే చలో మానుకోట ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తొర్రూర్ మండల అధ్యక్షులు తాళ్ల మల్లయ్య గౌడ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు బుద్ధసాని వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జనవరి19న మానుకోట పట్టణంలో ఉద్యమకారుల ఆత్మ గౌరవ సదస్సుకు మండలం నుండి ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ కొండ వెంకన్న, డివిజన్ అధ్యక్షులు ఆనాపురం వెంకన్న గౌడ్, డివిజన్ గౌరవ అధ్యక్షులు గుద్దేటి మల్లయ్య, వాసిరెడ్డి నరసింహారెడ్డి, మన్యం వెంకన్న, ప్రతాపని లక్ష్మయ్య, కోదునూరి సుధాకర్, ఏర్పుల వెంకన్న, మంగళపెల్లి నాగరాజు, పంతం సురేందర్, పంజాల బుచ్చి రాములు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## అనాధగా మారిన చిన్నారులకు ఏసిఎఫ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 16, (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం గజ్వేల్ మండలం బంగ్లా వెంకటపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబం దర్శనం నాగమణి, నర్సింలు దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. నాగమణి పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా తండ్రి మానసిక స్థితి సరిగ్గాలేక భార్య మరణించిన విషయం కూడా తెలియకపోవడం విషాదకరం. ముగ్గురు చిన్నారులు అనాథలుగా మిగిలిపోయారు. వారికి గురువారం ఏసీఎఫ్ ఫౌండేషన్ తరుపున పది వేల రూపాయలు నగదు, 50 కేజీల సన్నబియ్యం,18 రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెండం వెంకటేష్, వెన్నెల స్వామి, మధుబాబు, ఎల్లం రాజు, చింతకింది స్వామి, బాబు, భిక్షపతి, సత్యనారాయణ, పోయిల రమేశ్, నరసింగరావు, దుబాసి రమేశ్ లు పాల్గొన్నారు.

## సీఎంఆర్ నిర్లక్ష్యం రైస్ మిల్లర్లపై చర్యలు

### అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 16:కష్టం మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) ను సకాలంలో చెల్లించడంలో వైఫల్యం చెందిన మిల్లర్లపై చర్యలు తీసుకోవడమే కాకుండా,అలాంటి మిల్లులను బ్లాక్ లిస్టులో ఉంచడం జరుగుతుందని అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అన్నారు.గురువారం అయన తన చాంబరాలి రైస్ మిల్లర్లతో 2024 -25 ఖరీఫ్ ,రబీ సీఎంఆర్ పై సమీక్షించారు.రబీ సీఎంఆర్ ను ఈనెల 25 లోగా నూటికి నూరు శాతం చెల్లించాలని చెప్పారు. మిల్లర్లకు రబీలో 3 లక్షల 26 వేల 99 మెట్రిక్ టన్నులు ఇవ్వడం జరిగిందని, ఇందుకుగాను మిల్లర్లు 2 లక్షల 21 వేల 747 మెట్రిక్ టన్నుల సి ఎం ఆర్ చెల్లించాల్సి ఉండగా, ఇప్పటివరకు 2 లక్షల 1892 మెట్రిక్ టన్నులు మాత్రమే చెల్లించారని, తక్కిన 19856 మెట్రిక్ టన్నులను ఈనెల 25 లోపు చెల్లించాలని ఆదేశించారు.జిల్లాలో రబి సి ఎం ఆర్ మొత్తం 91 శాతాన్ని చెల్లించడం జరిగిందని తెలిపారు.2024-25 ఖరీఫ్ సీఎంఆర్ రైస్ మిల్లర్లు అందరూనిర్దేశించిన సమయంలోగా చెల్లించాలని ఆయన ఆదేశించారు. సీఎంఆర్ చెల్లింపులో వైఫల్యంచెందిన మిల్లర్లపై చర్యలు తీసుకోవడమే కాకుండా, అలాంటి మిల్లులను బ్లాక్లిస్టులో ఉంచడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ సమావేశానికి జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష ,కార్యదర్శులు ,తదితరులు హాజరయ్యారు.

## మాజీసర్పంచ్ వేణు కుటుంబాన్ని పరామర్శించిన బీఎస్పీ నాయకులు

చిగురుమామిడి,జనవరి16(తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెప్యాల వేణు గౌడ్ గత మూడు రోజుల క్రితం మృతి చెందడంతో బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పరామర్శించినట్లు బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు ఉన్న యువ బీసీ నాయకులు,గుండెపోటుతో మరణం చెందారని తెలిసి బీఎస్పీ పార్టీ పక్షాన వారి యొక్క కుటుంబంను కలిసి నివాళులు అర్పించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వారి యొక్క కుటుంబానికి పార్టీ పక్షాన అండగా ఉంటామని తెలిపారు.ఈ సందర్భంగా రైతు బీమా ఇన్సూరెన్స్ ఐదు లక్షలు వెంటనే వారి కుటుంబానికి ఇచ్చి ఆదుకోవాలని బీఎస్పీ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, నియోజకవర్గం అధ్యక్షులు వెలుపల రాజు,ఎలగందుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 7న లక్షల డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### మాదిగ కళాకారుల రాష్ట్ర కోఆర్డినేటర్ యసారపు రాంబాబు మాదిగ పిలుపు



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక):ఫిబ్రవరి 7న లక్షల డబ్బులు వేల గొంతులు కార్యక్రమం, హైదరాబాదులో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, మాదిగ కళాకారుల రాష్ట్ర కోఆర్డినేటర్ యాసారపు రాంబాబు మాదిగ పిలుపునిచ్చారు. గురువారం తొర్రూర్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎ మ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై, రాంబాబు మాట్లా డుతూ, జనవరి 17న తొర్రూర్ డివిజన్ కేంద్రంలో మాదిగల, మాదిగ ఉపకులాల ఆధ్వర్యంలో 300 మంది డప్పు కళాకారుల చేత, అంబేద్కర్ విగ్రహం నుండి పాల కేంద్రం వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు జరిగే భారీ ర్యాలీకి మాదిగలు మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరు కావడం జరుగుతుందని, కావున వివిధ గ్రామాల నుండి మాదిగలు మాదిగ ఉపకులాల ప్రజలు వేలాదిగా తరలి ఈభారీ ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య మాదిగ ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య మాదిగ ఎం ఇ ఎఫ్ నాయకులు మాంకాల బుచ్చయ్య మాదిగ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ బరిగెల బాబు మాదిగ మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య ఈనపల్లి శ్రీనివాస్ మాదిగ తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు వేల్పుల రమేష్ మాదిగ మంద యాకమల్లు మాదిగ వెల్తూరి పూర్ణచందర్ మాదిగ వేల్పుల మహేష్ మాదిగ రాయిశెట్టి ఉపేందర్ మాదిగ వెంకన్న మాదిగ మంగళపల్లి నాగరాజు మాదిగ రంజిత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రమాణస్వీకార కార్యమానికి హాజరైన ఎంఎల్ఏ సంజయ్



జనవరి16(తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణం జగిత్యాల జిల్లా ఫోటో వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి రెడ్డి ఫంక్షన్ హాల్ కి ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ జగిత్యాల పట్టణానికి చెందిన తుర్పాటి శంకర్ ఇటీవల మరణించగా ఫోటోగ్రఫి కుటుంబ భరోసా పథకం లో భాగంగా రాష్ట్ర అసోసియేషన్ తరపున వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా 1 లక్ష 60 వెలు అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే,చైర్మెన్ ని శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి



జనవరి16(తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణం తెలంగాణా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా జగిత్యాల పట్టణానికి చెందిన జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ శ్రీమతి తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి నియమితులయ్యారు. అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా జీ, జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియామకానికి సంబంధించిన ప్రతిపాదనను తక్షణమే అమలులోకి వచ్చేలా ఆమోదించారని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు తెలిపారు., ఈరోజు గాంధీ భవన్ లో రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు చేతుల మీదుగా తాను నియామక పత్రం అందుకున్నట్లు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి తెలిపారు. ఏఐఎంసీ అధ్యక్షురాలు ఆల్క లంబా జీ ఆదేశాలు సూచనల మేరకు జగిత్యాల జిల్లాలో మహిళా కాంగ్రెస్ బలోపేతంకై తన వంతు కృషి చేస్తానని విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి కి పలువురు అభినందనలు తెలిపారు.

## జవహార్ నవోధయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

హుజూర్ నగర్ టౌన్, జనవరి16,6వ తరగతిలో జవహార్ నవోధయ పాఠశాలలో అర్హత సాధించేందుకు నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి సైదానాయక్ తెలిపారు. ఈనెల 18న శనివారం జరగనున్న నవోధయ ప్రవేశ పరీక్షకు హుజూర్ నగర్ పట్టణంలో జవహార్ నవోధయ ప్రవేశ పరీక్ష రాసేందుకు 388మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని 1. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, 2. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (క్యాంప్)లను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 216మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (క్యాంప్)లో 172మంది విద్యార్థులు పరీక్షకు హజర్ కానున్నారని ప్రవేశ పరీక్ష ఉదయం 11.30కి ప్రారంభమై మధ్యాహ్నం 1.30వరకు నిర్వహించనున్నారు. పరీక్ష హాజరై విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఎంఈవో తెలిపారు.



# పోలీస్ వారిపై ఉద్దేశ్యం పూర్వకంగా అసత్యపు వీడియోలు చేసి సోషల్ మీడియా లో పోస్ట్ చేసిన వారిపై కేసు నమోదు...

**- ముస్తాబద్ ఎస్.ఐ గణేష్..**

ముస్తాబాద్ జనవరి 16 (తెలంగాణ పత్రిక)తేదీ. 12.01. 2025 రోజున సాయంత్రం 7 గంటలకు ముస్తాబాద్ పోలీస్ వారు మద్దికుంట రోడ్ దగ్గర వాహన తనిఖీలు చేస్తుండగా ముస్తాబాద్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు దీపక్, సరుగు రాకేష్ అనే ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి స్కూటీ లపై వస్తుండగా వాహనాల తనికిల్లో భాగంగా వారి ద్విచక్ర వాహనం స్కూటీ అపి డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ చేయుటకు ప్రయత్నించగా వారు డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ కి సహకరించకుండా పోలీస్ వారి విధులకు ఆటంకాలు కలిగిస్తూ న్యూసెన్స్ చేయగా వారికీ డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ చేయగా దీపక్ బి ఏ సి రీడింగ్ 229 రావడం జరిగింది.మరుసటి రోజు తేదీ.13.01.




2025 రోజున సరుగు రాకేష్ పోలీస్ వారు తనని తిట్టినారని ,తన పైన గంజాయి కేసు పెడుతామని బెదిరించి నట్లుగా అసత్య ప్రచారాలు, కల్పితాలతో ఒక వీడియో తయారుచేసి అట్టి వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసి వీడియో వైరల్ చేసినాడు , అట్టి అసత్యపు వీడియోను కామారెడ్డి కి చెందిన ప్రసాద్,ఆవునూర్ గ్రామానికి చెందిన సలావుద్దీన్ మరియు మరికొంత మంది వివిధ వాట్స్ అప్ లాంటి సోషల్ మీడియా ఫ్లాట్ ఫారంలో ఉద్దేశ్యం పూర్వకంగా వైరల్ చేసి అనుచిత కామెంట్స్ చేసినందుకు గాను రాకేష్, ప్రసాద్,సలావుద్దీన్ లతో పాటుగామరికొంత మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని,ఎవరైనా అసత్యపు వీడియోలు తాయారు చేసి మనోభావాలు దెబ్బతినే విధంగా కామెంట్స్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముస్తాబాద్ ఎస్.ఐ గణేష్ గురువారం రోజున పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

# మద్యం మత్తులో వీరంగం సృష్టించిన వారిపై కేసు నమోదు

**- జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి**

హుజురాబాద్ జనవరి 16 (తెలంగాణ పత్రిక)ఈనెల 13 వ, తేదీ సోమవారం రోజున రాత్రి సుమారు 7 గంటల ప్రాంతంలో జమ్మికుంట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా పరిధిలో గల ఒక బిర్యానీ హొటల్లో జరిగిన గొడవ సుమారుగా మూడు గంటల పాటు కొంతమంది యువకులు అతిగా మద్యం తాగి హొటల్ ముందు రోడ్డుపై బీభత్సాన్ని సృష్టించారు అది చూసిన స్థానిక ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. అసలు ఏం జరుగుతుందో అర్థం కాని అయోమయంలో పడ్డారు. అంతలోనే అక్కడికి చేరుకున్న పోలీసులు ఇరువురిని అక్కడి నుంచి చెదరగొట్టారు. జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి ఇరువురిని బుధవారం రోజున పట్టణ



పోలీస్ స్టేషన్కు పిలిపించి, గొడవపడ్డ వారిలో ఆబాది జమ్మికుంటకు చెందిన సాదువ కుమార్, సాదువ పవన్, సాదువ జగదీష్, హుజురాబాద్ కు చెందిన అన్నపురెడ్డి క్రాంతి, బిర్యాని సెంటర్ యజమాని దాసరి తిరుపతి, మరియు అతనితోపాటు కమలాపూర్ మండలం గుండేడు గ్రామానికి చెందిన జనగామ రాజ్ కుమార్, పెరవేన కుమార్, బోలవేన నరేష్, కన్నె అజయ్, అను వారిపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు. అనంతరం వరగంటి రవి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శాంతి భద్రతలకు భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జమ్మికుంటలో పలు బిర్యాని సెంటర్లో మందుబాబులకు అడ్డాగా మారిస్తే బిర్యాని సెంటర్ యజమానిపై కేసులు నమోదు చేస్తామని నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని తెలిపారు.

# గ్రామంలో ప్రమాదాల నివారణకు విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు

**- జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల అవగాహన సదస్సు**

**-రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత**

**-రోడ్డు భద్రతా నియమాలు నిబంధనలు పాటించాలి**

**-ప్రమాదాల నివారణకై మిషన్ త్రిబుల్ ఆర్ నూతన కార్యక్రమం ఏర్పాటు**

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**




తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 16:జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా ఈ సంవత్సరంలో జిల్లాలో యాక్సిడెంట్ ఫ్రీ యే లక్ష్యంగా నల్లగొండ మండలం చర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో మిషన్ త్రిబుల్ ఆర్ నూతన కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ దీని యొక్క ముఖ్య ఉద్దేశం జిల్లాలో ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా,రోడ్డు నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని అన్నారు.ప్రమాదాలు ఎక్కువగా అతివేగంగా వాహనాలు నడుపుతూ అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని,వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడి కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని జిల్లా అన్నారు.వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు.అలాగే డ్రంకెన్డ్రైవ్, అతివేగం, మొబైల్ ఉపయోగిస్తూ డ్రైవింగ్, సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించుట హెల్మెట్ లేకుండా ప్రయాణించడం లాంటి సమయంలో రోడ్డు ప్రమాదం సంబవిస్తే అధిక ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని జాగ్రత్తలు పాటిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ సురక్షితంగా తమ గమ్యాన్ని చేరాలని అన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు కావలసిన తగు చూచనల పైన గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు.ప్రతి గ్రామంలో ప్రమాదాల నివారణకు విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు ప్రమాదాలకు గల కారణాలు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ప్రమాదాల జరిగినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం ప్రమాదానికి గురి అయినప్పుడు వ్యక్తి ప్రాణాలు కాపాడుటకు డాక్టర్లచే సిపిఆర్ పై అవగాహన కలిపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పి శివరాం



రెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావు, నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబు, డి.టి.ఆర్బి ఇంచార్జ్ రిటైర్డ్ సీఐ అంజయ్య,స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# రైతు భరోసా పరిశీలనను ఆకస్మిక తనిఖీ....

**- ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా రైతు భరోసా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి**

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 16:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా పథకం కింద వ్యవసాయ యోగ్యం కాని భూముల పరిశీలనను పక్కగా చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వ్యవసాయ, రెవిన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా, చిట్యాల మండలం ,వెలిమినేడులో వ్యవసాయ ,రెవెన్యూ అధికారుల బృందాలు నిర్వహిస్తున్న రైతు భరోసా క్షేత్రస్థాయి పరిశీలనను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతు భరోసా పథకం కింద భూభారతి ద్వారా డౌన్లోడ్ చేసుకున్న భూముల వివరాలు, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం పాటిస్తున్న నియమ, నిబంధనలను ఆమె వ్యవసాయ అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు .అంతేకాక భూభారతిలోని జాబితా ద్వారా వెలిమినేడు గ్రామంలో గుర్తించిన వ్యవసాయేతర భూములైన



నాలా లే-ఔట్లు, ఫ్యాక్టరీలు, ఇండ్లు, మైనింగ్, రాళ్లు రప్పలు, కొండలు, గుట్టలు ఉన్న భూములు, తదితర భూముల వివరాలను నమోదు చేస్తున్నది లేనిది పరిశీలించారు .ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా రైతు భరోసా పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఈ బాధ్యత మండల స్థాయిలో వ్యవసాయ , రెవిన్యూ అధికారులపై ఆధారపడి ఉందని ,వ్యవసాయ యోగ్యం కానీ భూముల జాబితాను మరోసారి పరిశీలించి పక్కగా జాబితా రూపొందించాలని ఆమె ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్



చిట్యాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ధరణి పోర్టల్ లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించడమే కాకుండా, కార్యాలయానికి భూ సమస్యల పరిష్కారం నిమిత్తం వచ్చిన ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడారు.ధరణిలో పెండింగ్లో ఉన్న అన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆమె చెప్పారు.జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, మండల వ్యవసాయ అధికారి, తహసిల్దార్ కృష్ణ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి...

చిన్నకోడూరు/ సిద్దిపేట, జనవరి 16 (తెలంగాణ పత్రిక): పేకాట స్థావరంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు చిన్నకోడూర్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు.చిన్నకోడూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాచాపూర్ గ్రామ శివారులో పైడిపాట ప్రతాప్ ఇంటిలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చిన్నకోడూర్ పోలీసులు రైడ్ చేసి 1.పట్నం కనకయ్య (మెట్ పల్లి), 2.సింగిరెడ్డి చంద్రారెడ్డి (మెట్ పల్లి), 3.చింతలపల్లి సుధాకర్ రెడ్డి (హౌసింగ్ బోర్డ్ కాలనీ, సిద్దిపేట), 4.పైడిపాటి ప్రతాప్ (మాచాపూర్), 5.ఏలేటి మోహన్ రెడ్డి (మాచాపూర్) అను ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. 5 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.5,470 నగదు, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని.. చిన్నకోడూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, సిద్దిపేట రూరల్ పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.